RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
LGTV
# లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి
ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,190 | పేజీలు -12 | బుధవారం - 05 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

## ఇరాన్‌ను ఎలా ఒత్తిడికి గురిచేయాలి?.. కొత్త ఆలోచనలు కోరిన అమెరికా


2లో

- నిఘా విశ్లేషకులకు సెంట్‌కామ్ ఈ-మెయిల్
- వినూత్న ఆలోచనలు పంపాలని సూచన
- వైమానిక దాడులపై సందేహాలు
- భూగర్భ కేంద్రాలపై దాడి క్లిష్టమని అంచనా
- చర్చలకు ఇరాన్‌ను తీసుకురావడమే అమెరికా లక్ష్యం

## నీట్ నిరసనలు: విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు సుప్రీం గ్రీన్ సిగ్నల్

విద్యార్థులపై కేసుల ఎత్తివేతకు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు అనుమతి
తీవ్రమైన నేర చరిత్ర ఉన్నవారికి మాత్రం మినహాయింపు లేదని స్పష్టీకరణ



- అమాయక విద్యార్థులపై కేసులు వెనక్కి తీసుకుంటామని కోర్టుకు తెలిపిన కేంద్రం
- విద్యార్థుల ముసుగులో హింసకు పాల్పడిన వారిని వదలొద్దన్న ధర్మాసనం

## ప్రపంచ దేశాలతో పోటీపడేలా
# తెలంగాణను అభివృద్ధి చేస్తున్నాం
### రుణం తీర్చుకునేందుకు పెట్టుబడులతో రండి



- పారిశ్రామికంగా, సామాజికంగా చేపట్టే ప్రతి కార్యక్రమంలో మీ వెన్నంటి ఉంటాం
- ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రవాసుల సమస్యల పరిష్కారానికి చట్టబద్ధ హోదా కలిగిన ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలి
- విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ వాసులు రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలి

హైదరాబాద్: పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకు పెట్టుబడులతో రావాలని ఆటా (అమెరికన్ తెలుగు అసోసియేషన్), ఎన్నారైలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. అమెరికాలోని మేరీల్యాండ్ స్టేట్ బాల్టిమోర్‌లో జరిగిన 19వ ఆటా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రవాసులనుద్దేశించి ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రవాసుల సమస్యల పరిష్కారానికి చట్టబద్ధ హోదా కలిగిన ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ వాసులు రాష్ట్ర అభివృద్ధి కోసం మిగతా 2 లో

## అహంకారం వినాశనానికి దారితీస్తుంది
### విజయ్ ప్రభుత్వంపై స్టాలిన్ తీవ్ర ఆగ్రహం

- త్రిషపై వ్యాఖ్యల కేసులో ఉదయనిధి స్టాలిన్ అరెస్ట్, విడుదల
- అధికార టీవీకే అహంకారంతో వ్యవహరిస్తోందన్న ఎంకే స్టాలిన్
- ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మరల్చేందుకే ఈ చర్యలని ఆరోపణ



తమిళనాడు: తమిళనాడులో డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ అరెస్ట్, అనంతరం విడుదల వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది.

## జనసేనలోకి ఎంట్రీపై క్లారిటీ ఇచ్చిన ఏవీ రంగనాథ్..
### పవన్ భూవివాదంపై వివరణ

- రాజకీయాల్లోకి వస్తాననే ప్రచారంలో నిజం లేదన్న ఏవీ రంగనాథ్
- పవన్ కళ్యాణ్ చెరువు భూమిని ఆక్రమించలేదని స్పష్టీకరణ
- చిరంజీవి కుటుంబంతో 20 ఏళ్లుగా పరిచయం ఉందని వెల్లడి
- ఆయనను హైడ్రా కమిషనర్‌గా తొలగించాలని హైకోర్టు ఆదేశాలు
- హైకోర్టు తీర్పుపై న్యాయపోరాటానికి సిద్ధమైన తెలంగాణ సర్కార్




హైదరాబాద్: తాను రాజకీయాల్లోకి వస్తున్నానంటూ గత కొంతకాలంగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఫుల్‌స్టాప్ పెట్టారు. మిగతా 2 లో



## కృష్ణమ్మకు పోటెత్తుతున్న వరద

- పోటెత్తుతున్న వరద.. వేగంగా నిండుతున్న శ్రీశైలం డ్యామ్
- శ్రీశైలం జలాశయంలో ఈ సాయంత్రానికి 100 టీఎంసీలకు చేరనున్న నీటి నిల్వలు
- నాగార్జునసాగర్ ఇన్‌ఫ్లో 900 క్యూసెక్కులు

శ్రీశైలం: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి కృష్ణా నది వరద ప్రవాహం పోటెత్తుతోంది. ఐదు రోజుల క్రితం ప్రవాహం ప్రారంభమైన సమయంలో 820 అడుగులుగా ఉన్న నీటిమట్టం, నిన్న సాయంత్రానికి 855.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం డ్యామ్‌లో మిగతా 2 లో


2లో

## ఆలూరు ఎమ్మెల్యేపై కేసు.. ఇది రాజకీయ కక్షసాధింపేనన్న అంబటి రాంబాబు

- వైసీపీ నేతలపై కఠిన సెక్షన్లతో కేసులు పెడుతున్నారన్న అంబటి
- కేసులు, అరెస్టులను ఆయుధంగా వాడుకుంటున్నారని మండిపాటు



## హిట్లర్ ఆదర్శంతో రేవంత్ రెడ్డి హైడ్రాను తెచ్చారు

- ఈటల రాజేందర్
- హైడ్రా అనేది పేదలను భయభ్రాంతులకు గురి చేసే సంస్థ అన్న ఈటల
- పేదల నివాసాలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్నారని మండిపాటు
- కోర్టుల ఆదేశాలను కూడా హైడ్రా లెక్కచేయడం లేదని వ్యాఖ్య

హైదరాబాద్: 'హైడ్రా'పై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. హైడ్రా అనేది పేదల ఇళ్లను కూలగొట్టి, మిగతా 2 లో

## 2019-24 మధ్య గత ప్రభుత్వం
# వ్యవస్థలను నిర్వీర్యం చేసింది
### గత పాలనలో ఏపీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ..

- ★ రెండేళ్ల పాలనపై సీఎం చంద్రబాబు ప్రగతి నివేదిక.. గత పాలనపై తీవ్ర విమర్శలు
- ★ రెండేళ్ల పాలనపై ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ ప్రోగ్రెస్ రిపోర్ట్ విడుదల చేసిన సీఎం
- ★ నిశ్శబ్ద విప్లవంతో ప్రజలు 57 శాతం ఓట్లతో తమను గెలిపించారని వెల్లడి
- ★ పారిశ్రామికవేత్తలు పారిపోయారని ఆరోపణ
- ★ ఉత్తరాంధ్రలో ఇరిగేషన్, స్టీల్, ఐటీ, ఫార్మా రంగాలను అభివృద్ధి చేస్తామని స్పష్టీకరణ



అమరావతి: తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై 'ప్రోగ్రెస్ రిపోర్ట్'ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 2019-24 మధ్య కాలంలో మిగతా 2 లో


2లో

## తిరుమల శ్రీవారి భక్తులకు అలర్ట్... బ్రహ్మోత్సవాల్లో ఈ సేవలు రద్దు

- సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు
- బ్రహ్మోత్సవాల వేళ అన్ని ఆర్జిత సేవలను రద్దు చేసిన టీటీడీ
- వృద్ధులు, దివ్యాంగులతో పాటు పలు ప్రత్యేక దర్శనాలు కూడా నిలిపివేత
- భక్తులు మార్పులను గమనించి సహకరించాలని టీటీడీ విజ్ఞప్తి

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## పాకిస్థాన్‌లో అతిపెద్ద స్కామ్.. మంత్రి నఖ్వీ వ్యాఖ్యలతో రాజకీయ ప్రకంపనలు!

ఢిల్లీ: పాకిస్థాన్ రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు రేగాయి. దేశ చరిత్రలోనే అతిపెద్ద కుంభకోణాన్ని తాను బయటపెట్టినట్లు అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రి మొహ్సిన్ నఖ్వీ చేసిన వ్యాఖ్యలు అధికార వర్గాల్లోని విభేదాలను బట్టబయలు చేశాయి. న్యాయమూర్తులు, బ్యూరోక్రాట్లు, రాజకీయ నాయకులు, బ్యాంకర్లు ఈ స్కామ్‌లో భాగస్వాములుగా ఉన్నారని, గత 21 ఏళ్లుగా లంచాలు చేతులు మారాయని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యల వెనుక సైన్యం, పౌర ప్రభుత్వానికి మధ్య పెరుగుతున్న ఘర్షణ వాతావరణమే కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. విలేకరులతో మాట్లాడుతూ.. ఈ కుంభకోణంలో బాధ్యులైన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకుంటామని నఖ్వీ హెచ్చరించారు. అయితే, ఆయన ఎవరి పేర్లనూ బయటపెట్టలేదు. కొద్ది రోజుల క్రితం కూడా ఆయన పాకిస్థాన్ పాలనా వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని వ్యాఖ్యానించారు. ఇది పౌర ప్రభుత్వంపై చేసిన విమర్శలుగానే అందరూ భావించారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్‌గా కూడా ఉన్న నఖ్వీకి, ఆ దేశ సైన్యాధిపతి ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరుంది. ఆయన చేసిన ఆరోపణలు పౌర సంస్థలను లక్ష్యంగా చేసుకున్నవే తప్ప, సైన్యం ప్రస్తావన ఎక్కడా లేకపోవడం గమనార్హం. నఖ్వీ వ్యాఖ్యలపై ప్రభుత్వంలోనే వ్యతిరేకత వ్యక్తమైంది. రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, నఖ్వీపై బహిరంగంగా విమర్శలు గుప్పించారు. ఆయన కేబినెట్, పార్లమెంట్ సమావేశాలకు సరిగా హాజరు కావడం లేదని, ముందు తన సొంత మంత్రిత్వ శాఖ, పీసీబీలో సంస్కరణలు చేపట్టాలని చురకలు అంటించారు. మరోవైపు నఖ్వీ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచేలా ఉన్నాయంటూ 'పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ' (పీపీపీ) ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. ప్రాంతీయ దౌత్య వ్యవహారాల్లో, ముఖ్యంగా ఇరాన్‌తో మధ్యవర్తిత్వ చర్చల్లో నఖ్వీ ప్రత్యేక ప్రతినిధిగా వ్యవహరించడం సైనిక నాయకత్వంతో ఆయనకున్న సాన్నిహిత్యాన్ని సూచిస్తోంది. ప్రస్తుత పరిణామాలు అధికార వర్గాల్లోని తీవ్ర విభేదాలను సూచిస్తున్నాయా? లేక అంతర్గత ఒత్తిడి వ్యూహాల్లో భాగమా? అనే దానిపై పాక్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.

### వాషింగ్టన్‌లో కార్చిచ్చు బీభత్సం
## 65,000 మంది తరలింపు.. ఎమర్జెన్సీ విధింపు

ఢిల్లీ: అమెరికాలోని వాషింగ్టన్ రాష్ట్రం కార్చిచ్చుల ధాటికి వణికిపోతోంది. తూర్పు వాషింగ్టన్‌లోని స్పోకేన్ నగరం మరియు దాని పరిసర ప్రాంతాల్లో మంటలు వేగంగా వ్యాపిస్తుండటంతో సుమారు 65,000 మందికి పైగా నివాసితులు తమ ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. ఈ విపత్తులో వందలాది ఇళ్లు, ఇతర కట్టడాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఒక కార్చిచ్చుకు కారణమయ్యాడనే ఆరోపణలతో 37 ఏళ్ల వ్యక్తిని అధికారులు అరెస్ట్ చేశారు. స్పోకేన్ నగరం సమీపంలో చెలరేగిన మూడు ప్రధాన కార్చిచ్చులు ఇంకా అదుపులోకి రాలేదని అధికారులు వెల్లడించారు. తమ ప్రాంతం ఎదుర్కొన్న అత్యంత భయంకరమైన ప్రకృతి విపత్తు ఇదేనని స్పోకేన్ మేయర్ లీసా బ్రౌన్ బీబీసీకి తెలిపారు. ప్రాణనష్టంపై ఆరా తీస్తున్నామని, ఆస్తి నష్టాన్ని సమీక్షిస్తున్నామని వివరించారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 700కు పైగా నిర్మాణాలు కాలిబూడిదయ్యాయని అమెరికన్ రెడ్ క్రాస్ ప్రాథమికంగా నిర్ధారించింది. 'ఓల్డ్ ట్రెయిల్స్ ఫైర్' ఘటనకు సంబంధించి ఆరోన్ ఎఫ్. ఫారినాకి (37) అనే వ్యక్తిని ఫస్ట్-డిగ్రీ ఆరోపణల కింద అరెస్ట్ చేసినట్లు స్పోకేన్ కౌంటీ షెరీఫ్ జాన్ నోవెల్స్ వెల్లడించారు. నిందితుడిని 1 మిలియన్ డాలర్ల బాండ్‌పై అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. వారాంతంలో చెలరేగిన మంటల వల్ల సర్వం కోల్పోయిన కొందరు బాధితులు సోమవారం తమ ఇళ్లకు చేరుకుని, అక్కడ మిగిలిన కాలిపోయిన శిథిలాలను చూసి కన్నీటిపర్యంతమయ్యారు. "ఇక్కడ కాపాడుకోవడానికి ఏమీ మిగల్లేదు" అని 76 ఏళ్ల మిరియం సిమ్ అనే వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేశారు. స్పోకేన్ కౌంటీలో శనివారం ప్రారంభమైన మంటలు దాదాపు 8,026 ఎకరాలకు పైగా విస్తరించాయి. వాతావరణం కొంత అనుకూలించడంతో మంటలను అదుపు చేసే ప్రక్రియలో పురోగతి కనిపిస్తోందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. అయినప్పటికీ, ప్రధాన కార్చిచ్చులు ఇంకా పూర్తిగా అదుపులోకి రాలేదని వారు స్పష్టం చేశారు. వాషింగ్టన్‌లో నెలకొన్న తాజా పరిస్థితులపై రాష్ట్ర గవర్నర్ బాబ్ ఫెర్గుసన్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. కార్చిచ్చు వేగంగా విస్తరిస్తుండటంతో ప్రభావిత ప్రాంతాల్లోని ఇళ్లను అధికారులు ఖాళీ చేయిస్తున్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ వారం ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది.

### మెగా డీఎస్సీ-2025
## పిటిషన్ పై విచారణ చేపట్టిన ఏపీ హైకోర్టు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ నియామకాల కోసం చేపట్టిన మెగా డీఎస్సీ-2025 ప్రక్రియలో భారీగా అక్రమాలు జరిగాయని, దీనిపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)తో దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై హైకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ నియామక ప్రక్రియలో జరిగిన అవకతవకలు కేవలం కొన్ని పొరపాట్లు కావని, ఇది వ్యవస్థీకృత వైఫల్యమని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది, రాష్ట్ర మాజీ అడ్వొకేట్ జనరల్ ఎస్. శ్రీరామ్ సుబ్రహ్మణ్యం వాదనలు వినిపించారు. డీఎస్సీ నోటిఫికేషన్‌కు కొద్ది రోజుల ముందు ప్రభుత్వం క్రీడా కోటా విధానంలో కీలక మార్పులు చేసిందని శ్రీరామ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. క్రీడా కోటా రిజర్వేషన్లను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచారని, ప్రవేశ పరీక్షలో అర్హత సాధించాలన్న నిబంధనను కూడా తొలగించారని తెలిపారు. ఈ మార్పుల ద్వారా ముందుగా నిర్ణయించుకున్న కొందరు అభ్యర్థులకు మాత్రమే ప్రయోజనం చేకూర్చేలా పారదర్శకత లేకుండా వ్యవహరించారని ఆయన ఆరోపించారు. అర్హత లేని స్పోర్ట్స్ సర్టిఫికెట్ల ఆధారంగా పలువురు అభ్యర్థులు నియామకాలు పొందారని, దీనికి సంబంధించిన కొన్ని నమూనా సర్టిఫికెట్లను ఆయన కోర్టు ముందు ఉంచారు. గుర్తింపు పొందిన రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు బదులుగా, కేవలం స్థానిక పోటీల్లో పాల్గొన్న సర్టిఫికెట్లను ఉపయోగించారని వాదించారు. ప్రజల నుంచి తీవ్ర విమర్శలు రావడంతో ప్రభుత్వం క్రీడా కోటాకు సంబంధించిన జీవోలను వెనక్కి తీసుకుందని, ఈ చర్యే విధానపరమైన మార్పులపై తీవ్ర అనుమానాలకు తావిస్తోందని, కాబట్టి స్వతంత్ర దర్యాప్తు అవసరమని ఆయన పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా తాము చాలా సమాచారాన్ని సేకరించామని, ప్రభుత్వం పూర్తి మెరిట్ జాబితాను ప్రచురించనందున కొన్ని ఉదాహరణలను మాత్రమే కోర్టు ముందు ఉంచగలిగామని వివరించారు. ప్రభుత్వ చర్యలకు, బెదిరింపులకు భయపడి చాలా మంది బాధితులు కోర్టును ఆశ్రయించడం లేదని కూడా ఆయన తెలిపారు. ఈ అంశం వేలాది మంది ఉపాధ్యాయ అభ్యర్థుల భవిష్యత్తుకు సంబంధించినది కాబట్టి, వ్యవస్థీకృత లోపాలను సరిదిద్దడానికి ప్రజా ప్రయోజన వ్యాజ్యం ద్వారానే దర్యాప్తు కోరుతున్నామని స్పష్టం చేశారు. వాదనలు విన్న హైకోర్టు, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

## హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై దాడులు

హైదరాబాద్: భాగ్యనగరంలో కల్తీ మసాలా తయారీ కేంద్రాలే లక్ష్యంగా H-FAST బృందాలు మెరుపు దాడులు నిర్వహించినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా చేపట్టిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు చేపట్టామని తెలిపారు. ఈ సోదాల్లో 25 టన్నులకు పైగా కల్తీ మసాలాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశామని చెప్పారు. మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్ స్టేషన్లలో ఇప్పటివరకు మూడు కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. తనిఖీల్లో వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు వంటి నిత్యం వాడే మసాలా దినుసుల్లో తీవ్రస్థాయిలో కల్తీ జరుగుతున్నట్లు గుర్తించామని సజ్జనార్ తెలిపారు. ఆకర్షణీయమైన మెరుపు, రంగు కోసం ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ రంగులు, టాల్కమ్ పౌడర్, ఇండస్ట్రియల్ డైలు, రైస్ బ్రాన్ ఆయిల్‌ను వినియోగిస్తున్నారని వివరించారు. దాడుల సందర్భంగా సుమారు 89 టన్నుల ముడి పదార్థాలను సీజ్ చేసి, నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపించామని తెలిపారు. కల్తీరాయుళ్లపై ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి రసాయనాలతో కూడిన కల్తీ మసాలాలు తీసుకోవడం వల్ల క్యాన్సర్, కాలేయం, మూత్రపిండాల వ్యాధులు, తీవ్రమైన అలర్జీలు, జీర్ణక్రియ సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. ఎ-ఖీూూ బృందం ఏర్పడిన 140 రోజుల్లోనే 659 ప్రాంతాల్లో సోదాలు చేసి, 202 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని, మొత్తం 246 టన్నుల కల్తీ ఆహారాన్ని సీజ్ చేశామని వెల్లడించారు. నగరంలో కల్తీ ఆహారంపై ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

## రాజకీయ భవిష్యత్తును పణంగా పెట్టొద్దు..

కర్ణాటక: కర్ణాటక మంత్రివర్గ విస్తరణ తర్వాత మంత్రి పదవులు దక్కక అసంతృప్తిగా ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కీలక సూచనలు చేశారు. మంత్రి పదవుల కోసం రాజకీయ భవిష్యత్‌ను పణంగా పెట్టొద్దని, వ్యక్తిగత ఆశయాల కంటే పార్టీనే ముఖ్యమని స్పష్టం చేశారు. మంత్రి పదవులు రాకపోవడంతో కొందరు ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తామంటున్నారన్న ప్రశ్నకు శివకుమార్ స్పందించారు. రాజకీయాల్లో ఇలాంటి పరిణామాలు సహజమేనన్నారు. ఎవరైనా రాజీనామా చేయాలని నిర్ణయించుకుంటే అడ్డుకోలేమని చెప్పారు. రాజకీయంగా ఎదగాలంటే పార్టీతోనే ప్రయాణం కొనసాగించాలని సూచించారు. తన రాజకీయ జీవితంలోనూ ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యాయని శివకుమార్ గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రులు ఎన్. ధర్మసింగ్, సిద్ధరామయ్య హయాంలో తనకు మంత్రి పదవి రాలేదన్నారు. అయినా సహనంతో కొనసాగానని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి జి. పరమేశ్వర కూడా ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. మల్లికార్జున ఖర్గే, దివంగత ధర్మసింగ్, ఎస్. బంగారప్ప వంటి నేతలకు కూడా తొలుత మంత్రి పదవులు దక్కలేదని గుర్తు చేశారు. తర్వాత వారే ముఖ్యమంత్రి సహా కీలక పదవులు చేపట్టారని చెప్పారు. అందుకే ప్రస్తుతం అసంతృప్తితో ఉన్న నేతలు ఓపిగ్గా ఉండాలని సూచించారు. అయితే ఎవరైనా ఎమ్మెల్యే రాజీనామా చేస్తే ఆలస్యం చేయకుండా ఆమోదిస్తానని శివకుమార్ హెచ్చరించారు. రాష్ట్రంలో బోర్డులు, కార్పొరేషన్ల పునర్వ్యవస్థీకరణ జరుగుతోందని తెలిపారు. వాటితో పాటు మంత్రి పదవుల నియామకాలు కూడా రెండున్నరేళ్ల కాలపరిమితితో ఉంటాయని వెల్లడించారు. ముందుగా బోర్డులు, కార్పొరేషన్లలో ఉన్న పార్టీ ప్రతినిధుల రాజీనామాలు తీసుకుని, తర్వాత కొత్త నియామకాలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

### 2019-24 మధ్య గత ప్రభుత్వం
## వ్యవస్థలను నిర్వీర్యం చేసింది

మొదటి పేజి తరువాయి

2019-24 మధ్య కాలంలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందని, దాని ప్రభావం నుంచి ఇంకా కోలుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ అణచివేత, వేధింపుల కారణంగానే ప్రజలు నిశ్శబ్ద విప్లవం ద్వారా తమకు చారిత్రాత్మక విజయాన్ని అందించారని చంద్రబాబు అన్నారు. "మా కూటమికి 57 శాతం ఓట్లు, 94 శాతం స్ట్రైక్ రేటుతో ప్రజలు బ్రహ్మాండమైన తీర్పు ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేశాక ఏడు కీలక శాఖలపై శ్వేతపత్రాలు విడుదల చేసి వాస్తవ పరిస్థితిని ప్రజల ముందు ఉంచాం. ఇప్పుడు రెండేళ్ల పాలన తర్వాత ఆర్థిక స్థితిగతులపై ఈ ప్రగతి నివేదిక ఇస్తున్నాం" అని ఆయన తెలిపారు. 2019-24 మధ్య కాలంలో రాష్ట్రంలో కేవలం విధ్వంసమే జరిగిందని చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. "అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ప్రజలు, అధికారులు, చివరకు పోలీసులు కూడా భయంతో బతికే పరిస్థితిని కల్పించారు. ఏపీ బ్రాండ్‌ను దారుణంగా దెబ్బతీయడంతో ఇతర ప్రాంతాల్లో ఏపీ వాసులను చిన్నచూపు చూసే దుస్థితి ఏర్పడింది. పారిశ్రామికవేత్తలు తమ కంపెనీలను ఇక్కడ పెట్టబోమని చెప్పి పారిపోయిన పరిస్థితులను చూశాం" అని ఆయన ఆరోపించారు. 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు రాజధాని కూడా లేకుండా, బస్సులో బస చేసి పాలన సాగించామని గుర్తుచేశారు. ఆ నష్టాల నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెడుతుంటే, గత ఐదేళ్లలో అంతకుమించిన నష్టం జరిగిందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలోకి నడిపిస్తున్నామని, ముఖ్యంగా ఉత్తరాంధ్రలో ఇరిగేషన్, స్టీల్, ఏఐ, ఐటీ, ఫార్మా వంటి కీలక రంగాలపై దృష్టి సారించి అభివృద్ధి చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.

## ప్రపంచ దేశాలతో పోటీపడేలా తెలంగాణను అభివృద్ధి చేస్తున్నాం

మొదటి పేజి తరువాయి

విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ వాసులు రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. వారు సంపాదించిన విజ్ఞానం, అనుభవాన్ని రాష్ట్రాభివృద్ధికి వినియోగించాలని కోరారు. పారిశ్రామికంగా, సామాజికంగా చేపట్టే ప్రతి కార్యక్రమంలో మీ వెన్నంటి ఉంటామని చెప్పారు. తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోందని చెప్పారు. పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పిస్తూ సింగిల్ విండో విధానంలో అన్ని అనుమతులు అందిస్తున్నామని, ప్రవాసులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయం నేడు తెలంగాణకు పెద్ద ఆస్తులుగా మారాయని గుర్తుచేశారు. ఇప్పుడు ఔటర్ రింగ్ రోడ్డును దాటి మిగతా జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్ రోడ్ నిర్మిస్తున్నామని, వాటిని అనుసంధానం చేస్తూ కొత్తగా 36 రేడియల్ రోడ్లను ప్లాన్ చేశామని పేర్కొన్నారు. అంతేకాకుండా హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లకు దీటుగా ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఆ ప్రాంతాన్ని ఆనుకుని సరికొత్తగా 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణానికి శ్రీకారం చుట్టామని వివరించారు. మూసీ నది పునరుజ్జీవం వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో హైదరాబాద్ రూపురేఖలు మారనున్నాయని తెలిపారు. ప్రపంచంలోని ఎక్కడున్న తెలంగాణ వాసులైనా.. రాష్ట్రంలో ఉన్న తమ కుటుంబసభ్యుల సమస్యలనైనా ప్రత్యేక వ్యవస్థ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తే సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భట్టి హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కొనసాగుతున్న నేపథ్యంలో విదేశాల్లో ఉన్న తెలంగాణ పౌరులు ఆన్‌లైన్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని గుర్తు చేశారు.

## హిట్లర్ ఆదర్శంతో రేవంత్ రెడ్డి హైడ్రాను తెచ్చారు

హైదరాబాద్: 'హైడ్రా'పై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. హైడ్రా అనేది పేదల ఇళ్లను కూలగొట్టి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ఒక వేధింపుల సంస్థగా మారిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వానికి అధికారులను నియమించే విచక్షణాధికారం ఉండవచ్చు కానీ, పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేసే అధికారం మాత్రం లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుని హైడ్రాను స్థాపించారని ఈటల అన్నారు. నాడు హిట్లర్ ప్రజలను వేధించి తీవ్ర విధ్వంసం సృష్టిస్తే, నేడు రేవంత్ రెడ్డి హైడ్రా ద్వారా తెలంగాణ ప్రజలను అదే రీతిలో వేధిస్తున్నారని ఆరోపించారు. నలభై, యాభై ఏళ్ల క్రితం రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చి చెరువులు, కాలువల పక్కన రెక్కల కష్టం మీద ఇళ్లు కట్టుకున్న పేదల నివాసాలను ఇప్పుడు నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కావాల్సిన బడా బాబులకు భూములు కట్టబెట్టడానికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నవారిని బ్లాక్‌మెయిల్ చేయడానికే రేవంత్ రెడ్డి హైడ్రాను ఒక ఆయుధంగా వాడుకుంటున్నారని ఈటల విమర్శించారు. ప్రస్తుతం నగరంలో హైడ్రా భయంతో ఇల్లు కొనడానికి కూడా ప్రజలు జంకుతున్నారని వ్యాఖ్యానించారు. రెవెన్యూ, మున్సిపల్, హోం శాఖల కంటే హైడ్రా ఒక సుప్రీం శాఖలా వ్యవహరిస్తోందని, ఆఖరికి కోర్టుల ఆదేశాలను కూడా లెక్క చేయడం లేదని ధ్వజమెత్తారు. అసలు ఈ సంస్థ సీఎం రేవంత్ రెడ్డి మాటైనా వింటుందో లేదో అనే అనుమానం కలుగుతోందని ఎద్దేవా చేశారు.

## కృష్ణమ్మకు పోటెత్తుతున్న వరద

శ్రీశైలం: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి కృష్ణా నది వరద ప్రవాహం పోటెత్తుతోంది. ఐదు రోజుల క్రితం ప్రవాహం ప్రారంభమైన సమయంలో 820 అడుగులుగా ఉన్న నీటిమట్టం, నిన్న సాయంత్రానికి 855.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం డ్యామ్‌లో 92.048 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ఈ సాయంత్రానికి ఈ నిల్వలు 100 టీఎంసీల మార్కును దాటుతాయని ప్రాజెక్టు అధికారులు అంచనా వేస్తున్నారు.

వివిధ ప్రాజెక్టుల నీటి ప్రవాహాల వివరాలు:

శ్రీశైలం జలాశయం: జూరాల నుంచి సోమవారం 2.21 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా, రాత్రి సమయానికి శ్రీశైలానికి 1.55 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. రోజుకు లక్ష క్యూసెక్కులకు పైగా వచ్చే ఈ వరద ఉద్ధృతి మరో నాలుగైదు రోజులు కొనసాగవచ్చని శ్రీశైలం డ్యామ్ సీఈ కబీర్ బాషా తెలిపారు. ఎగువ కర్ణాటక ప్రాజెక్టులు: ఆలమట్టి డ్యామ్‌లోకి 1,25,855 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, దిగువకు 1.50 లక్షల క్యూసెక్కులను వదులుతున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టులోకి 1,28,954 క్యూసెక్కులు వస్తుండగా, 1,40,880 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

జూరాల ... తుంగభద్ర: నారాయణపూర్ నుంచి వస్తున్న నీటికి భీమా నది వరద జలాలు తోడవడంతో జూరాలకు ఏకంగా 1.92 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. వచ్చిన వరదను దృష్టిలో ఉంచుకొని జూరాల నుంచి 2,21,765 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. తుంగభద్ర డ్యామ్‌లోకి 57,785 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం 136 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ఎగువ నుంచి 900 క్యూసెక్కులు వస్తున్నాయి. పులిచింతలలో 28.91 టీఎంసీల నీటినిల్వ ఉంది. ప్రకాశం బ్యారేజీలోకి 6,958 క్యూసెక్కులు చేరుతుండగా, 6,499 క్యూసెక్కులను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.

### ఆలూరు ఎమ్మెల్యేపై కేసు.. ఇది రాజకీయ
## కక్షసాధింపేనన్న అంబటి రాంబాబు

అమరావతి: టీడీపీ శ్రేణులపై దాడి చేశారనే కేసులో ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షికి కోర్టు రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. చంద్రబాబు ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఈ కేసు మోపిందని మండిపడ్డారు. గుంటూరులో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. టీడీపీ నేతలు తప్పులు చేస్తుంటే, వైసీపీ నాయకులపై అక్రమంగా కఠిన సెక్షన్లతో కేసులు పెడుతూ బెయిల్ కూడా రాకుండా చేయాలని ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఆలూరు ఘటనలో అసలు తప్పు చేసిన వారిని వదిలేసి, బాధితులపైనే కేసులు నమోదు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అక్కడ టీడీపీ నేతే మహిళపై దాడి చేసి ఆమె బట్టలు చింపినా, అధికార పార్టీ నాయకులను కాపాడేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ఈ ప్రజావ్యతిరేక నిర్ణయాలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని అంబటి పేర్కొన్నారు. ప్రతిపక్ష నేతలను భయపెట్టేందుకు కేసులు, అరెస్టులను ఒక ఆయుధంగా వాడుకుంటున్నారని, అయితే ఎలాంటి బెదిరింపులకు వైసీపీ భయపడేది లేదని ఆయన స్పష్టం చేశారు.

## తిరుమల శ్రీవారి భక్తులకు అలర్ట్... బ్రహ్మోత్సవాల్ల ఈ సేవలు రద్దు

తిరుపతి: కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిది రోజుల పాటు తిరుమలలో అన్ని రకాల ఆర్జిత సేవలతో పాటు ప్రత్యేక ప్రవేశ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరగనున్న ఈ ఉత్సవాలకు లక్షలాదిగా తరలివచ్చే సామాన్య భక్తులకు పెద్దపీట వేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. టీటీడీ ప్రకటన ప్రకారం, బ్రహ్మోత్సవాల సమయంలో అష్టదళ పాదపద్మారాధన, తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణ వంటి ఆర్జిత సేవలను పూర్తిగా నిలిపివేయనున్నారు. వీటితో పాటు వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐలు, దాతలకు కల్పించే ప్రత్యేక ప్రవేశ దర్శనాలను కూడా రద్దు చేశారు. ఈ మార్పులను భక్తులందరూ గమనించి, టీటీడీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల సమయంలో శ్రీవారి దర్శనానికి భక్తుల రద్దీ విపరీతంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారికి అత్యధిక దర్శన సమయం కేటాయించేందుకు టీటీడీ ఈ చర్యలు చేపట్టింది. ఈ తొమ్మిది రోజుల పాటు స్వామివారి వాహన సేవలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారి కార్యాలయం అధికారిక ప్రకటన జారీ చేసింది.

### అహంకారం వినాశనానికి దారితీస్తుంది
## విజయ్ ప్రభుత్వంపై స్టాలిన్ తీవ్ర ఆగ్రహం



తమిళనాడు: తమిళనాడులో డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ అరెస్ట్, అనంతరం విడుదల వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ పరిణామంపై ఉదయనిధి తండ్రి, మాజీ ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తీవ్రస్థాయిలో స్పందించారు. ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని టీవీకే (తమిళగ వెట్రి కళగం) ప్రభుత్వం అహంకారపూరితంగా వ్యవహరిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. "అహంకారం వినాశనానికి దారితీస్తుంది. అహంభావం మితిమీరితే పతనం మరింత వేగవంతం అవుతుంది" అని ఆయన హెచ్చరించారు. ప్రముఖ నటి త్రిషను ఉద్దేశించి ద్వంద్వార్థాలు వచ్చేలా వ్యాఖ్యానించారన్న ఆరోపణలతో పోలీసులు ఉదయనిధి స్టాలిన్‌ను మంగళవారం అరెస్టు చేశారు. సుమారు నాలుగు గంటలపాటు విచారించిన అనంతరం ఆయనను విడుదల చేశారు. అయితే, తన ప్రసంగంలో ఎలాంటి అసభ్యత లేదని ఉదయనిధి స్పష్టం చేశారు. కావేరి జలాల సాధనలో, మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని అడ్డుకోవడంలో ప్రభుత్వ వైఫల్యాలను తాను ప్రశ్నించినందుకే, కక్షపూరితంగా ఈ చర్యలు తీసుకున్నారని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలపై స్పందించే ధైర్యం లేక, కావేరి అంశం నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే ప్రభుత్వం ఉదయనిధిని అరెస్ట్ చేసిందని ఎం.కె. స్టాలిన్ విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాలకు ఒక్కరోజు ముందు ప్రతిపక్ష నేతను అరెస్ట్ చేయడం వెనుక రాజకీయ కుట్ర ఉందని, ఆయనను సభకు హాజరుకాకుండా అడ్డుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని ఆరోపించారు. రాజకీయ ప్రత్యర్థులు, విద్యార్థులు, రైతుల గొంతు నొక్కేందుకు టీవీకే ప్రభుత్వం అరెస్టులను ఒక ఆయుధంగా వాడుకుంటోందని డీఎంకే నేతలు విమర్శలు గుప్పించారు.

## జనసేనలోకి ఎంట్రీపై క్లారిటీ ఇచ్చిన ఏవీ రంగనాథ్.. పవన్ భూవివాదంపై వివరణ



హైదరాబాద్: తాను రాజకీయాల్లోకి వస్తున్నానంటూ గత కొంతకాలంగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఫుల్‌స్టాప్ పెట్టారు. తన ఉద్యోగాన్ని ప్రశాంతంగా చేసుకోనివ్వాలని కోరుతూ, జనసేన పార్టీలో చేరతాననే వార్తలను ఆయన కొట్టిపారేశారు. ఇటీవల 'రా టాక్స్ విత్ వీకే' అనే యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు కీలక విషయాలపై స్పష్టత ఇచ్చారు. పవన్ కల్యాణ్‌కు సంబంధించిన కోడి చెరువు భూ వివాదం, తనపై వెలువడిన కోర్టు ధిక్కరణ ఆరోపణలపైనా ఆయన వివరణ ఇచ్చారు. "నాకు మెగాస్టార్ చిరంజీవి గారి కుటుంబంతో గత 20 ఏళ్లుగా మంచి పరిచయం ఉంది. పవన్ కల్యాణ్ గారితో కూడా సాన్నిహిత్యం ఉంది. అంతమాత్రానికే నేను ఉద్యోగానికి రాజీనామా చేసి జనసేన పార్టీ నుంచి ఎమ్మెల్యేగానో, ఎంపీగానో పోటీ చేస్తానని ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ జనసేన ఇన్‌చార్జ్‌గానూ నన్నే నియమిస్తారని సోషల్ మీడియాలో రాస్తున్నారు. దయచేసి నా ఉద్యోగం నన్ను చేసుకోనివ్వండి. రాజకీయాల్లోకి వచ్చే ఆలోచనే నాకు లేదు" అని రంగనాథ్ స్పష్టం చేశారు.

పవన్ భూమి వివాదంపై వివరణ

గండిపేట సమీపంలోని జన్వాడలో ఉన్న పవన్ కల్యాణ్ భూమిపై చెలరేగిన వివాదంపై రంగనాథ్ సాంకేతిక అంశాలను వివరించారు. కోడికుంట చెరువు వద్ద ఉన్న ఈ భూమి విషయంలో వాస్తవాలను ఆయన వెల్లడించారు. "పవన్ కల్యాణ్ 2014లో నలుగురు రైతుల నుంచి సుమారు 10 ఎకరాల పట్టా భూమిని కొనుగోలు చేశారు. ఆ తర్వాత 2015-16లో చెరువుకు ప్రిలిమినరీ నోటిఫికేషన్, 2023లో ఫైనల్ నోటిఫికేషన్ జారీ అయింది. చాలా మంది కబ్జాదారులు చెరువులను మట్టితో పూడ్చి నిర్మాణాలు చేపడతారు. కానీ, ఈ భూమి విషయంలో అలా జరగలేదు. భూమి సహజ స్వరూపం ఏమాత్రం మారలేదు. నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగలేదు," అని రంగనాథ్ వివరించారు. అయితే, ఒక సాంకేతిక ఉల్లంఘన జరిగిందని ఆయన అంగీకరించారు. "చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం (ఖీూ) పరిధిలోకి వచ్చేలా ఫెన్సింగ్ వేశారు. ఇది నీటి ప్రవాహాన్ని ఆపకపోయినా, నిబంధనల ప్రకారం తప్పు. అందుకే ఆ ఫెన్సింగ్‌ను తొలగించాలని సూచించాం. ఇలాంటి పట్టా భూములు వేల సంఖ్యలో ఉన్నాయి. సోషల్ మీడియా ఒత్తిళ్లకు తలొగ్గకుండా, అన్ని కేసుల్లో ఒకేలా వ్యవహరిస్తాం," అని స్పష్టం చేశారు. చెరువుల్లోని పట్టా భూములను ఎవరైనా కొనుగోలు చేయవచ్చు, అమ్ముకోవచ్చు" అని రంగనాథ్ వివరించారు. ఇదిలా ఉండగా.. ఏవీ రంగనాథ్‌పై దాఖలైన పలు కోర్టు ధిక్కరణ పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు ఇటీవల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి కూల్చివేతలు చేపట్టారని మండిపడింది. ఈ క్రమంలో ఆయన్ను వెంటనే హైడ్రా కమిషనర్ పదవి నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. అయితే, హైకోర్టు ఆదేశాలపై న్యాయపోరాటం చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోంది.

### ఇరాన్‌ను ఎలా ఒత్తిడికి గురిచేయాలి?..
## కొత్త ఆలోచనలు కోరిన అమెరికా



ఢిల్లీ: ఇరాన్‌పై మరింత ఒత్తిడి పెంచేందుకు వినూత్న మార్గాలను సూచించాలని అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) తమ నిఘా విశ్లేషకులను కోరినట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. ప్రస్తుత వ్యూహాలతో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లక్ష్యాలు నెరవేరకపోవచ్చనే ఆందోళనతో ఈ చర్య చేపట్టినట్లు తెలిపింది. గత వారం సెంట్‌కామ్‌కు చెందిన ఓ సీనియర్ సైనిక అధికారి పెద్ద సంఖ్యలో నిఘా విశ్లేషకులకు ఈ-మెయిల్ పంపినట్లు సీఎన్ఎన్ వెల్లడించింది. ఇరాన్‌పై ఒత్తిడి పెంచే, కఠిన చర్యలకు దారి తీసే కొత్త ఆలోచనలు పంపాలని అందులో కోరినట్లు పేర్కొంది. సైనిక, దౌత్యపరమైన చర్యల పరిమితుల కారణంగా ఈ ప్రయత్నం జరిగినట్లు సమాచారం. ఈ అంశంపై సెంట్‌కామ్ ప్రతినిధి కెప్టెన్ టిమోతి హాకిన్స్ స్పందించారు. వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడం తమ కమాండ్‌లో ఎప్పటి నుంచో కొనసాగుతున్న సంప్రదాయమని చెప్పారు. అడ్మిరల్ బ్రాడ్ కూపర్ తరచూ అన్ని స్థాయుల సిబ్బంది నుంచి సూచనలు కోరుతుంటారని వివరించారు. ఇటీవల ఇరాన్ సైనిక సామర్థ్యాలను బలహీనపరిచే లక్ష్యంతో అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. అయినా వాటి వల్ల ఇరాన్ చర్చలకు వస్తుందనే నమ్మకం అమెరికా నిఘా సంస్థలకు లేదని సీఎన్ఎన్ పేర్కొంది. భూగర్భంలో ఉన్న అణు కేంద్రాలను కేవలం వైమానిక దాడులతో ధ్వంసం చేయడం కష్టమని సైనిక వ్యూహకర్తలు భావిస్తున్నట్లు తెలిపింది. పరిమిత స్థాయిలో దాడులు చేపట్టే అవకాశాన్ని కూడా అమెరికా అధికారులు పరిశీలించినట్లు సమాచారం. మరోవైపు ఇరాన్ క్షిపణి సామర్థ్యాలపై ఒకటి నుంచి రెండు వారాలపాటు విస్తృత దాడులకు సంబంధించిన ప్రణాళికలు కూడా సిద్ధంగా ఉన్నట్లు వెల్లడైంది. అయితే సామాన్య పౌరుల మరణాలు పెరిగే ప్రమాదం, వైమానిక రక్షణ వ్యవస్థల నిల్వలు తగ్గిపోతుండటంపై ఆందోళనలతో తుది నిర్ణయం వాయిదా పడినట్లు తెలిపింది.

## విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు సుప్రీం గ్రీన్ సిగ్నల్



ఢిల్లీ: నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో నిరసనలు తెలిపిన విద్యార్థులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకునే వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే, తీవ్రమైన నేర చరిత్ర ఉన్నవారికి మాత్రం ఈ మినహాయింపు వర్తించదని తేల్చిచెప్పింది. నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా జులై 20న ఢిల్లీలో నిర్వహించిన 'చలో సంసద్' కార్యక్రమం సందర్భంగా విద్యార్థులపై పోలీసులు తీసుకున్న చర్యలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చీ, జస్టిస్ వి. మోహనన్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం ఈ అంశంపై స్పష్టతనిచ్చింది. గతంలో తామిచ్చిన ఆదేశాల్లో పేర్కొన్న 'నేర చరిత్ర' అనే పదాన్ని విద్యార్థులందరికీ వర్తింపజేయలేదని, కేవలం తీవ్రమైన నేరాల్లో ప్రమేయం ఉన్నవారికి మాత్రమే అది వర్తిస్తుందని ధర్మాసనం వివరించింది. "విద్యార్థులపై అధిక బలాన్ని ప్రయోగించిన పోలీసులను వెనకేసుకురాకూడదు. అదే సమయంలో, విద్యార్థుల ముసుగులో హింసకు పాల్పడిన వారిని వదిలిపెట్టకూడదు" అని ఈ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. అమాయక విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను వెనక్కి తీసుకుంటామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిందని తెలిపారు. సుమారు 2,700 మంది నేరచరిత్ర కలిగిన వారిపై మాత్రం కేసులు కొనసాగుతాయని, ఈ విషయంలో తప్పుడు ప్రచారం జరుగుతోందని కోర్టుకు వివరించారు. ఈ పిటిషన్లపై తదుపరి విచారణను ఆగస్టు 18వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## బయ్యారం సొసైటీ అధ్యక్ష పదవిపై
## అధికారుల ఆదేశాలను అడ్డుకోవడం అధికార దుర్వినియోగమే..



లోకల్ గైడ్ మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ...........పిఏసిఎస్ మాజీ చైర్మన్ రామగిరి బిక్షం, తుడుం వీరభద్రం..గత 20 రోజులుగా బయ్యారం ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడి రద్దు, నూతన అధ్యక్షుడి ఎన్నిక విషయంలో కొనసాగుతున్న సంక్షోభానికి అధికార పార్టీ నాయకులతో పాటు స్థానిక ఎమ్మెల్యేదే ప్రధాన బాధ్యత అని బయ్యారం సొసైటీ మాజీ చైర్మన్ రామగిరి భిక్షం, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు తుడుం వీరభద్రం ఆరోపించారు. ఈరోజు బయ్యారం గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలో అధికార వ్యవస్థలను పనిచేయకుండా ఎమ్మెల్యే, అధికార పార్టీ నాయకులు అడ్డుపడుతున్నారని అన్నారు. గత 20 రోజుల క్రితం బయ్యారం సొసైటీ చైర్మన్ పై కోపరేటివ్ అధికారులు అనర్హత వేటు వేసి, వెంటనే నూతన అధ్యక్షుడి ఎన్నిక నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా బేఖాతరు చేసి సమావేశాలు జరగకుండా అధికార పార్టీ నాయకులు అడ్డుకున్నారని, తద్వారా సొసైటీ పాలన కుంటుబడి రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు ఆరోపించారు. ప్రజాస్వామ్య బద్ధంగా నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి ఎందుకు అడ్డుపడుతున్నారో ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మెజారిటీ సొసైటీ డైరెక్టర్లు సమావేశానికి హాజరు కాకుండా ప్రయత్నించి సొసైటీ పరిపాలన సంక్షోభంలో పడవేయడమే కాకుండా దీనిపై జిల్లా కోపరేటివ్ అధికారి నూతన తాత్కాలిక అధ్యక్షుడిగా బండారి మల్లయ్యను నియమిస్తే, ఆ ఆదేశాలను వెంటనే వెనక్కు తీసుకునే విధంగా ఎమ్మెల్యే ఒత్తిడి చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని, అధికారుల పనులపై ప్రజాప్రతినిధుల జోక్యం అధికార దుర్వినియోగానికి నిదర్శనమని వారు ఆరోపించారు. ఏ కారణంతో బండారి మల్లయ్య అధ్యక్షుడి నియామక ఉత్తర్వులను ఆపు చేశారో ఎమ్మెల్యే గారు సమాధానం చెప్పాలన్నారు. తక్షణమే పాలకవర్గ అధ్యక్షుడి నియామకం ఉత్తర్వులను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈజీఎస్ పనులను బయ్యారం జగ్గు తండా తదితర గ్రామపంచాయతీలకు కేటాయించకుండా తమకు అనుకూలమైన గ్రామపంచాయతీలకు మళ్ళించడం, ఇందిరమ్మ ఇండ్లను తన అనుకూలరకు మాత్రమే కేటాయించటం లాంటి చర్యలు ఎమ్మెల్యే పక్షపాత చర్యలకు నిదర్శనం అని వారు విమర్శించారు. నిస్పాక్షికంగా పనిచేస్తామని రాజ్యాంగం పై ప్రమాణం చేసిన ఎమ్మెల్యే తన ప్రమాణాన్ని తుంగలో తొక్కి సొసైటీ మాజీ అధ్యక్షుడిని తిరిగి అడ్డదారిలో అధ్యక్ష పీఠంపై కూర్చోబెట్టడానికే ఎమ్మెల్యే అధికారుల ఆదేశాలను అమలు కాకుండా అడ్డుకుంటున్నారని, ఇలాంటి చర్యలను విడనాడి నిష్పక్షపాతంగా, ప్రజానుకూలంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఎమ్మెల్యే పై ఉన్నదని రామగిరి బిక్షం, తుడుం వీరభద్రంలు అన్నారు.. ఈ కార్యక్రమంలో పార్టీ మండల, గ్రామ నాయకులు నేతకాని రాకేష్,ఏపూరి వీరభద్రం, కొదుమూరి నాగేశ్వరరావు, బీరెడ్డి సంగయ్య,బోనగిరి మధు,కేస మునీందర్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రజల విశ్వాసమే పోలీసులకు బలం...సీపీ సునీల్ దత్

**కారేపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**పరిశుభ్రతపై ప్రశంసలు**



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి), ఆగస్టు 4: ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మంగళవారం కారేపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, స్టేషన్ పనితీరును సమగ్రంగా సమీక్షించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులు, శాంతిభద్రతల పరిస్థితి, నేరాల నియంత్రణకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా స్వీకరించి నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల విచారణలో ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాటు, పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధుల నిర్వహణ తీరును పరిశీలించిన కమిషనర్, ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీసింగ్‌ను తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం స్టేషన్ అధికారులు, సిబ్బందితో సమావేశమై శాఖ పనితీరు మరింత మెరుగుపడేందుకు అవసరమైన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఏసీపీ తిరుపతి రెడ్డి, కారేపల్లి సీఐ నూనావత్ సాగర్, ఎస్ఐ గోపి తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహబూబాబాద్ -
## భద్రాచలం హైవే గుంతలపై ఆధ్వర్యంలో నిరసన



లోకల్ గైడ్ మహబూబాబాద్, ఆగస్టు 04 మహబూబాబాద్ నుండి భద్రాచలం వరకు ఉన్న జాతీయ రహదారిపై ఏర్పడిన భారీ గుంతలను వెంటనే పూడ్చాలని డిమాండ్ చేస్తూ ఞఖీ× ఆధ్వర్యంలో నేడు హైవేపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మహమ్మద్ రజాక్ మాట్లాడుతూ, వర్షాల కారణంగా రోడ్డు మొత్తం గుంతలమయంగా మారిందని అన్నారు.

**ప్రధాన డిమాండ్లు:**

వెంటనే గుంతలు పూడ్చాలి ప్రమాదాలు నివారించాలి. ప్రతిరోజూ బైకులు స్కిడ్ అవ్వడం, వాహనాలు పల్టీ కొట్టడం జరుగుతోంది.నాణ్యమైన రోడ్డు వేయాలి - తాత్కాలిక మరమ్మతులు కాదు, శాశ్వత పరిష్కారం కావాలి."ఇది మహబూబాబాద్, భద్రాచలం, ఖమ్మం జిల్లాలను కలుపుతున్న ప్రధాన రహదారి. లక్షలాది మంది ప్రయాణికులు, గిరిజన ప్రాంతాల ప్రజలు ఈ రోడ్డునే నమ్ముకున్నారు. గుంతల వల్ల యాక్సిడెంట్లు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేయాలి. లేకుంటే ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని" మహమ్మద్ రజాక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూగుల్ నిజ్జు బద్దెపూరి, ఉపేందర్, డబ్బేటి రాజు, కాగితాల ఉపేందర్, నాగరాజు మున్నా, కార్తీక్, మేఘనాదం తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా
## బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్

**సేవా భావంతో చిలుముల రాము కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం**



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి) : లోకల్ గైడ్, ఆగస్టు 4 : సేవే లక్ష్యంగా ప్రజలకు అండగా నిలుస్తూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు చేయూత అందించడంలో ముందుంటున్న బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. కారేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన చిలుముల రాము ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న షేక్ గౌసుద్దీన్ మంగళవారం రాము దశదిన కార్యక్రమానికి హాజరై, ఆయన భార్య ఎల్లబ్బాయికి రూ.5,000 నగదు ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా షేక్ గౌసుద్దీన్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, తనకు చేతనైనంత వరకు పేదలు, నిరుపేదలు, బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. చిలుముల రాము మృతి కుటుంబానికి తీరని లోటని, ఆ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. షేక్ గౌసుద్దీన్ గత కొంతకాలంగా కారేపల్లి మండలంలో పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సహాయం, విద్యార్థులకు విద్యా ప్రోత్సాహం, రంజాన్, బక్రీద్ వంటి పర్వదినాల్లో నిరుపేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ, అత్యవసర పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు చేయూత అందించడం వంటి పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రజా సేవే లక్ష్యంగా నిరంతరం ముందుకు సాగుతున్న ఆయన సేవా కార్యక్రమాలను స్థానికులు అభినందిస్తున్నారు. షేక్ గౌసుద్దీన్ అందించిన సహాయానికి చిలుముల రాము కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, కష్టకాలంలో తమకు అండగా నిలిచిన ఆయన సేవా భావాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డొంకన రవీందర్ గౌడ్, పాలిక వీరస్వామి, కారేపల్లి మండల బీసీ నాయకుడు వెంకటేశ్వర్లు, యువ నాయకుడు చింతల సంపత్, ఎం.డి. ఖలీలుల్లా ఖాన్, సోమందుల వెంకటేశ్వర్లు , బీఆర్ఎస్ మైనార్టీ యువ నాయకుడు షేక్ అజారుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో డ్రై డే కార్యక్రమాన్ని
## పకడ్బందీగా నిర్వహించాలి: డీఎంహెచ్‌వో డా. సి.హెచ్. ధనరాజ్

నసర్‌పురా అర్బన్ పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీలు దోమల నివారణకు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచన



సిద్దిపేట, ఆగస్టు 4(లోకల్ గైడ్): డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు డ్రై డే కార్యక్రమాన్ని ప్రతి వారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వైద్య ఙ ఆరోగ్య శాఖ అధికారి డా. సి. హెచ్. ధనరాజ్ ఆదేశించారు. మంగళవారం సిద్దిపేట పట్టణంలోని నసర్‌పురా అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన, డాక్టర్ శ్రీకాంత్, ఫైలేరియా సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో కలిసి ఇంటింటి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, కూలర్లు, పూల కుండీలు వంటి దోమల పెరుగుదలకు అనుకూలమైన ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ప్రజలకు సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహిస్తూ ప్రజలు, పాఠశాల విద్యార్థులు, హాస్టల్ సిబ్బందికి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించిన డీఎంహెచ్‌వో, ఆరోగ్య కేంద్రం ఆవరణను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, ప్రోగ్రామ్ ఆఫీసర్, సీసీ పాషా, ఫైలేరియా సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్డుపై నాట్లు వేసి
## వినూత్న నిరసన.. సిద్దిపేటలో బీఆర్ఎస్ నేతల ఆందోళన

ఆంబీ అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డ నాయకులు, కాలనీవాసులు

వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వానికి డిమాండ్



సిద్దిపేట, ఆగస్టు 4(లోకల్ గైడ్): సిద్దిపేట పట్టణంలోని ఎల్లమ్మ గుడి నుంచి భరహిమాం చౌరస్తా వరకు గుంతలమయంగా మారిన రహదారికి నిరసనగా బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజలు మంగళవారం వినూత్న ఆందోళన చేపట్టారు. రోడ్డుపై ఉన్న గుంతల్లో వరి నాట్లు వేసి ప్రభుత్వం, ఆర్‌డబీ శాఖ అధికారుల దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రహదారి పూర్తిగా దెబ్బతినడంతో వర్షపు నీరు గుంతల్లో నిలిచి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించి, రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు, ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ వినూత్న నిరసన చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మాజీ కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్, బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వ్యసన రహిత సమాజంతోనే తెలంగాణ రైజింగ్ సాధ్యం:

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 4:ఆరోగ్యకరమైన యువతే తెలంగాణ రైజింగ్, వికసిత్ భారత్‌కు అసలైన బలమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని బ్రహ్మకుమారీస్ నిలయంలో బ్రహ్మకుమారీస్ ఈశ్వరయ్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 'నశా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం దేశవ్యాప్తంగా బ్రహ్మకుమారీస్ చేపట్టిన 10 కోట్ల మంది వ్యసనముక్తి ప్రతిజ్ఞ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, వివిధ సంఘాల ప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మత్తు పదార్థాలంటే కేవలం గంజాయి, కొకైన్ మాత్రమే కాదని, మద్యం, పొగాకు, జర్దా వంటి చిన్న అలవాట్లు కూడా తీవ్ర వ్యసనాలుగా మారి జీవితాన్ని నాశనం చేస్తాయని హెచ్చరించారు. ప్రస్తుత కాలంలో ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, మొబైల్ ఫోన్ల అతిగా వాడకం వంటి డిజిటల్ వ్యసనాలు కూడా యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ పేర్కొన్న సామాజిక పాపాలను గుర్తు చేస్తూ.. విద్యతో పాటు విలువలు, వ్యక్తిత్వ వికాసం ప్రతి ఒక్కరికీ అవసరమన్నారు. విద్యార్థులు ఉదయాన్నే లేవడం, యోగా, ధ్యానం వంటి మంచి దినచర్యలను అలవర్చుకోవాలని సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు వ్యసన విముక్తిపై అవగాహన కల్పించేందుకు ప్రతి గురువారం 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో ఈ ప్రతిజ్ఞా కార్యక్రమం రానున్న 15 రోజుల పాటు విస్తృతంగా కొనసాగుతుందని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, వ్యసనాలకు దూరంగా ఉండటమే ఆరోగ్యవంతమైన జీవితానికి పునాది అని అన్నారు. చెడు అలవాట్లు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక స్థైర్యాన్ని, ఆలోచనా విధానాన్ని దెబ్బతీస్తాయని చెప్పారు. ప్రస్తుత యువత వ్యసనాల బారిన పడి ఆవేశానికి, కోపానికి లోనవుతున్నారని, ఇది కుటుంబ సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. విద్యార్థులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, పెద్దలను గౌరవిస్తూ, సంయమనంతో ప్రవర్తించాలని కోరారు. అనంతరం నశా ముక్త్ భరాత్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, డీఈవో మాధవి, డిఐఈఓ గణేష్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ రామాయ్య, బ్రహ్మకుమారి నిర్వాహకులు రేవతి, దిల్ రెడ్డి, లెక్రాజ్, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక పాలనపై సిపిఐ పోరు




లోకల్ గైడ్ ఆగస్టు 04 మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కేంద్రంలోబి విజయసారిధి సిపిఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా 6 నుండి14 వరకు సిపిఐ చేసే ప్రచార జాత ను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి పిలుపునిచ్చారు కురవి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో తురక రమేష్ అధ్యక్షతన జరిగిన డోర్నకల్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో విజయ సారధి మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా బిజెపి పాలనలో దేశం మన పెన్నడూ లేని విధంగా నిరుద్యోగిత పెరిగిందని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నింటి సామాన్యుడికి పెను భారమైందని, మోదీ కార్పొరేట్ అనుకూల విధానాల వలన దేశ సంపద కేవలం గుప్పెడు మంది చేతిలో కేంద్రీకృతమై, చదిక శాతం ప్రజల దగ్గర కేవలం కొద్ది సంపద మాత్రమే ఉండడంతో ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగిపోయి ఆకలి, దారిద్రం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రూపాయి విలువ పతనం కావడశీ, విదేశి మార్గ ద్రవ్య నిల్వలు పడిపోతున్న ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగబోతున్నామని గొప్పలు చెప్పుకోవడం మోడీకి ఆనవాయితీగా మారిందని విమర్శించారు లక్షలాది మంది రైతులు సుదీర్ఘ పోరాటాలు చేసిన కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ కల్పించాలని డిమాండ్ పరిష్కారం కాలేదని, పేదలకు విద్యా, వైద్యం అందని ద్రాక్షగా మారిందని, సంఘటిత రంగ కార్మికులకు పని భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు పోరాటాలు, నిరసనలు, ఆందోళనలతోనే నియంతత్వ విధానాల అవలంబిస్తున్నా మోదీ ప్రభుత్వ మెడలు వంచడానికి ఈనెల 6 నుండి 14 వరకు జరిగే దేశవ్యాప్త ప్రచార జాతాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు మరిపెడ, డోర్నకల్ మండల కార్యదర్శులు మారగాని బాలకృష్ణ, తురక రమేష్ నాయకులు బుర్ర సమ్మయ్య బుడమ వెంకన్న దొంతు రామ్మూర్తి కన్నే వెంకన్న,బొల్లం ఉప్పలయ్య, నిలుగొండ నాగేశ్వరరావు రవి సూరి నర్సయ్య పాల్గొన్నారు

## తల్లిపాలు శిశువుకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తాయి.
## కొండాపూర్ ఏరియా హాస్పిటల్ లో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు.




రంగారెడ్డి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ ): తల్లిపాలు శిశువుకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తాయని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి తెలిపారు. ప్రతి శిశువుకు పుట్టిన గంటలోపు తల్లిపాలు ఇవ్వడం ఎంతో అవసరం అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి శిశువుకు పుట్టిన గంటలోపే తల్లిపాలు అందించడం అత్యంత అవసరమని తెలిపారు. తొలి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తర్వాత రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం వరకు తల్లిపాలను కొనసాగిస్తూ వయస్సుకు తగిన పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడమే కాకుండా వ్యాధినిరోధక శక్తిని పెంపొందించి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడతాయన్నారు .జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతపై సమాజంలో మరింత అవగాహన పెంపొందించేందుకు ఆరోగ్య శాఖ విస్తృత కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ప్రతి గర్భిణీ, బాలింతకు తల్లిపాలపై సరైన అవగాహన కల్పించడం ద్వారా శిశు మరణాలను తగ్గించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.జిల్లా కోఆర్డినేటర్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ అనూరాగిణి రెడ్డి, జిల్లా మహిళా సంక్షేమ అధికారిణి శాంత శ్రీ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ షీబా హయత్, సీడీపీవో కవిత మాట్లాడుతూ తల్లిపాల వల్ల తల్లి, బిడ్డ ఇద్దరికీ కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరిస్తూ ప్రతి తల్లి తప్పనిసరిగా శిశువుకు తల్లిపాలను అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి మంజుల, ఏరియా ఆసుపత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయలక్ష్మి, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, బాలింతలు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు కార్మిక వ్యతిరేక
## విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న జైల్ భరో

ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి...వెల్లడి



వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఆగస్టు04(లోకల్ గైడ్ న్యూస్):విదేశీ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలతో దేశీయ వ్యవసాయం దెబ్బతిని రైతాంగం ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక విధానాలను డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఆగస్టు 10న క్విట్ ఇండియా స్ఫూర్తితో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకిస్తూ రైతు కార్మిక ప్రజా సంఘాలను కలుపుకొని దేశ వ్యాప్తంగా జైల్ భరో ఆందోళన కార్యక్రమాన్ని అన్ని జిల్లాలలో చేపట్టనున్నట్లు తెలిపారు. మంగళవారం రోజున భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం గోనే కుమారస్వామి అధ్యక్షతన గిర్నిబావిలోని జి.ఆర్.బి కన్వెన్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గాదగోని రవి మాట్లాడుతూ ఉత్పత్తి ఖర్చులు పెరిగిపోయి ప్రకృతి వైపరీత్యాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దేశీయ రైతాంగానికి స్వేచ్ఛ వానిజ ఒప్పందాలు మరింత ఊబిలోకి నెట్టివేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రైతాంగం ప్రధానంగా పండించే పత్తి మొక్కజొన్న సోయాబీన్ పాల ఉత్పత్తులు సరైన మార్కెట్ సౌకర్యం లేక పెట్టిన ఖర్చులు రాక ఇబ్బందులు పడుతున్న తరుణంలో అమెరికా లాంటి దేశాల నుంచి ఎలాంటి పన్నులు విధించకుండా స్వేచ్ఛగా దిగుమతి చేసుకోవడం అన్యాయం అన్నారు. అమెరికా లాంటి దేశాల్లో రైతుల పంటలకు సుమారు 60 శాతం పైగా సబ్సిడీలు ఇచ్చి పంటలు పండిస్తున్నారని ఈ క్రమంలో చౌకగా పంటలను అమ్ముకుంటున్నారని కానీ మనదేశంలో అలాంటి పరిస్థితి లేదని ఈ క్రమంలో ఇతర దేశాల పంటల ఉత్పత్తులకు దేశీయ పంటలకు ధరల వ్యత్యాసం తీవ్రంగా ఉంటున్నదని అందుకని స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను తక్షణమే ఉపసంహరించుకొని దేశీయ రైతాంగాన్ని వ్యవసాయాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు మరోవైపు కార్మికులకు వ్యవసాయ కూలీలకు హాని కలిగించే విధంగా చట్టాలను రూపొందించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరించడం దారుణం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దేశ వ్యవసాయాన్ని రైతాంగాన్ని ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం అవుతాయని హెచ్చరించారు. ఈ క్రమంలో క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగస్టు 10 న జైల్ భరో ఆందోళన కార్యక్రమాలను జిల్లా డివిజన్ కేంద్రాల్లో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎక్కడికక్కడ ఆందోళన పోరాటాలు చేపట్టాలని అందుకోసం ఆగస్టు 16న జిల్లా ఏకీకరణ జనరల్ బాడీ సమావేశం జరగనున్నట్లు తెలిపారు. పాలకులు ఎన్నికలు వచ్చిన హామీల అమలుకై పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి కన్నం వెంకన్న నర్ర ప్రతాప్ వంగల రాగసుధ కుసుంబ బాబూరావు మాలోతు సాగర్ ముక్కెర రామస్వామి సింగతి మల్లికార్జున్ సుంచు జగదీశ్వర్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు
## 12 మంది కేరళ మోడల్ హై స్కూల్ విద్యార్థులు ఎంపిక

అభినందించిన ప్రిన్సిపల్ సీజ్జు ఎస్ నాయర్




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05 (లోకల్ గైడ్ తెలంగాణ)రామగుండం లో పెద్దపల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ పోటీలు జరిగినాయి. అందులో అండర్ 6 విభాగంలో సాయి అమర్త్య, డి.యశ్నిక, అండర్ --8 విభాగంలో ఓ.శాన్విక ,ఆరాధ్యఅక్షయ, పి విరన్ష్, అండర్ --10 విభాగంలో ఆయాత్ అంజుం, ఎస్ వేదాశ్రీ అండర్ --12 ,విభాగంలో ఆదిల్ కృష్ణ స్ నాయర్, వి, నిహాస్ గౌడ్ , కె.శృతిక నివాస్,అశ్విక అండర్-16విభాగంలో జి.సాత్విక అండర్ --18 విభాగంలో కె యశ్వంత్ వీరు మెడల్స్ సాధించారు.వీరు నెల 7 వ తేదీన హనుమకొండలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొననున్నారు. అని పెద్దపల్లి అథ్లెటిక్స్ సెక్రటరీ కె గట్టయ్య తెలిపారు. వీరిని కేరళ మోడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సీజ్జు ఎస్ నాయర్,వైస్ ప్రిన్సిపాల్ స్మిత ఎస్ నాయర్, రాజయ్య, కిరణ్, పిటీలు ఎ. అజయ్ ,రాజు ఉపాధ్యాయులు అభినందించారు.

## వృద్ధురాలకు గ్యాస్ స్టవ్ పంపిణీ
## డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు(లోకల్ గైడ్ న్యూస్):వృద్ధురాలు పుల్లూరు కీర్తి మాల తినే ఆహారము తయారు చేసుకోవడానికి స్టవ్ సరిగా లేనిదని మా దృష్టికి తీసుకువచ్చిన సందర్భంగా మా ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు అందరం చర్చించి నిశ్చయించుకొని వారికి ఒక నూతన గ్యాస్ స్టవ్ అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఇటువంటి వృద్ధులను అనాధలను ,అభాగ్యులను చేరదీసి వారికి కావలసిన వస్తువులను సమకూర్చడంలో ఉన్నటువంటి ఆనందము వర్ణించలేనిది అని అన్నారు. ఈ సందర్భంగా వృద్ధురాలు ఆనందం వ్యక్తపరిచినది. ఈ కార్యక్రమంలో సభ్యులు ఆర్గనైజర్ శ్రవణ్, తాటిపల్లి ప్రకాష్, మిట్టపల్లి సమ్మయ్య, రామ శ్రీనివాస్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో పోలీసుల సేవలు అభినందనీయం సీపీ సాయిచైతన్య



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగస్టు 04: గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పోలీసుల సేవలు అభినందనీయమని నిజామాబాదు సీపీ సాయిచైతన్య అన్నారు. మంగళవారం సీపీ కార్యాలయంలో ఆరో టౌన్? పోలీస్? సిబ్బందిని సన్మానించారు.జిల్లా కేంద్రంలోని ఆరో టౌన్? పరిధి బోధన్? రోడ్?లో అల్ రెహమాన్ హోటల్ నుండి నిజాం ప్యాలెస్ ఫంక్షన్ హాల్ వరకు వెళ్లే దారిలో భారీ వర్షం కారణంగా నీళ్లు నిలిచిపోయాయి. బోధన్ వెళ్లే ప్రధాన రహదారిపై భారీగా వరద నీరు నిలిచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న ఆరో టౌన్? ఎస్సై సందీప్ ఆదేశాల మేరకు ఏఎస్సై జక్రయ్య, హెడ్ కానిస్టేబుల్? సాయిబాబా హుటాహుటిన క్షేత్రస్థాయికి వెళ్లారు.డ్రైనేజీల్లో చెత్తాచెదారం నిండిపోయి రోడ్డుపై భారీ ఎత్తున నీళ్లు నిలిచిపోవడాన్ని గమనించిన పోలీసులు వెంటనే జేసీబీలు తెప్పించి చెత్తను తొలగింపజేశారు. పనులు పూర్యయ్యేవరకు అక్కడే ఉంచి పర్యవేక్షించారు. దీంతో వీరిద్దరిని సీపీ సాయిచైతన్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ప్రకాశ్? యాదవ్?, స్పెషల్? బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, ఆరో టౌన్ ఎస్సై సందీప్ పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఊట్కూరు (యానాల) మల్లారెడ్డి ఉద్యమ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. అంతరాలు లేని నూతన సమాజం కోసం, దోపిడి పీడనలు రద్దు కావాలని నిజాం నవాబు, రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడి, పిడిత ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన కామ్రేడ్ యానాల మల్లారెడ్డి ఉద్యమ జీవితం నేటి యువత కు స్ఫూర్తిదాయకమని సీపీఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, రైతు-కూలీ సంఘం వ్యవస్థాపకుడు, సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా సీనియర్ నాయకుడు కామ్రేడ్ యానాల మల్లారెడ్డి 24 వ వర్ధంతి సందర్భంగా సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ లో కామ్రేడ్ మల్లారెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ పోలీస్ పటేల్ కుమారుడుగా అగ్రకుల, ధనిక రైతు కుటుంబంలో పుట్టిన యానాల మల్లారెడ్డి పిడితుల పక్షాన నిలబడి పోరాటం చేశాడని అన్నారు.నిజాం నిరంకుశ విధానాలకు,అరాచకాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వంలో జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నకిరేకల్ తాలుకా ఉద్యమానికి వెన్నెముకగా పనిచేశాడని అన్నారు. బాంచెన్ దొర నీ కాల్మొక్కుతా అన్న చేతులతోనే బందూకులు అందించి నిజాం సైన్యాన్ని తరిమికొట్టారని అన్నారు. ఊట్కూరు మల్లారెడ్డి అంటే దొరలకు, పటేల్ సైన్యానికి చేమటలు పట్టేవని, అంతలా ప్రజలను ఆదరించాడని, వారి అబివృద్ధి కోసం అహర్నిశలు పోరాటం చేశాడని అన్నారు.సాయుధ పోరాటానికి విద్రోహం తలపెట్టిన సీపీఐ, సీపీఎం రివిజనిస్ట్ విధానాలను తిరస్కరించి సరైన విప్లవ పంథా వైపు నిలబడినాడని అన్నారు.రాజ్య నిర్బంధం ,శత్రు దాడులను ఎదుర్కొని నమ్మిన ఆశయం కోసం తన చివరి మజిలీ వరకు దోపిడీపై తిరుగుబాటు జెండ ఎత్తాడాని అన్నారు.వర్గపోరాటంలో రైతు-కూలీ సంఘాల పాత్ర ఎలా ఉండాలో ఆచరించి నిరూపించాడని అన్నారు. ముఖ్యంగా నిర్బంధం సమయంలో మల్లారెడ్డి చూపిన తెగువను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మల్లారెడ్డి అందించిన పోరాట స్ఫూర్తితో దోపిడీ, పీడన, అసమానతలను అంతమొందించే వరకు పోరాడాలని పిలుపు నిచ్చారు. భూమిలేని పేదలకు, దున్నేవానికి భూమి కావాలని ప్రజా ఉద్యమాలను నిర్మాణం చేసి వందలాది ఎకరాల భూములను ప్రజలకు పంచిన చరిత్ర ఆయనకి దక్కిందని అన్నారు. మల్లారెడ్డి స్ఫూర్తితో నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకువస్తుందని మండిపడ్డారు. ఫాసిస్ట్ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యూ జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్, పీ డీ ఎస్ యూ జిల్లా కార్యదర్శి పోలె పవన్, ఐ ఎఫ్ టీ యూ నల్లగొండ నగర నాయకులు కత్తుల చంద్ర శేఖర్, దాసరి నర్సింహా, కల్లూరి అయోధ్య, అక్కినపల్లి అంజి, క్రాంతి కుమార్, రాంబాబు,రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మాను లో యూజీ, పీజీ ప్రవేశాలకు అవకాశం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. తెలంగాణ రాష్ట్రంలోని ముస్లిం విద్యార్థులకు హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మాను)లో 2026-27 విద్యా సంవత్సరానికి వివిధ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు మాను స్టడీ సెంటర్ నల్గొండ సమన్వయకర్త డా. ఎస్.కె.ఆర్. అన్సారీ తెలిపారు. విశ్వవిద్యాలయంలో అండర్ గ్రాడ్యుయేట్ విభాగంలో బి.ఏ. (ఆనర్స్), బి.కాం, బి.ఎస్సీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పీజీ విభాగంలో అరబిక్, ఉర్దూ, చరిత్ర, ఇంగ్లీష్, హిందీ, ఇస్లామిక్ స్టడీస్‌లో ఎం.ఏ. కోర్సులకు ప్రవేశాలు ఉంటాయని తెలిపారు. అలాగే జర్నలిజం, ఇంగ్లీష్ బోధన, బాల్య సంరక్షణ--విద్య, పాఠశాల నాయకత్వం, ఉపాధి నైపుణ్యాలు, ఉర్దూ డిప్లొమా కోర్సులతో పాటు ఉర్దూ మాధ్యమం ద్వారా ఇంగ్లీష్ ప్రావీణ్య ధ్రువపత్ర కోర్సులు కూడా అందిస్తున్నట్లు వివరించారు. ప్రవేశాల ప్రక్రియ, కోర్సుల ప్రత్యేకతలు, విద్యార్థులకు లభించే అవకాశాలపై విశ్వవిద్యాలయ ప్రాంతీయ సంచాలకులు డా. మజహర్ ఖాద్రీ, క్యూ డైరెక్టర్ డా. సమీ సిద్దిఖీ, సహాయ సంచాలకులు డా. అమాన్ అబేద్ తదితరులు నిర్వహించిన సమావేశంలో అవగాహన కల్పించినట్లు అన్సారీ తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించారు ఆసక్తి ఉన్న విద్యార్థులు సకాలంలో దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు9848514312 సంపాదించాలని తెలిపారు.

## ఆగస్టు 7న ఇంద్ర పార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.ఆగస్టు 7వ తారీఖున హైదరాబాద్ లో ఇంద్ర పార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయవలసిందిగా తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ బాధ్యులు దాడి భాస్కర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి జిల్లా పెన్షన ర్ల ను కోరినారు. మంగళవారం స్వాతంత్ర సమరయోధుల భవనములో ఏర్పాటు చేసిన సన్నాహ సమావేశంలో వారు మాట్లాడారు.జూలై 2023 నుండి రావలసిన పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని ఆరు విడతలుగా రావలసిన డిఎ /డి ఆర్ లను ఇవ్వాలని, మార్చి 2024 నుండి రిటైర్డ్ ఎంప్లాయిస్ కు రావలసిన బకాయిలని సత్వరమే విడుదల చేయాలని, 398 రూపాయలతో పనిచేసిన ఉపాధ్యాయులకి నోషనల్ ఇంక్రిమెంట్ లని ప్రకటించాలని, ఈ హెచ్ ఎస్ నగదురహిత వైద్యాన్ని వెంటనే అమలులోకి తీసుకురావాలని, వేరే రాష్ట్రాల్లో పనిచేస్తున్న ఎంప్లాయిస్ కు పెన్సిల్దారులకు కూడా ఈ నగదు రైతు సౌకర్యాన్ని కల్పించాలని తదితర డిమాండ్లతో ఇందిరాపార్కు వద్ద ఆగస్టు7వ తారీఖున జరిగే మహా ధర్నాను అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు లక్ష్మారెడ్డి,నరసింహారెడ్డి,జంగయ్య తదితరులు పాల్గొని సందేశాలు ఇచ్చినారు.అదేవిధంగా ఎస్ జి పి ఏ టి నుండి పాండరీ,దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ చలో హైదరాబాద్ ధర్నాకు వెళ్లడానికి బస్సు సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు ,7 తారీఖు ఉదయం 7 గంటలకి నల్గొండ ఎన్జీ కాలేజీ, నల్గొండ నుంచి బస్సు బయలుదేరుతుంది అన్నారు . కావున సంఘాల కతీతంగా సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి రావలసిందిగా కోరుతున్నాము ఉన్నారు

# క్రమరహిత గుండె లయ: లయ సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించడం

కుత్బుల్లాపూర్ ఆగస్టు 04( లోకల్ గైడ్ ప్రతినిధి) గుండె లయ లోపాలు తరచుగా పెద్ద ఆరోగ్య సమస్యలతోనే ముడిపడి ఉంటాయని అనుకుంటాం, కానీ కొన్నిసార్లు వాటి ప్రారంభ సంకేతాలు చాలా సూక్ష్మంగా ఉండవచ్చు. ఉదాహరణకు---క్రమరహితంగా కొట్టుకోవడం, గుండెలో దడ లేదా క్షణికంగా నాడి వేగమవ్వడం వంటివి. ఈ లక్షణాలు 'అరిథ్మియా' ను సూచించవచ్చు; ఇది గుండె కొట్టుకునే వేగం మరీ ఎక్కువగా, మరీ తక్కువగా లేదా క్రమరహితంగా ఉండే ఒక పరిస్థితి. అన్ని సందర్భాల్లోనూ గుండె లయలో అసాధారణత ప్రమాదకరం కానప్పటికీ, కొత్తగా కనిపించే, నిరంతరం ఉండే లేదా ఆందోళన కలిగించే లక్షణాలను అర్హత కలిగిన ఆరోగ్య సంరక్షణ నిపుణులచే పరీక్షించుకోవాలి.భారతదేశం, ఆగ్నేయాసియా, హాంగ్‌కాంగ్, తైవాన్ మరియు కొరియాలోని అబాట్ కార్డియాక్ రిథమ్ మేనేజ్‌మెంట్ వ్యాపార విభాగానికి జనరల్ మేనేజర్ అయిన అజయ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, "గుండె లయ లోపాలతో జీవిస్తున్న ప్రజలకు అత్యంత ముఖ్యమైనది ఏమిటంటే, వారి జీవితాల్లో సజావుగా ఇమిడిపోయి, వారు త్వరగా సాధారణ స్థితికి తిరిగి రావడానికి సహాయపడే సకాల, సమర్థవంతమైన సంరక్షణ ఇది. అబాట్‌లో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను ఉపయోగించే పర్యవేక్షణ ద్వారా ముందస్తుగా గుర్తించడాన్ని సాధ్యం చేయడం నుండి, బ్రాడీకార్డియా రుగ్మతలకు చికిత్స అందించే అధునాతన సంరక్షణను రోగులకు అందించడంలో సహాయపడటం వరకు, ఈ ప్రయాణాన్ని సులభతరం చేయడమే మా లక్ష్యం.లీడ్‌లెస్ పేస్‌మేకర్‌ల వంటి ఆవిష్కరణలు, లీడ్ సంబంధిత మరియు ఇన్ఫెక్షన్ సమస్యలను తగ్గించడంతో పాటు, వేగవంతమైన కోలుకోవడానికి మరియు అధిక సౌకర్యానికి దోహదపడేలా రూపొందించబడ్డాయి. అవగాహన, రోగనిర్ధారణ పెరుగుతున్న కొద్దీ---ఈ అధునాతన చికిత్సలను అందరికీ అందుబాటులోకి తీసుకురావడంపై మేము దృష్టి సారిస్తున్నాం. కేవలం వైద్యపరంగానే కాకుండా, నిజంగా రోగుల సంక్షేమానికే ప్రాధాన్యమిచ్చే సంరక్షణను అందించడానికి వైద్యులతో కలిసి పనిచేస్తున్నాం."డాక్టర్ ఎం. ఎస్. చంద్రమౌళి, సీనియర్ ఎలక్ట్రోఫిజియాలజిస్ట్ - కార్డియాలజీ, యశోద హాస్పిటల్స్, హైదరాబాద్.: "ప్రతి సంవత్సరం, గుండె లయకుసంబంధించినసమస్యలనునియంత్రించుకోవడానికి చాలా మంది పేస్‌మేకర్లపైఆధారపడుతుంటారు. సాంప్రదాయ పరికరాలు సమర్థవంతమైనవే అయినప్పటికీ, లీడ్‌లెస్ పేస్‌మేకర్‌లు కనిపించే మచ్చలు లేకుండా మరియు ప్రక్రియ సంబంధిత ప్రమాదాలు తక్కువగా ఉండే, తక్కువ హానికరమైన ఎంపికను అందిస్తాయి. సరైన రోగుల విషయంలో, దీనివల్ల వేగంగా కోలుకోవడం, మరింత సౌకర్యం ఉండి దైనందిన జీవితానికి త్వరగా తిరిగి రావడానికి సాధ్యమవుతుంది."ఎక్కువ మంది తమ జీవనశైలికి తగిన చికిత్సలను కోరుకుంటున్నారు. ముఖ్యంగా, చికిత్స తర్వాత నిరంతర సంరక్షణ (ఫాలో-అప్) సవాలుగా మారిన భారతదేశం లాంటి దేశంలో--- చికిత్సా విధానాన్ని సులభతరం చేసి, రోగుల అనుభవాన్ని, ఫలితాలను మెరుగుపరచడంలో ఇలాంటి ఆవిష్కరణలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి.వైద్యులకు రోగ నిర్ధారణలో సహాయపడే మరిన్ని సాధనాలు



మరియు అర్హులైన రోగులకు ఎక్కువ సౌకర్యం, సౌలభ్యం అందించగల లీడ్‌లెస్ పేస్‌మేకర్‌ల వంటి తక్కువ హాని కలిగించే చికిత్సా పద్ధతులతో గుండె లయ సంరక్షణ అభివృద్ధి చెందుతోంది. అయితే, తొలి అడుగు వేయడమే అత్యంత కీలకమైనది. సకాలంలో వైద్య సలహా తీసుకోవడం వల్ల సమస్యలను ముందుగానే గుర్తించి, అధునాతన చికిత్సలను పొందేందుకు మార్గం సుగమం అవుతుంది. తద్వారా జీవన నాణ్యత, దీర్ఘకాలిక గుండె ఆరోగ్యం మెరుగుపడతాయి. అంతిమంగా, ఈ పురోగతిని అత్యుత్తమంగా వినియోగించుకోవడంలో విస్తృత అవగాహన మరియు ముందుచూపుతో కూడిన సంరక్షణ కీలకమైనవి.భారతదేశంలో గుండె సంబంధిత వ్యాధులు ఒక ప్రధాన ప్రజారోగ్య సవాలుగా కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ విషయం ప్రత్యేకించి ఎంతో ప్రాధాన్యత కలిగినది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యూహెచ్వో) ప్రకారం, గుండె సంబంధిత వ్యాధులు ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలను ప్రభావితం చేస్తున్నాయి. అరిథ్మియా ఏ వయస్సు వారికైనా రావచ్చు, అయినప్పటికీ పెద్దవారిలో ఇది వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది, కాలక్రమేణా దీని సంభవం మరియు తరచుదనం రెండూ వేగంగా పెరుగుతాయి. వాస్తవానికి, వృద్ధులలో 60% వరకు ఏదో ఒక రకమైన అరిథ్మియా (గుండె లయలో అసాధారణత) బారిన పడే అవకాశం ఉందని అంచనా. కొన్ని అరిథ్మియాలు గుండె దడ, ఆయాసం, అలసట, తల తిరగడం లేదా స్పృహ కోల్పోవడం వంటి గుర్తించదగిన లక్షణాలను కలిగించవచ్చు, అయితే మరికొన్ని ఎలాంటి లక్షణాలు లేకుండా ఉండి, వైద్య పరీక్ష సమయంలో మాత్రమే గుర్తించబడతాయి. క్రమరహిత గుండె స్పందనలన్నీ ప్రమాదకరమైనవి కావు. కానీ వాటిలో కొన్నింటిని చికిత్స చేయకుండా నిర్లక్ష్యం చేస్తే పక్షవాతం, గుండె వైఫల్యం లేదా ఆకస్మికంగా గుండె ఆగిపోవడం (ాబఒఒవఅ ఋతీఒఱఋఎ ాతీతీవర్) వంటి తీవ్రమైన సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది. అందుకే మీ శరీరం ఇచ్చే సంకేతాలను గమనించడం చాలా ముఖ్యం. ఏదైనా తేడాగా అనిపిస్తే -- ముఖ్యంగా లక్షణాలు కొత్తగా ఉన్నా లేదా తగ్గకుండా అలాగే కొనసాగుతున్నా -- ముందుగానే వైద్య సలహా తీసుకోవడం మీ దీర్ఘకాలిక గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఎంతో కీలకం అవుతుంది.అరిథ్మియా (గుండె లయలో అసాధారణత) చికిత్సకు అందరికీ ఒకే రకమైన విధానం సరిపోదు. సరైన చికిత్సా విధానం అనేది ఆ సమస్య రకం, దాని తీవ్రత మరియు సంబంధిత రోగి పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో, గుండె లయను తిరిగి సాధారణ స్థితికి తీసుకురావడానికి జీవనశైలిలో చిన్నచిన్న మార్పులు లేదా మందులు సరిపోతాయి. మరికొన్ని సందర్భాల్లో, అసాధారణ విద్యుత్ సంకేతాలను సరిచేయడానికి వైద్యులు ప్రత్యేక చికిత్సలను సూచించవచ్చు లేదా గుండె లయను క్రమబద్ధంగా ఉంచే పరికరాన్ని (ఉదాహరణకు పేస్‌మేకర్) అమర్చవచ్చు.ముఖ్యంగా గుండె కొట్టుకునే వేగం మరీ తక్కువగా ఉన్నప్పుడు లేదా గుండెలో విద్యుత్ సంకేతాలు సరిగ్గా ప్రసరించనప్పుడు, పేస్‌మేకర్లు చాలా కాలంగా ఒక ప్రామాణిక చికిత్సా విధానంగా ఉన్నాయి. సాధారణ పేస్‌మేకర్లను సాధారణంగా ఛాతీ పైభాగంలో చర్మం కింద అమర్చి, 'లీడ్స్' అని పిలిచే సన్నని, ఇన్సులేట్ చేయబడిన తీగల ద్వారా గుండెకు అనుసంధానిస్తారు. భారతదేశంలో ఇప్పుడు అందుబాటులో ఉన్న ఈ చిన్న, స్వయం సమృద్ధి గల పరికరాలు సాంప్రదాయ పేస్‌మేకర్‌ల కంటే చిన్నవిగా ఉంటాయి మరియు కాలిలోని సిర ద్వారా చొప్పించిన కాథెటర్‌ను ఉపయోగించి వీటిని నేరుగా గుండె లోపల అమరుస్తారు. వైర్లు లేదా ఛాతీపై కోత అవసరం లేని ఇవి చికిత్సను సరళతరం చేస్తూనే, రోగికి సౌకర్యాన్ని కోలుకునే ప్రక్రియను మెరుగుపరిచే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తాయి.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిది.

ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు 23 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు నకిరేకల్ నియోజకవర్గం నికి సంబంధించిన 23 కోట్ల విలువైన సీఎంఆర్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశాం అన్నారు.పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయం నందు రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్ మండలాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను 256 మంది లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని అన్నారు. గత పదేళ్ల పాలనలో ప్రజలకు ఎలాంటి సబ్సిడీలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందలేదని విమర్శించారు. కడపర్తి సమీపంలో రూ. 200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని చేపడుతున్నామని, త్వరలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు.నకిరేకల్ పట్టణంలో ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచిత పాఠశాల ఏర్పాటు చేశామని తెలిపారు.నకిరేకల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా సమస్యలను ప్రస్తావించేందుకు అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. మొదటి విడత నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించామని,అవి నిర్మాణం పూర్తి అవుతుండగా, రెండో విడత కూడా మన నియోజకవర్గంకు 2000 ఇండ్లు మంజురు ఐనవి అవి అర్హులకు చేరే విధంగా న్యాయం చేస్తుమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేతపల్లి మండల లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి , సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.

ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. కేతపల్లి మండల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మండలానికి సంబందించిన 42 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే కల్యాణ లక్ష్మి పథకం, అత్యవసర వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయం వేలాది నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని వారి ఇంటి ముంగిటకే చేరవేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శివాలయం అభివృద్ధికి లక్షా 75 వేల విరాళం



నారాయణపేట ఆగస్టు 4: నారాయణపేట పట్టణం సుభాష్ రోడ్ లోని పురాతన బారంభవి శివాలయం అభివృద్ధికి గాను భద్రాద్రి రామయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు పేరపళ్ళపిల్లికండ్ల.రామకృష్ణ తమ తల్లిదండ్రులు పిల్లికండ్ల. జయశ్రీ .వెంకట్ రాములు వారి గురువు నక్క.కిష్టప్ప చేతుల మీదుగా మంగళవారం రూ. లక్షా75.022 లను ఆలయ కమిటీ సభ్యులు కందికొం డ.రమేష్ .బాల్ రెడ్డి కె.వెంకటేష్.బి.ఆనంద్.కె.తిమన్న.విరేశ్.కె.రాము లకు కు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు.నక్క.సత్యనారాయణ. మన్నే.శ్యామ్ ప్రసాద్.నగేష్.కె .ఆలయ కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## దామర్‌గిద్ద మండల సమస్యలను పరిష్కరిం చాలి

కలెక్టర్ కు టి ఆర్ ఎస్ వినతి



నారాయణపేట ఆగస్టు 4:దామరిగిద్ద మండలం లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజల ఇబ్బందులు తీర్చాలని టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గావి నోళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలెక్టర్ ప్రియాంక కు విన్నవించారు.నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళవారం దామర్‌గిద్ద మండల కేంద్రంలోని మండల కార్యాలయాలను తనిఖీ చేసిన సందర్భంగా తెలంగా ణ రక్షణ సేన పార్టీ నారా యణపేట జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ కలెక్టర్‌ను కలిసి మండలంలో నెలకొ న్న పలు ప్రధాన ప్రజా సమ స్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడు తూ, ప్రస్తుతం నారాయణ పేట జిల్లా కేంద్రంలోని సింగారం సమీపంలో కొన సాగుతున్న ఎస్సీ గురుకుల పాఠశాలను దామర్‌గిద్ద మండల కేంద్రానికి తరలించాలని కోరారు. అలాగే కాందేన్పల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమిలో ఎస్సీ గురుకుల హాస్టల్‌తో పాటు పాఠశాల భవనాన్ని నిర్మిం చాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా దామర్‌గిద్ద మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయ భవనాలు శిథి లావస్థకు చేరుకుని, పరిపా లన నిర్వహణకు అనువు గా లేకపోవడంతో నూతన భవనాలను మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు.దామర్‌గిద్ద తండా లోని ప్రభుత్వ పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థ కు చేరుకుని, పైకప్పు పెచ్చు లు ఊడిపడుతున్నాయని, విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారిందని తండా సర్పంచ్ శరణ్య నాయక్ కలిసి కలెక్టర్ దృష్టి కి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంబడే తండాను స్వయం గా సందర్శించి పరిస్థితు లను పరిశీలించి, నూతన పాఠశాల భవనం మంజూ రుకు అవసరమైన ప్రతిపా దనలు ప్రభుత్వానికి పంపి స్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగా ణ రక్షణ సేన జిల్లా కార్యద ర్శి పల్లెబండ నర్సిములు, పార్టీ నాయకులు ఉలిగుం డం మహేష్, మాజీ ఎంపీటీ సీ శేఖర్, లోకుర్తి మాజీ సర్పంచ్ సుదర్శన్, పెద్దెంప ల్లి మాజీ సర్పంచ్ వీరేష్, తండా పంచాయతీ కార్య దర్శి తదితరులు పాల్గొ న్నారు.

## అభివృద్ధిలో దూసుకుపోతున్న సిడి తాండ సొంత ఖర్చులతో ఐదో వార్డులో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్

20 ఏళ్ల నుంచి తీరని విద్యుత్ సమస్య నేటితో పరిష్కారం

సర్పంచ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన వార్డు సభ్యుడు శాంతి శ్రీను నాయక్,తాండ వాసులు



కొత్తూర్ ఆగస్టు 04 (లోకల్ గైడ్)అభివృద్ధి అంటే సిడి తాండ.. సిడి తాండ అంటే అభివృద్ధి అని తండావాసులు అంటున్నారు..నందిగామ మండలంలోని సిడి తాండ లో సర్పంచ్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో ఐదో వార్డులో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..తాండలో విద్యుత్ సమస్య వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న సందర్భంగా వెంటనే సర్పంచ్ స్పందించి 20 ఏళ్ల నాటి విద్యుత్ సమస్యను నేటితో పరిష్కరించారు.తాండ ఎలాంటి సమస్య ఉన్న సర్పంచ్ దృష్టికి తీసుకురావాలని ఆయన వివరించారు.ఈ సందర్భంగా వార్డు సభ్యుడు శాంతి శ్రీను నాయక్ మాట్లాడుతూ.. సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని ఆయన అన్నారు.సమస్యల పరిష్కారంలో ముందుంటున్న సర్పంచ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్,వార్డు సభ్యులు బుజ్జి శంకర్ నాయక్,నాగేష్ నాయక్,సింగిల్ విండో డైరెక్టర్ రూప్సింగ్ నాయక్,తాండ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



## రైతులకు నానో ఎరువులు, పీఎస్‌బీ పంపిణీ ..అవగాహన



నారాయణపేట ఆగస్టు 4:నారాయణపేట మండ లంసింగారంలో మంగళ వారం రైతులకు ఎరువుల పంపిణీ అవగాహన క్షేత్ర స్థాయిలో వినియోగంపై ప్రదర్శన నిర్వహించారు. సింగారం గ్రామ రైతులకు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నానో యూరియా, నానో డీఏపీ, ఫాస్ఫరస్ సొల్యూబిలైజింగ్ బయోఫెర్టిలైజర్)లను పంపిణీ చేశారు. నారాయ ణపేట సమన్వయకర్త డా. ఈటెల సత్యనారాయణ రైతులకు వీటిని అందజే శారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నానో ఎరువులను శాస్త్రీ య పద్ధతిలో వినియోగిం చడం ద్వారా పోషకాల వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచవచ్చని తెలి పారు. అలాగే, నేలలో మొక్కలకు అందుబాటులో లేని భాస్వరాన్ని అందుబా టులోకి తీసుకురావడంలో పి ఎస్ బి బయోఫెర్టిలైజర్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుం దని, రైతులు దీన్ని సమర్థ వంతంగా వినియోగిం చాలని సూచించారు.అనంతరం రైతుల పొలం లో వరి నారు వేర్లను నానో డీఏపీ ద్రావణంలో ముంచే పద్ధతిపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు. నారు నాటే ముందు నానో డీఏపీ విని యోగించే విధానాన్ని రైతు లకు వివరించారు. అదేవి ధంగా వరి పంటలో పి ఎస్ బి వినియోగంపై క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించి, దాని ఉపయోగాలు, వినియోగ విధానాన్ని వివరించారు.రైతులు శాస్త్రీయ ఎరువుల వినియోగ పద్ధతులను పాటిస్తూ నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు, ఎరువుల వినియోగ సామ ర్థ్యాన్ని పెంచుకోవాలని డా. సత్యనారాయణ సూచిం చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, నారాయణపేట సమన్వయకర్త డా. ఈటెల సత్యనారాయణ, ఎ ఈ ఓ రమేష్ ,సింగారం గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా లను త్వరితగతిన పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట ఆగస్టు 4:ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక లబ్ధిదారులకు సూచించారు. దశలవారీగా ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేస్తే బిల్లులు కూడా త్వరగామంజూరవుతాయని ఆమె తెలిపారు. మంగళ వారం మద్దూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలోని భీంపూర్ గ్రామంలో రూఫ్, స్లాబ్ స్థాయిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లతో పాటు గృహప్రవేశం పూర్త యిన మరో ఇంటిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామానికి మంజూరైన ఇండ్ల వివరాలను హౌసింగ్ పీడీ శంకర్ నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూఫ్ స్థాయిలో ఉన్న ఇంటి లబ్ధిదారురాలు, స్లాబ్ స్థాయిలో ఉన్న ఇంటి లబ్ధిదారురాలితో మాట్లాడి నిర్మాణ పురోగతిని తెలుసు కున్నారు.ఇప్పటివరకు ఇంటి నిర్మాణానికి ఎంత ఖర్చు అయింది, ఎన్ని లక్షల రూపాయల బిల్లులు అందాయి, మిగిలిన పను లను ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ నెలాఖరులోగా ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసి గృహప్రవేశాలు నిర్వహించా లని కలెక్టర్ సూచించారు.అనంతరం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశా లను సందర్శించిన కలెక్టర్ మధ్యాహ్న భోజన మెనూ, వంటగదిని పరిశీలించారు. పాఠశాలలో మొత్తం 50 మందివిద్యార్థులు ఉండగా, ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నట్లు తెలుసు కున్నారు. వారిలో ఒకరు భీంపూర్ పాఠశాలకు రాకుండా గతంలో విధులు నిర్వహించిన పాఠశాలకే వెళ్తున్నారని తెలుసుకున్న కలెక్టర్, వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారి గోవిం దరాజుకు ఫోన్ చేసి సంబంధిత ఉపాధ్యాయు డిని తక్షణమే భీంపూర్ పాఠశాలకు పంపించాలని ఆదేశించారు.అదేవిధంగా, పాఠశాలలో అదనపు గది నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో పాటు భవనం ఫ్లోరింగ్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయిం చాలని డీఈఓకు సూచిం చారు.ఈ కార్యక్రమంలో మద్దూరు మున్సిపల్ చైర్ పర్సన్ సరస్వతి, కమిషనర్ శ్రీకాంత్, తహసీల్దార్ మహే ష్, హౌసింగ్ ఏఈ, పంచా యతీ కార్యదర్శి తదిత రులు పాల్గొన్నారు.

## లింగారెడ్డిపల్లిలో భారీగా టి ఆర్ ఎస్ లో చేరిక

ప్రజా సమస్యల పరిష్కారమే పార్టీ లక్ష్యం

జిల్లా అధ్యక్షులు గవి నోళ్ల శ్రీనివాస్




నారాయణపేట్, ఆగస్టు 4: నారాయణపేట్ జిల్లా దామర్‌గిద్ద మండలం లింగారెడ్డిపల్లి గ్రామంలో వార్డ్ మెంబర్ కుమ్మరి నారాయణ ఆధ్వర్యంలో సుమారు 100 మంది ప్రజలు తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు, నారాయణపేట్ నియోజకవర్గ ఇన్‌చార్జి గవి నోళ్ల శ్రీనివాస్ నూతనంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గవి నోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రక్షణ సేన పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని, ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలని పిలుపుని చ్చారు. నారాయణపేట్ జిల్లా ప్రజలు ఎదుర్కొంటు న్న సమస్యలతో పాటు లింగారెడ్డిపల్లి గ్రామ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేసి, వాటి పరి ష్కారం కోసం పార్టీ తర పున ఉద్యమిస్తామని తెలిపారు.అలాగే తెలంగా ణ ప్రజల ఆకాంక్షలకు అను గుణంగా పార్టీని మరింత బలోపేతం చేసి, కవిత ను ముఖ్యమంత్రిగా చూడాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, జిల్లా కార్యదర్శి పల్లెబండ నర్సిములు, నాయకులు ఉలిగుండం మహేష్ తదిత రులు పాల్గొన్నారు.అనంతరం లింగారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ శ్రీ మొగలప్ప జిల్లా అధ్యక్షులు గవి నోళ్ల శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మొగ లప్పను జిల్లా అధ్యక్షులు గవి నోళ్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పల్లెబండ నర్సిములు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పల్లెబండ నర్సిములు మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలు, "పంచ జన్యం" ఆశయాలను ప్రతి ఇంటికీ, ప్రతి గ్రామానికీ తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గా పెగడ బండ నర్సింహా రెడ్డి



నారాయణపేట ఆగస్టు 4:మాగనూర్ మండల భారతీ య జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు గా పెగ డ బండ గ్రామానికి చెందిన గుండా మొల్ల నరసింహా రెడ్డి,నర్వ మండలం కిసాన్ మోర్చా అధ్యక్షులుగా శ్రీని వాస్ రెడ్డి లను నియమిం చినట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గావినోళ్ల బల రాంరెడ్డి , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకట్రా ములు తెలిపారు, ఈ సంద ర్భంగా నూతనంగా ఎన్నికై న కిసాన్ మోర్చా అధ్యక్షు లు నర్సింహా రెడ్డి మాట్లా డుతు పార్టీ పెద్దలు అప్ప గించిన బాధ్యతను స్వీకరి స్తూ నిరంతరం రైతు సమ స్య లపై పోరాడుతామని అన్నారు, ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు దేవరింటి నరసింహ రెడ్డి, జిల్లా కౌన్సిల్స్ సభ్యులు వాకిటి మల్లేష్,సీనియర్ నాయకులు యు సత్యనా రాయణ, మహదేవప్ప, మౌలాలి,యువమోర్చా నాయకులు కాడేచుర్ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై శ్రద్ధ: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మీర్పేట్‌లో రూ.1.16 కోట్లతో డ్రైనేజీ పనుల ప్రారంభం

సాయిబాబా నగర్ సబ్‌స్టేషన్‌పై అధికారులకు వినతి

వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే



ఎంఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. చిత్రంలో ఎంఎంసీ కమిషనర్ విజయ్ కృష్ణారెడ్డి (IAS), జోనల్ కమిషనర్ రాధికా గుప్తా (IAS), ఇతర అధికారులు, స్థానిక నాయకులు.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 4:-మీర్పేట్‌లో డ్రైనేజీ పనులకు శ్రీకారంమీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్, కృష్ణానగర్, తిరుమలనగర్ కాలనీలలో దీర్ఘకాలిక సమస్యగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థకు మోక్షం లభించనుంది. రూ.1.16 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బాక్స్ డ్రైన్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. వర్షాకాలంలో నీరు నిలిచి ఇబ్బందిపడుతున్న స్థానికులకు ఈ పనులు ఊరటనిస్తాయని అధికారులు తెలిపారు.సాయిబాబా నగర్: సబ్‌స్టేషన్ ఏర్పాటుపై అభ్యంతరం, ఎమ్మెల్యే జోక్యంకప్రా డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్‌లో ప్రతిపాదించిన విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుపై స్థానికుల్లో నెలకొన్న ఆందోళనను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. హబ్సిగూడ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్) ఇంజి. పి. వెంకన్నను ఉప్పల్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.నివాసాల మధ్యలో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడం వల్ల వైబ్రేషన్, శబ్ద కాలుష్యం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల అభ్యంతరాలను గౌరవించి, ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని లేదా జనావాసాలకు దూరంగా ప్రత్యామ్నాయ స్థలాన్నే పరిశీలించాలని కోరారు. ప్రజల భద్రత, ఆరోగ్యం, ప్రశాంత జీవనమే తమకు ముఖ్యమని పేర్కొన్నారు.దీనికి స్పందించిన సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. వెంకన్న, ఎమ్మెల్యే వినతిని స్వీకరించి, ప్రజల అభిప్రాయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.వన మహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యేఎంఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, పెంచి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎంసీ కమిషనర్ విజయ్ కృష్ణారెడ్డి , జోనల్ కమిషనర్ రాధికా గుప్తా ఇతర అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## దామరగిద్ద తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికం గా తనిఖీ చేసిన కలెక్టర్



నారాయణపేట ఆగస్టు 4:నారాయణపేట జిల్లా దామ రగిద్ద తహశీల్దర్ కార్యాల యాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో తహశీల్దా ర్, డిప్యూటీ తహశీల్దర్ ఇద్దరూ లేకపోవడంతో వారు ఎక్కడికి వెళ్లారని సీనియర్ అసిస్టెంట్‌ను ప్రశ్నించారు. వారు ఫీల్డ్ విజిట్‌కు వెళ్లినట్లు సీనియ ర్ అసిస్టెంట్ వివరించారు.అనంతరం రిజిస్ట్రేషన్ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, రోజుకు ఎన్ని రిజిస్ట్రేషన్లు జరుగుతున్నా యి, మంగళవారం ఎన్ని రిజిస్ట్రేషన్లు నమోదయ్యా యనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.కార్యాలయ ఆవరణలో ఓ మూలన ఫైళ్లను మూటకట్టి ఉంచడం పై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫైళ్లను ప్రత్యేక గది లో భద్రంగా భద్రపరచకుం డా ఇలా నిర్లక్ష్యంగా ఎందు కు ఉంచారని సీనియర్ అసిస్టెంట్‌ను ప్రశ్నించారు.తదనంతరం పక్కనే ఉన్న ఎంపీడీవో కార్యాలయాన్ని కూడా కలెక్టర్ తనిఖీ చేశా రు. మండలంలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి, ప్రస్తుతం చేపడుతున్న ఉపాధి హామీ పనులు ఏమి టి, ఫామ్ పాండ్ల నిర్మాణా లు ఎంతవరకు పూర్తయ్యా యనే వివరాలను ఎంపీడీ వో సాయిలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు.ఆ తర్వా త దామరగిద్ద తండాలో శిథిలావస్థకు చేరిన ప్రభు త్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని, ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతున్న పాఠశాలను సందర్శించా రు. పాఠశాలలో విద్యార్థు లు, ఉపాధ్యాయుల సంఖ్య పై ఆరా తీశారు.ఈ సంద ర్భంగా తండాకు నూతన పాఠశాల భవనాన్ని మంజూరు చేయాలని సర్పంచ్ శరణ్ నాయక్ కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్, విద్యా ర్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున తండా విద్యార్థు లను దామరగిద్ద మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పంపే అవకాశాన్ని పరిశీలించాల ని సూచించారు.అయితే మండల కేంద్రంలోని పాఠశా లకు వెళ్లేందుకు తండా విద్యార్థులు ఆసక్తి చూప రని, తద్వారా గైర్హాజరు అయ్యే అవకాశముందని సర్పంచ్ వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, తండాకు రెండు ప్రైవేట్ పాఠశాల బస్సులు వస్తు న్నాయని, వాటిలో విద్యా ర్థులు వెళ్తున్నప్పుడు ప్రభు త్వ పాఠశాలకు ఎందుకు వెళ్లలేరని ప్రశ్నించారు.ఎలాగైనా తండాకు నూతన ప్రభుత్వ పాఠశాల భవనా న్ని మంజూరు చేయాలని సర్పంచ్ శరణ్ నాయక్ మరోసారి కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

## తలారి ఆశమ్మ మృతికి టి ఆర్ ఎస్ నాయకుల సంతాపం



నారాయణపేట ఆగస్టు 4:నారాయణపేట జిల్లా దామ ర్గిద్ద మండలం ఉద్మల్‌గిద్ద గ్రామానికి చెందిన నారాయ ణపేట జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ తలారి మాతృమూ ర్తి తలారి ఆశమ్మ నిన్న పరమపదించడం అత్యంత బాధాకరమని తెలంగాణ రక్షణ సేన పార్టీ నారాయ ణపేట జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నా రు.ఈ సందర్భంగా గవినోళ్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పల్లెబండ నర్సిములు, భాస్కర్ రెడ్డి, ఉలిగుండం మహేష్ తదితరులు ఉద్మల్‌గిద్ద గ్రామానికి వెళ్లి నివాళులర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం తలారి వెంకటే ష్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని ఓదా ర్పునిచ్చారు.

## ఆదిత్య పరా శ్రీ గురుజి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆర్ టి వి మనోజ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్షించాలి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.ఆదిత్య పరాశ్రీ గురూజీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆర్ టి వి మనోజ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్షించాలని కోరుతూ మంగళవారం నల్లగొండ పట్టణంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో మనోజ్ పై ఫిర్యాదు చేసినారు .ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్ సి మోర్చా నల్గొండ జిల్లా అధ్యక్షులు బాకీ నరసింహ, బిజెపి రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య, బీజేపీ నల్లగొండ మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు చినేని జాని, బిజెపి నాయకులు కొత్తపల్లి ప్రమోద్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చామకూరి మహేష్ గౌడ్, బిజెపి జిల్లా నాయకులు కందుకూరి సుధాకర్. చింతపల్లి వెంకన్న, పనస సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ, ఎస్టీల ఆర్థిక సాధికారతకు సమన్వయం

రాష్ట్ర కమిషన్ సమావేశంలో ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి పాల్గొనడం

ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీపై చర్చ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 4: ఎస్సీ, ఎస్టీ వర్గాల ఆర్థిక సాధికారత, ఉపాధి అవకాశాల విస్తరణ, సంక్షేమ పథకాల సమర్థ అమలుకు శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని అధికారులు నొక్కిచెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించిన సమన్వయ సమావేశంలో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి (ఐఏఎస్) పాల్గొన్నారు.సమావేశంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల జీవనోపాధి మెరుగుదల, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల విస్తరణ, ఉపాధి కల్పనకు చేపట్టాల్సిన చర్యలపై సమగ్రంగా సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సమర్థవంతంగా చేరేలా చర్యలు చేపట్టాలని సూచించారు.రోస్టర్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయడం, ప్రభుత్వ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌లాగ్ ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయడం, నైపుణ్య శిక్షణ ద్వారా యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం, వివిధ శాఖల మధ్య సమన్వయంతో సమగ్ర అభివృద్ధిని సాధించే అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు.సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, ప్రజా కేంద్రీకృత పాలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, ఎస్సీ, ఎస్టీ వర్గాల ఆర్థికాభివృద్ధికి అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, సామాజికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, ఆర్థిక సాధికారత, సమాన అభివృద్ధి లక్ష్యాల సాధనకు ఎంఎంసీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.

## గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మించాలి




లోకల్ గైడ్ ఆగస్టు 4 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు నిరసన స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి, ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎస్ఎఫ్ఐ నేతలు డిమాండ్ ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కొడవండ్ల ఉదయ్, గార్ల మండల నాయకులు కార్తీక్ ఆకాశ్ హరీష్ పవన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వహించాలి :: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్




లోకల్ గైడ్ లిమహబూబాబాద్, ఆగస్ట్.04 వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ జిల్లాలోని మండల ప్రాథమిక వైద్యాధికారులతో గూగుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో గూడూరు, కోమట్ల గూడెం, కొత్తగూడ, తీగల వేణి, గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని, ప్రత్యేకమైన సీజనల్ వ్యాదులలో భాగంగా విష జ్వరాలు, అతిసారం, పాము, తేలు కాటు మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రత్యేకంగా డెంగ్యూ ,మలేరియా జ్వరముల వార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించవలసిందిగా సూచిస్తూ, జాతీయ ఆరోగ్య కేంద్రాల పథకాలపై సమీక్షించి, లక్ష్యాలు సాధించాలని సూచించినారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఏఎన్ఎంలు, ఆశలు అంగనవాడి సిబ్బంది సమన్వయంతో తల్లి పాల ప్రాముఖ్యత లో కాన్పు కాగానే బిడ్డకు తల్లిపాలు( ముర్రిపాలు) పట్టించవలసిందిగా, ఈ పాలు మొదటి టీకా వలె వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని, జ్వరాల నియంత్రణలో భాగంగా ఇంటింటి సర్వే ద్వారా ఉండకుండా డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తూ గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో పరిసరాల పరిశుభ్రత, దోమల పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్తలపై అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయవలసిందిగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శివకుమార్, డిప్యూటీ డెమో రాజ్ కుమార్, స్వామి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## ఆటో జేపీసీ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడుగా తాడూరి రమేష్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 05 (లోకల్ గైడ్ తెలంగాణ)సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఆటో జేఏసీ మండల స్థాయి సమావేశం జిల్లా కన్వీనర్ ఎనగందుల నాంపల్లి అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ఇన్చార్జి జేరుపోతుల కుమార్ గార్లు హాజరు కాగా అనంతరం ఆటో జేఏసీ మండల కమిటీ అధ్యక్షునిగా తాడూరు రమేష్ ను ఏకగ్రీవంగా అందరి సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఇచ్చే ఆదేశాల మేరకు మండలంలో ఉద్యమాన్ని ఉధృతంగా నడపాలని పిలుపునిచ్చారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ మేరకు ఆటో సంక్షేమ బోర్డు, 12 వేల రూపాయల హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఇంకా ఈ కార్యక్రమం లో 23 గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయడం జరిగింది.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## పదోన్నతి మరింత బాధ్యతను పెంచుతుంది ఎస్పీ వినీత్



నారాయణపేట ఆగస్టు 4: విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచి పదోన్నతి పొంది న పోలీసు సిబ్బంది ప్రజల కు మరింత అంకితభా వంతో సేవలు అందించా లని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సూచించారు.జిల్లా ఆర్మ్ద్ రిజర్వ్ విభా గంలో పదోన్నతి పొందిన ఎస్. రామచంద్రయ్య, ఎం. దశరథం హెడ్ కానిస్టేబుళ్లు మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్పీ పదోన్నతి పొందిన ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లకు స్వయంగా పట్టీలు (ర్యాంక్ బ్యాడ్జీలు) అలంకరించి అభినందనలు తెలిపారు. పదోన్నతి అనేది ఉద్యోగ జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని, అది కేవలం హోదా పెరగడమే కాకుండా మరింత బాధ్యత ను, కర్తవ్యనిష్ఠను కూడా పెంచుతుందని పేర్కొన్నా రు.ప్రజల విశ్వాసాన్ని నిల బెట్టే విధంగా నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ సంద ర్భంగా జిల్లా పోలీసు ఆర్ ఐ విజయ్ భాస్కర్, ఆర్మ్ద్ రిజర్వ్ పోలీసు సిబ్బంది పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లకు అభినంద నలు తెలియజేశారు.

## ఐక్యమత్య మే అభివృద్ధి కి నాంది
## మున్సిపల్ చైర్ పర్సన్: మోగుదాల పావని రమేష్ గౌడ్




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఆగస్టు 4 (లోకల్ గైడ్):ప్రజలు ఐక్యమత్యంగా ఉండడం ద్వారానే సంపూర్ణ అభివృద్ధి సాధ్యం అవుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. చౌటుప్పల పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన జ్యోతి ప్రజ్వలన ప్రజ్వలన చేసి ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు ఎలాంటి విభేదాలు లేకుండా ప్రజలంతా కలిసిమెలిసి ఉండడంతో కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు చేయి చేయి కలుపుదాం అభివృద్ధి సాధించుకుందాం అనే నినాదంతో ఏర్పడిన విద్యానగర్ కాలనీ ఈ ప్రాంతానికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు మున్సిపాలిటీకే ఆదర్శంగా నిలుస్తున్న విద్యానగర్ కాలనీలో నెలకొన్న సమస్యలన్నింటిని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ముత్యాల హన్మంత రెడ్డి, కౌన్సిలర్ పాక చిరంజీవి, కాలనీ గౌరవ అధ్యక్షుడు మండల్ సుభాష్ చంద్ర చారి, ప్రధాన కార్యదర్శి వనం రాజు, కోశాధికారి ముటుకుల్లోజు సదానంద చారి, ప్రతినిధులు ఢిల్లీ శంకర్ రెడ్డి ,చిరందాసు ధనుంజయ, ముటుకుల్లోజు ప్రభాకరాచారి ,బొడ్డు సంజీవరెడ్డి, సందగళ్ళ నాగరాజుగౌడ్, కొంపల్లి వెంకటరెడ్డి, నల్ల పర్వతాలు యాదవ్, దాసోజు సంపూర్ణ చారి, వీసం నరసింహారెడ్డి, కొయ్యడ వెంకన్న, దండెం సత్తిరెడ్డి, గుంటోజు జంగయ్య చారి, వీరమల్ల సూర్యనారాయణ, కొర్పురి గోపాల్ ,నల్లమల పూర్ణచంద్రరావు, బొబ్బిళ్ళ దనేష్ కుమార్, ఆందోజు నాగభూషణ చారి, ముటుకుల్లోజు అశోక్ కుమార్, సూరోజు సత్యనారాయణ, కర్నాటి శ్యాం ప్రసాద్, కొత్త వెంకటేశం, జిల్లా బిక్షం, పిల్లలమర్రి దామోదర్, బొంగు మహేష్ ,బైరు కృష్ణ, ఉడుగు అశోక్ కుమార్, కొలను ప్రమోద్, ఉయ్యాల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రత,నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం
## జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు సురక్షితమైన వాతావరణంతో పాటు నాణ్యమైన విద్య,మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్,జిల్లా విద్యాధికారి పి చంద్రయ్య అన్నారు.లక్షెట్టిపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలను తహసిల్దార్,మున్సిపల్ కమిషనర్,మండల విద్యాధికారి,మున్సిపల్ చైర్పర్సన్,సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,కళాశాల ప్రిన్సిపల్ లతో కలిసి మంగళవారం పరిశీలించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నీట మునిగిన ముల్కలగూడ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రాంగణంలో నిల్వ ఉన్న వర్షపు నీటిని పరిశీలించి,విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సమీప ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను తాత్కాలికంగా తరలించి వారి సంరక్షణల సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతు విద్యార్థుల చదువుకు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.విద్యార్థులను తరలించిన సమీప ప్రభుత్వ పాఠశాలను సందర్శించి తరగతి గదులు,విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు.ప్రతికూల పరిస్థితులలోనూ విద్యా బోధన నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని,విద్యార్థులలో ఎలాంటి ఆందోళన లేకుండా సానుకూల వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు.విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,అవసరమైన అన్ని సౌకర్యాలను వెంటనే అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి తరగతి గదులు,గ్రంథాలయం,త్రాగునీటి సౌకర్యం,పారిశుధ్యం,ఇతర మౌలిక వసతులను పరిశీలించారు.కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యా సదుపాయాలపై అధ్యాపకులతో సమీక్ష నిర్వహించారు.విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి,గ్రంథాలయ వినియోగం,క్రమబద్ధమైన బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ప్రభుత్వ విద్యాసంస్థలలో మెరుగైన విద్యా ప్రమాణాలు నెలకొనేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.అనంతరం దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో పర్యటించిన ప్రభుత్వ పథకాల అమలును పరిశీలించారు.మండల తహసీల్దార్‌తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి నిర్మాణాల పురోగతి,ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం,ఎదురవుతున్న సమస్యలపై లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.గ్రామంలోని పల్లె దవాఖానను సందర్శించి ఓపి నమోదు,ఔషధ నిల్వ రిజిస్టర్లు,తల్లి శిశు ఆరోగ్య సేవల రికార్డులు,టీకాల నమోదు వివరాలను పరిశీలించారు.దవాఖానలో మందుల లభ్యత,రోగులకు అందిస్తున్న వైద్య సేవలు,పారిశుధ్య నిర్వహణపై వైద్యాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యానికి తావులేకుండా విధులు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు.మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌ను సందర్శించి తరగతి గదులు,ప్రయోగశాలలు,గ్రంథాలయం,తాగునీటి సౌకర్యం,పారిశుద్ధ్యం,వంటశాల,భోజనశాల,ఇతర మౌలిక వసతులను పరిశీలించారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు.పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా పరిశుభ్రమైన,నాణ్యమైన భోజనం ప్రతిరోజు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఆగస్టు 10 జైల్ భరోను
## విజయవంతం చేయాలి: సీఐటీయూ నాయకుడు కే. నరేంద్ర

**కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆశా వర్కర్లు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపు**



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 4 : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న చేపట్టనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ సింగరేణి మండల కన్వీనర్ కే. నరేంద్ర పిలుపునిచ్చారు.కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండల అధ్యక్షురాలు వాంకుడోత్ కమల అధ్యక్షతన నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలే మార్గమని పేర్కొన్నారు.స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకమైన క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలు అమలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలు, రైతుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వ వైఖరి, కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ కల్పించకపోవడం, విద్యుత్ చట్టం ద్వారా రైతులపై అదనపు భారం మోపే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల స్థిర వేతనం, ఉద్యోగ భద్రత, పని భారం తగ్గింపు వంటి డిమాండ్ల సాధన కోసం జరిగే జైల్ భరో కార్యక్రమంలో ఆశా వర్కర్లు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా నాయకురాలు పద్మ, జంగా కళ్యాణి, ఈసం ఈశ్వరి, సరస్వతి, వై. పద్మ, ఆధర్ల దేవకరణ, మేదరి కుమారి, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రోజు వారి కూలీల కొరకు
## అడ్డా స్థలం కేటాయించాలి బి కే ఎస్



నారాయణపేట ఆగస్టు 4: నారాయణపేట జిల్లా కేంద్రంలో నారాయణపేటకు ఉపాధి కొరకు వచ్చే వ్యవ సాయ రైతు కూలీలు.మేస్త్రి కూలీలు వివిధ రకాల రోజు వారి కూలీలు,కార్మికులు ప్రతిరోజు నారాయణపేటకు ఉపాధి కొరకు వస్తుంటారు కానీ వారికి సరైన అడ్డా స్థలం లేక ఏ ప్రాంతంలో ఏ వార్డులో ఉపాధి కొరకు పనికి వెతుకుతు ఇబ్బందు లకు గురి అవుతున్నారని బి కే ఎస్ నాయకులు తెలిపారు వారందరి కొరకు పట్టణంలో అడ్డా స్థలం ప్రభుత్వం చూయించి నట్లయితే అందరి అవస రాల కొరకు అనుకూలంగా ఉంటుందన్నారు.రైతులు అక్కడ ఉపాధి కూలీలను మాట్లాడి తమ యొక్క పొలాలకు గాని వ్యాపారా లకు, మేస్త్రి పనికి గాని వివిధ ఫంక్షన్లలో ఉపాధి పనికొరకు ఒక అడ్డ అవస రం ఉన్నది అన్నారు.ఇది రైతులకు ప్రజలకు చాలా ఉపయోగపడుతుందనీ ఒకే స్థలం లో పని కొరకు వస్తే ఇక్కడ పని ఉపాధి కూలీలు దొరుకుతారని అక్కడనే వెతుకుతార న్నారు. పని అవసరం ఉన్నోళ్లు వెంటనే కూలి మాట్లాడుకుని తమ పనికి వెళ్ళిపోతరని, ఉపాధి కూలీల కొరకు ప్రభుత్వం కూడా సహకరించినట్లు అవుతుందనిఅన్నారు.ఈ మేరకు మంగళవారం నారాయణపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మార్కెట్ చైర్మన్ సదాశివ రెడ్డికి వినతి పత్రం సమర్పిం చారు.ఈవిషయాన్ని మున్సిపాలిటీ చైర్మన్ దృష్టిలో తీసుకొని వస్తు న్నామనీ అందరూ ఈ అడ్డా స్థలం కేటాయించే విషయంలో సహకరించాల నీ కోరారు.ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా. జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి. జిల్లా ఉపాధ్యక్షుడు క్యాతంపల్లి శరణమయ్య ప్ప జిల్లా సహకార దర్శి ప్రభు మిస్కిన్. నగర అధ్య క్షుడు ఆకులవెంకటప్ప పేరపళ్ళ మాజీ సర్పంచ్ శంకర్. మేస్త్రి సంఘం నాయకుడు బుర్ర బసప్ప. ఆనాసారం బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సర్పంచ్ ను అవమానించడం సరికాదు..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)నెన్నెల మండలం గొల్లపల్లి దళిత మహిళ సర్పంచ్ జాడి లక్ష్మి విషయంలో ప్రోటోకాల్ పాటించకుండా అవమానపరిచిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,స్థానిక కాంగ్రెస్ నాయకుడు హరీష్ గౌడ్ లు తమ నిరంకుశ పాలన పద్ధతులను మార్చుకోవాలనితెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం నాయకులు హెచ్చరించారు.గత శనివారం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా హాజరైన ఎమ్మెల్యేకు దళిత మహిళా సర్పంచ్ కనిపించలేదా అని వారు ప్రశ్నించారు.దళిత మహిళ సర్పంచ్ పట్ల వివక్ష చూపుతు ఓ మాజీ సర్పంచ్ తో సిసి రోడ్డు ప్రారంభోత్సవంలో కొబ్బరికాయ కొట్టించి దళిత మహిళ సర్పంచ్ ను అవమానించడం సిగ్గు చేటు అని అన్నారు.ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఇచ్చే మర్యాద అని వారు అన్నారు.ప్రజాక్షేత్రంలో ప్రజల ఓట్లు చూరుగొని గెలుపొందిన మహిళా సర్పంచ్ ను మరోసారి అవమాన పరిస్తే సహించేది లేదని హెచ్చరించారు.తమ నేతకాని కులస్తులను అవమానిస్తున్న ఎమ్మెల్యే,మండలంలో రౌడీలను పెంచి పోషిస్తు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నహరీష్ ల ఇండ్లు ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కలాలి నర్సయ్య,జాడి రామచందర్,రాష్ట్ర కార్యదర్శి గోమాస రాజం,మాజీ ఎంపీపీ గోమాస శ్రీనివాస్,నాయకులు చదువుల వెంకటరమణ,జాడి నారాయణ,బెద్దల మహేందర్,గొల్లపల్లి సర్పంచ్ జాడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల రేషన్ కోటాను సజావుగా పంపిణీ చేయాలి
## ఈ నెల 15లోపు ఈ-కేవైసీ పూర్తి చేయించాలి
## రేషన్ డీలర్ల సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగస్టు 04 : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థ (రేషన్ షాపుల) ద్వారా ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మూడు మాసాలకు సంబంధించిన రేషన్ కోటాను ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా అదనపు కలెక్టర్ భుజంగరావు తెలిపారు. చౌక ధరల దుకాణ డీలర్లు మూడు మసాల కోటాను దిగుమతి చేసుకుని వినియోగదారులకు సకాలంలో సన్న బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. నిజామాబాదు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఆయా మండలాల రేషన్ డీలర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భుజంగరావు మాట్లాడుతూ, ఈ నెల (ఆగస్టు) 31వ తేదీ లోపు రేషన్ పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. బియ్యం పంపిణీలో అవకతవకలు, అలసత్వానికి తావిస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వానాకాలం సీజన్‌లో సంభవించే వర్షాలు, వరదలు, నిల్వ సమస్యలు తదితర ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. డీలర్లు సమయపాలన పాటిస్తూ, నిర్ణీత గడువు లోపు పంపిణీని పూర్తి చేయాలని, స్టాక్ బోర్డు తప్పక ప్రదర్శించాలని, బియ్యం తూకంలో తేడా ఉండకూడదని సూచించారు. వినియోగదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, అనుచితంగా ప్రవర్తించే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. స్టాక్ నిల్వలు, వాటి వివరాలతో కూడిన రికార్డులను పక్కాగా నిర్వహించాలని సూచించారు. రేషన్ దుకాణాలకు సకాలంలో బియ్యం నిల్వలు చేరుకునేలా, కార్డు హోల్డర్లకు వారి కోటా మేరకు ఏకకాలంలో మూడు నెలల పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ షాపులకు సరుకులు సక్రమంగా తరలించేలా, బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ-పాస్ యంత్రాలలో ఎక్కడైనా సాంకేతిక సమస్యలు ఏర్పడితే వెంటనే పరిష్కరించేలా చూడాలన్నారు. కాగా, రేషన్ కోటా కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ-కేవైసీ చేసుకునేలా రేషన్ డీలర్లు చొరవ చూపాలని అదనపు కలెక్టర్ భుజంగరావు సూచించారు. జూలై 31 నాటితో పూర్తయిన గడువును ప్రభుత్వం ఆగస్టు 31 వరకు పొడిగించిందని అన్నారు. ఈ వెసులుబాటును వినియోగించుకుని రేషన్ పొందుతున్న ప్రతి ఒక్కరూ వ- ఖ్జ చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. గడువు లోపు ఈ-కేవైసీ చేయించుకోకపోతే రేషన్ కోటా నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రేషన్ కార్డు కలిగిన కుటుంబాల్లోని ప్రతి సభ్యుడు ఆగస్టు 15వ తేదీ లోపే తప్పక ఈ-కేవైసీ చేసుకునేలా, తద్వారా అర్హులైన వారు రేషన్ కోటా కోల్పోకుండా రేషన్ డీలర్లు ప్రత్యేక చొరవ చూపాలని అదనపు కలెక్టర్ హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఏ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, డీ.టీ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్,రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్,పెద్దపెల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ లపై ఆధారాలు లేని అనుచిత వ్యాఖ్యలు చేసిన బడికల శ్రావణ్ ఖబర్దార్ అని బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.ఆదారాలు లేని అర్థరహిత అనుచిత వ్యాఖ్యలు చేసిన బడికల శ్రావణ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని,రాజకీయంగా ఎదగాలంటే ప్రజల మెప్పు పొందాలి కానీ బాధ్యత గల ప్రజా ప్రతినిధులపై అడ్డగోలుగా మాట్లాడితే బెల్లంపల్లి ప్రజలు గ్రహించి పాతరేస్తారనే విషయాన్ని మర్చిపోకు అని హితవు పలికారు.బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.గత పదేళ్ల కాలంలో మీరు చెయ్యని అభివృద్ధి నేడు బెల్లంపల్లి ఎమ్మెల్యే చేస్తున్నారని,అభివృద్ధి చేస్తే తమ ఎమ్మెల్యేకు మంచి పేరు వస్తుందనే అక్కసుతో లేనిపోని అర్థరహిత మాటలతో ఎమ్మెల్యేపై బురద చల్లాలని చూస్తున్న మీకు గత అసెంబ్లీ ఎలక్షన్లలో ప్రజలు మిమ్మల్ని ఇంటికే పరిమితం ఎందుకు చేసారో ఇంకా అర్థం కావడం లేదా అని అన్నారు.అధికారం ఉన్నప్పుడు అభివృద్ధిపై కన్నెత్తి చూడకుండా అడ్డగోలుగో కబ్జాలు రౌడీయిజం చేస్తు దౌర్జన్యాలకు పాల్పడుతు రౌడిల్లా పాలించిన మీకు తమ నాయకుల పట్ల మాట్లాడే నైతిక హక్కు లేదు అన్నారు.ప్రజల పక్షాన బాధ్యత ఉండాల్సిన మీరు ప్రతిపక్షంలోను ఎలా ఉండాలనే ఇంగిత జ్ఞానం కూడా లేదని అన్నారు.బెల్లంపల్లి ప్రజలు గౌరవించి భారత రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన హక్కు ఓటు ద్వారా బెల్లంపల్లి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దౌర్జన్యంగా బెదిరించడం,సవాలు విసరడం ఊర్లలో నుండి తరిమి కొడదాం అనడం మీ రౌడీయిజానికి నిదర్శనం అని,ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఇలా ప్రవర్తించారంటే గత అధికార పక్షంలో మీరు ఎన్ని దౌర్జన్యాలు,గుండాయిజం,రౌడీయిజం చేశారో ప్రజలు గ్రహించే మీకు అధికారం లేకుండా చేసి మూలకు పడేశారనే విషయం గుర్తుంచుకోవాలి అని అన్నారు.ఈ సమావేశంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి ఆపరేటర్లు, తమను తొలగించి పొట్ట కొట్టొద్దు...

గత 8 సంవత్సరాలుగా సేవలు చేస్తున్నాం

భూభారతి ఆపరేటర్లు ఇంచార్జ్ కలెక్టర్ కు వినతి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,తాము గత ఎనిమిది సంవత్సరాలుగా సమయానికి జీతం వచ్చినా రాకున్నా పని చేస్తున్నామని తమను తొలగించి తమ పొట్ట కొట్టొద్దని భూభారతి ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హనుమకొండ కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లావ్యాప్తంగా పనిచేస్తున్న భూభారతి ఆపరేటర్లు ఉమ్మడిగా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవికి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయాలలో సేవలందిస్తున్న ఆనాటి ధరణి, నేటి భూభారతి ఆపరేటర్లు జిల్లాలో 13 మంది పనిచేస్తుండగా దానిలో నుండి 7గురుని మాత్రమే రెగ్యులర్ చేసి మిగతా వారిని తొలగించాలని చూస్తున్నారని ఆ ప్రయత్నాన్ని మానుకొని తమ అందర్నీ కొనసాగించాలని వారు కోరారు. 15 నెలల నుండి జీతాలు ఇవ్వకున్నా సర్దుకొని పనిచేస్తున్నామని అలాంటి తమను తొలగించి తమకు అన్యాయం చేయొద్దని వారు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సాయిరాం, నాగరాజు, సాగరిక, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో
## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి ఆగస్టు 4 లోకల్ గైడ్‌జిల్లాలో కొనసాగుతున్న భారీ వర్షాల పరిస్థితుల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని వర్షాల పరిస్థితి, చెరువులు, వాగులు, రహదారులు, వంతెనలు, పాత భవనాలు, లోతట్టు ప్రాంతాల పరిస్థితిని సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చెరువులు, వాగులు, కాలువలు, నీటి ప్రవాహాల వద్దకు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లరాదని సూచించారు. ముఖ్యంగా యువత, పిల్లలు సెల్ఫీలు తీసుకోవడం, ఈత కొట్టడం లేదా ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిని దాటేందుకు ప్రయత్నించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అప్రమత్తంగా ఉంచి, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా పర్యవేక్షించాలని కోరారు.భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న లింగంపేట మండలం లింగంపల్లి గ్రామ సమీపంలోని కేకేవై రహదారిపై కిలోమీటర్ 121/2-4 వద్ద చేపట్టిన పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడంతో ఆ మార్గంలో రాకపోకల పునరుద్ధరించబడినట్లు పేర్కొన్నారు.జిల్లాలోని చెరువుల కట్టలు, వంతెనలు, కల్వర్టులు, రహదారులు, పాత భవనాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా ప్రమాదకర పరిస్థితులు తలెత్తిన వెంటనే రక్షణ చర్యలు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నిండి పొంగిపొర్లుతున్నందున, చెరువు పరివాహక ప్రాంతాలతో పాటు జీఆర్ కాలనీ ప్రజలు మరియు సమీప వార్డుల నివాసితులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అవసరం లేకుండా చెరువు పరిసర ప్రాంతాలకు వెళ్లవద్దని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.జిల్లాలో వర్షాల కారణంగా జరిగిన నష్టాలను కూడా సమీక్షించారు. ఇప్పటివరకు మొత్తం 171 గృహాలు దెబ్బతినగా, వాటిలో 167 గృహాలు పాక్షికంగా, 4 గృహాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అదేవిధంగా 4 చెరువులు దెబ్బతినగా, 32 రహదారులు వివిధ ప్రాంతాల్లో దెబ్బతిన్నట్లు అధికారులు నివేదించారు. నష్టపరిహార అంచనా, పునరుద్ధరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, డిప్యూటీ శిక్షణ కలెక్టర్ రవితేజ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, ఆర్ అండ్ బి ఈఈ రమేష్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కొత్తూరు సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి




కొత్తూర్ ఆగస్టు 04 ( లోకల్ గైడ్) రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు నూతన సీఐ నాగార్జున రెడ్డిని మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి కలిసి బహుమతి అందజేసే శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..గ్రామ ములో అందరు కలిసిమెలిసి ఉండాలని,శాంతిభద్రతలకు అందరు సహకరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదు,ఆన్లైన్ సైబర్ మోసగాళ్ల వలలో పడకూడదని ఎవ్వరైనా అనుమాస్పదంగా ఊర్లలోకి వస్తే మాకు సమాచారం ఇవ్వాలని సీఐ నాగార్జున రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పవిత్ర జయేందర్ రెడ్డి,స్వాతి రాజేష్,రవీందర్ రెడ్డి,పాపి రెడ్డి,దామోదర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,అరుణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఐసెట్ కౌన్సిలింగ్-ప్రారంభంలి.
## కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు(లోకల్ గైడ్ న్యూస్)లి:హనుమకొండ సుబేదారిలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఐసెట్--2026 సర్టిఫికెట్ వెరిఫికేషన్ కౌన్సిలింగ్ ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలి విడతకు హాజరైన విద్యార్థికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయినట్లు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ, ఐసెట్--2026 సర్టిఫికెట్ వెరిఫికేషన్ కౌన్సిలింగ్ ఈ నెల 5వ తేదీ వరకు కళాశాలలో నిర్వహించబడుతుందని తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం విద్యార్థులు తమకు కేటాయించిన తేదీల్లో అవసరమైన అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలు, సంబంధిత పత్రాలతో సమయానికి హాజరై వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కళాశాలలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అంజన్ రావు, డాక్టర్ మౌనిక, డాక్టర్ సద్గుణ, కౌన్సిలింగ్ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: అలకమల్ల రాంరెడ్డి


# బయ్యారం నూతన చైర్మన్‌గా బండారి మల్లయ్య నియామకం..



లోకల్ గైడ్ ఆగస్టు 4 బయ్యారం మహబూబాబాద్ జిల్లా సహకార అధికారి (ఇజా) ఉత్తర్వుల మేరకు సహకార శాఖ అధికారుల పర్యవేక్షణలో బయ్యారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) నూతన చైర్మన్‌గా బండారి మల్లయ్య బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బండారి మల్లయ్య మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి చైర్మన్ బాధ్యతలు ఇచ్చిన జిల్లా సహకార అధికారులకు, రైతులు మరియు పాలకవర్గ సభ్యులు, కృతజ్ఞతలు తెలిపారు. సహకార సంఘాన్ని పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎరువులు, రుణాలు, వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, సహకార సంఘ నిబంధనలను పరిరక్షిస్తూ చట్టబద్ధమైన నిర్ణయం తీసుకున్న జిల్లా కలెక్టర్ , సహకార శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. చివరకు న్యాయం గెలిచిందని, రైతుల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యంగా సంఘం ముందుకు సాగుతుందని వారు పేర్కొన్నారు. నూతన చైర్మన్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కార్యకర్తలు మిఠాయిలు పంచుకుని, పూలమాలలతో, శాల్వులతో బండారి మల్లయ్య ఘనంగా సన్మానిస్తూ సంబరాలు నిర్వహించారు..

# గిరిజనులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి: ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు



అదిలాబాద్ జిల్లా ఉట్నూరు లోకల్ గైడ్ ఆగస్టు 4:గిరిజనులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందేలా అన్ని స్థాయిల్లో అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ), ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు, ఐ.ఏ.ఎస్. సూచించారు.మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ వైద్య విజ్ఞాన సంస్థ (రిమ్స్) ఆసుపత్రిని ప్రాజెక్టు అధికారి సందర్శించి, గిరిజనులకు అందుతున్న వైద్య సేవలను సమీక్షించారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించి చికిత్స పొందుతున్న గిరిజన రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా గిరిజన రోగుల వివరాలను నమోదు చేస్తున్న వార్డుల రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. రోగుల నమోదు, చికిత్స వివరాలు, వైద్య సేవల పురోగతి, మందుల పంపిణీ తదితర అంశాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని వైద్య అధికారులను ఆదేశించారు. ప్రతి గిరిజన రోగికి అవసరమైన వైద్య సేవలు ఎలాంటి ఆలస్యం లేకుండా అందించడంతో పాటు, మానవీయ దృక్పథంతో సేవలు అందించాలని సూచించారు.ఆసుపత్రిలో పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యం, మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, రోగులకు అందిస్తున్న సేవల నాణ్యత తదితర అంశాలను కూడా పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.అనంతరం ఆదిలాబాద్ కేంద్రంలోని గిరిజన సహకార సంస్థ (జీసీసీ) గోదాములను ప్రాజెక్టు అధికారి సందర్శించారు. గోదాముల్లో నిల్వ ఉన్న అటవీ ఉత్పత్తులు, ఇతర వస్తువుల నిల్వ విధానం, స్టాక్ రిజిస్టర్లు, భద్రతా చర్యలు, నిర్వహణ పద్ధతులను క్షుణ్ణంగా పరిశీలించారు. నిల్వల వివరాలను పారదర్శకంగా నిర్వహిస్తూ ప్రభుత్వ ఆస్తుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గిరిజన సంక్షేమానికి సంబంధించిన ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ఫలాలు ప్రతి గిరిజన కుటుంబానికి చేరేలా కృషి చేయాలని ప్రాజెక్టు అధికారి శ్రీ మంద మకరందు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ అదనపు జిల్లా వైద్య కుడిమేత మనోహర్ మరియు ఆరోగ్య అధికారి (అడిషనల్ డీఎంహెచ్‌వో), రిమ్స్ వైద్యులు, గిరిజన సహకార సంస్థ అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .ాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దామనిజిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.మంగళవారం నల్గొండ లోని ఎన్ జి ప్రభుత్వ కళాశాలలో సంక్షేమ,పోలీస్,ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, కళాశాల ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన " 10 కోట్ల మాదక ద్రవ్య రహిత ప్రతిజ్ఞ "మెగా ప్రచార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రస్తుతం యువత సామాజిక మాధ్యమాలు, డిజిటల్ , డ్రగ్స్ ,మద్యం,సిగరెట్ వంటి వ్యసనాలకు బానిసలు కావడం వల్ల వీటి వినియోగం పెరిగిందని కలెక్టర్ అన్నారు.ఒకప్పుడు డబ్బున్న వారికి మాత్రమే అందుబాటులో ఉండే డ్రగ్స్ ఇప్పుడు అందరికి అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. దీనికి వ్యవస్థతో పాటు, ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాల్సి ఉందన్నారు.యువతరం అనేక కారణాల వల్ల మాదక ద్రవ్యాల భారిన పడుతున్నారని, దాని వల్ల వారి కెరీర్ నాశనం అవుతుందని తెలుసుకోవాలన్నారు.డ్రగ్స్ తీసుకోకుండా నిగ్రహం పాటించాలని, ఒక్కసారి డ్రగ్స్ కు అలవాటు పడితే వ్యక్తిగతంగా, కుటుంబం, సమాజం ప్రభావితమవుతాయని అన్నారు. ఒక దశలో ఏకాకితనం ఆవహిస్తునదని అన్నారు. ఒక వేళ ఎవరైనా మాదక ద్రవ్యాల భారిన పడితే ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ చుట్టు పక్కల ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నా, డ్రగ్స్ తీసుకొమ్మని బలవంతపెట్టినా, అమ్మినా 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. ఇప్పటికే నల్గొండ జిల్లాలో 97 డ్రగ్స్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. 2047 స్వాతంత్ర్య భారత శతాబ్ది ఉత్సవాల నాటికి మన దేశం ప్రపంచంలోనే మూడవ ఆర్థిక శక్తిగా ఎదగాలంటే ముందు డ్రగ్స్ తీసుకోవడం లాంటి అలవాట్లను యువత పక్కకు పెట్టాలని అన్నారు.ఇప్పటి జెన్ జి తరం డ్రగ్స్ ఫ్రీ తరంగా ఉండాలని ఆకాంక్షించారు.గత మే లో జరిగిన " ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" లో భాగంగా మాదక ద్రవ్యాల వినియోగశీ వల్ల కలిగే నష్టాల పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఇలాంటి సామాజిక కార్యక్రమాన్ని చేపట్టి దాన్ని ముందుకు తీసుకుపోవడం అభినందనీయమని ,అలాగే ఎన్ జికళాశాల ఎన్ ఎస్ ఎస్ ,ఎన్ సి సి విభాగాలను ఆయన అభినందించారు.అనంతరం మాదక ద్రవ్యాల నిరోధక పోస్టర్ ను ఆవిష్కరించారు.అదనపు పోలీస్ సూపరింటీండెంట్ రమేష్ విద్యార్థులచే "మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ" చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్, బ్రహ్మకుమారి రాజయోగి ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డిప్యూటీ డిఎంహెచ్ ఓ నగేష్, జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ ఆర్. మదన్ మోహన్, శ్రీధర్, ప్రజాపిత బ్రహ్మకుమారీస్ కుమారి మోనిక, ఎన్ సి సి ఆఫీసర్ లెఫ్టినెంట్ సిహెచ్ సుధాకర్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్లు, వెంకట్ రెడ్డి, అనిల్ కుమార్,తదితరులు ఉన్నారు.

# గోండు రాజుల చారిత్రాత్మక కట్టడాలను టూరిజం హబ్ గా మార్చాలి ఐటీడీఏ పీవో మకరంద



అదిలాబాద్ జిల్లా పుట్నూర్ లోకల్ గైడ్ ఆగస్టు 4గోండు రాజుల చారిత్రాత్మక కోటను ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేస్తాంగిరిజనుల నాగరికతను ప్రపంచానికి చాటేలా కోటను తీర్చిదిద్దుతాం -- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందుఉదయం ఉట్నూర్ మండల కేంద్రంలోని చారిత్రాత్మక గోండు రాజుల కోటను సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ప్రాజెక్టు అధికారి మంద మకరందు ఐ.ఏ.ఎస్. సందర్శించి పర్యాటక అభివృద్ధి అవకాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కోట పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి, గోండు రాజుల చరిత్ర, గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ ప్రాంతాన్ని ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడతామని తెలిపారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, గోండు రాజుల కోట గిరిజనుల గొప్ప చరిత్రకు, వారి వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. గిరిజనుల నాగరికత, సంస్కృతి, వారసత్వాన్ని దేశ విదేశాల ప్రజలకు పరిచయం చేసే విధంగా కోటను తీర్చిదిద్దడం లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. ప్రకృతి అందాలు, చారిత్రక ప్రాధాన్యత, గిరిజన సంప్రదాయాల సమ్మేళనంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని వివరించారు.కోట పరిసరాల్లో పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, నడక మార్గాలు, దిశా సూచిక బోర్డులు, విశ్రాంతి కేంద్రాలు, వీక్షణ స్థలాలు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే గోండు రాజుల చరిత్రను వివరించే సమాచార కేంద్రం, గిరిజన సంస్కృతి, కళలు, సంప్రదాయాలను ప్రతిబింబించే ప్రదర్శన కేంద్రాలను ఏర్పాటు చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు.పర్యాటక రంగ అభివృద్ధితో స్థానిక గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, గిరిజన కళాకారులు, హస్తకళాకారులు తమ ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం కల్పించడంతో పాటు స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. గిరిజన వారసత్వాన్ని పరిరక్షిస్తూ ఆధునిక పర్యాటక సదుపాయాలను సమన్వయం చేయడం ద్వారా ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.అధికారులు, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గోండు రాజుల కోట అభివృద్ధికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. గిరిజనుల చారిత్రక వారసత్వాన్ని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ దిశగా ఐటీడీఏ అన్ని విధాలుగా కృషి చేస్తుందని ప్రాజెక్టు అధికారి మంద మకరందు స్పష్టం చేశారు.

# జోగులాంబ గద్వాల్ జూరాల ప్రాజెక్టు అప్డేట్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద 30 గేట్లు ఎత్తిన అధికారు లు



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ ఆగస్టు 04ఇన్ ఫ్లో.. 2,00,946 క్యూసెక్కులు అవుట్ ఫ్లో.. 2,34,398 క్యూసెక్కులు 30 గేట్లు ఎత్తి దిగున శ్రీశైలానికి నీటి విడుదల ప్రస్తుత నీటి నిల్వ 8.106 టీఎంసీలు పూర్తిస్థాయి ప్రాజెక్టు నీటి నిల్వ 9.657 టీఎంసీలుకొనసాగుతున్న విద్యుత్ ఉత్పాదన

# అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడి చికిత్స కు జిల్లా కలెక్టర్ రాజర్షిషా లక్ష రూపాయల ఆర్థిక సహాయం



అదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 4:భీంపూర్ మండలం నిపాని గ్రామానికి చెందిన నారాయణ - గంగమ్మ దంపతుల చిన్న కుమారుడు రాకేష్ గత కొన్ని రోజులుగా 'అక్యూట్ ప్యాంక్రియాటైటిస్' అనే తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. వైద్య చికిత్స నిమిత్తం సదరు కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది.ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం ఆవరణలో రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయల) ఆర్థిక సహాయ చెక్కును నేరుగా బాధితుడి చికిత్స కొరకు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో లభించిన ఈ ఆర్థిక సాయం తమ కుటుంబానికి ఎంతో భరోసానిచ్చిందనీ, సమయానికి స్పందించి మానవత్వంతో అండగా నిలిచిన కలెక్టర్ కు నిపాని గ్రామ ప్రజలు, బాధితుడి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# సీబీఎస్ఈ క్లస్టర్ బ్యాడ్మింటన్‌లో స్వర్ణం... జాతీయ స్థాయికి ఆదికా కృషికా రెడ్డి ఎంపిక




కుత్బుల్లాపూర్ ఆగస్టు 04 (లోకల్ గైడ్ ప్రతినిధి)జూలై 31 నుంచి ఆగస్టు 3 వరకు నిర్వహించిన సీబీఎస్ఈ క్లస్టర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో మౌంట్ లిటెరా జీ స్కూల్ తరఫున పోటీపడిన ఆదికా కృషికా రెడ్డి అండర్-14 బాలికల జట్టు విభాగంలో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుని, సెప్టెంబర్ 29 నుంచి ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో జరగనున్న సీబీఎస్ఈ జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించింది.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 150కు పైగా పాఠశాలలు పాల్గొన్న ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో మౌంట్ లిటెరా జీ స్కూల్ జట్టు క్వార్టర్ ఫైనల్లో గాడియం స్కూల్‌ను, సెమీఫైనల్లో డీపీఎస్ స్కూల్‌ను, ఫైనల్లో సూర్య ది గ్లోబల్ స్కూల్ జట్టును వరుసగా ఓడించి స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది.గత మూడు సంవత్సరాలుగా మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ఆదికా కృషికా రెడ్డి ప్రతిరోజూ దాదాపు ఎనిమిది గంటల పాటు కఠోర సాధన చేస్తూ ఈ విజయాన్ని అందుకుంది. ఆమె అంకితభావం, క్రమశిక్షణ, పట్టుదల ఈ విజయానికి బలమైన పునాది అయ్యాయి.పోటీల మొత్తం వ్యవధిలో కోచ్ ప్రకాశ్ క్రీడాకారిణితో పాటు ఉండి ప్రతి మ్యాచ్‌లో సాంకేతిక సూచనలు, వ్యూహాత్మక మార్గదర్శకత్వం, మానసిక ధైర్యాన్ని అందిస్తూ విజయానికి కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ వ్యవస్థాపకులు, చైర్మన్ మరియు హెడ్ కోచ్ వేణు ముప్పాల మాట్లాడుతూ, "ఆదికా కృషికా రెడ్డి ఈ విజయాన్ని ఒక్కరోజులో సాధించలేదు. గత మూడు సంవత్సరాలుగా నిరంతర కృషి, క్రమశిక్షణ, రోజుకు దాదాపు ఎనిమిది గంటల సాధనతో ఈ స్థాయికి చేరుకుంది. తమ కుమార్తె భవిష్యత్తును మా చేతుల్లో పెట్టి, మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీపై సంపూర్ణ విశ్వాసం ఉంచి రాష్ట్రం, దేశంలో ఎక్కడ పోటీలు జరిగినా పంపిస్తూ ప్రోత్సహిస్తున్న ఆదికా కృషికా రెడ్డి తల్లిదండ్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు. మ్యాచ్ పాయింట్ అనేది కేవలం ఒక బ్యాడ్మింటన్ అకాడమీ మాత్రమే కాదు మ్యాచ్ పాయింట్ ఏ బ్రాండ్ ఫర్ సక్సెస్' అనే విషయాన్ని ఈ విజయం మరోసారి నిరూపించింది," అని అన్నారు.ఈ సందర్భంగా ఆదికా కృషికా రెడ్డికి, ఆమె తల్లిదండ్రులకు, మౌంట్ లిటెరా జీ స్కూల్ యాజమాన్యానికి, కోచ్ ప్రకాష్‌కు మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ యాజమాన్యం అభినందనలు తెలియజేస్తూ, రానున్న సీబీఎస్ఈ జాతీయ స్థాయి పోటీల్లో కూడా స్వర్ణ విజయాన్ని సాధించి రాష్ట్రానికి, అకాడమీకి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించింది

# బ్లాక్ మనీ' రసాయన మాయాజాలం! రూ 13 లక్షలు బురిడీ కొట్టించిన కిలాడీ అరెస్ట్!

**కట్ చేసిన ఇరవై వేల నల్ల కాగితాలు, రసాయనాల సీసాలు స్వాధీనం**

**పాత నేరస్థుడిని కటకటాల్లోకి నెట్టిన అశ్వారావుపేట పోలీసులు**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ సతీష్ కుమార్ పిలుపు**




లోకల్ గైడ్ : ?అశ్వారావుపేటనల్ల కాగితాలను ప్రత్యేక రసాయన ద్రావణంలో ముంచితే అసలైన రూ.500 నోట్లుగా మారిపోతాయంటూ అమాయకులకు ఆశచూపి లక్షలాది రూపాయలు కాజేస్తున్న ఓ కేటుగాడిని అశ్వారావుపేట పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎస్పీ సతీష్ కుమార్, సీఐ నాగరాజు రెడ్డి, ఎస్ఐ యాయాతిరాజు, రెండవ ఎస్ఐ మరియు సిబ్బందితో కలిసి వివరాలు వెల్లడించారు.మాయమాటలతో రూ.13 లక్షలు స్వాహాపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పత్తిపాటి ప్రేమ్ చందు అనే నిందితుడు బ్లాక్ మనీ దందా పేరుతో అమాయకులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నాడు. ఇందులో భాగంగా అశ్వారావుపేటకు చెందిన మధుబాబు అనే వ్యక్తికి మాయమాటలు చెప్పి నమ్మించాడు. బ్లాక్ పేపర్లను ప్రత్యేక రసాయన ద్రావణంలో ముంచితే అవి రూ.500 నోట్లుగా మారతాయని నమ్మించి మొదట రూ.11 లక్షలు కాజేశాడు. ఆ తర్వాత ఆ పేపర్లను నోట్లుగా మార్చేందుకు మరిన్ని కెమికల్స్ కొనుగోలు చేయాలని చెప్పి మరో రూ.2 లక్షలు వసూలు చేశాడు. ఇలా మొత్తం రూ.13 లక్షలు దండుకుని బాధితుడిని మోసం చేశాడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు.భారీగా రసాయనాలు, నల్ల కాగితాలు సీజ్‌నిందితుడి వద్ద నుండి మోసానికి ఉపయోగించిన పలు వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు:రూ.500 నోట్ల సైజులో కట్ చేసిన 20 వేల నల్ల కాగితాలు (20 కట్టలు) ?నల్ల కాగితాలను నోట్లుగా మారుస్తామని నమ్మించడానికి ఉపయోగించిన 2 రసాయన ద్రావణాల సీసాలు స్వాధీనం చేసుకున్నారు.పాత నేరస్థుడే ప్రేమ్ చందువిచారణలో నిందితుడు ప్రేమ్ చందు పాత నేరస్థుడని తేలింది. గతంలో కూడా హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాలైన బాచుపల్లి, రామచంద్రాపురం, కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో నకిలీ కరెన్సీ, మోటార్ సైకిళ్ల దొంగతనాలు మరియు ఇతర నేరాలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చినట్లు డీఎస్పీ వెల్లడించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డీఎస్పీ సతీష్ కుమార్ఈ సందర్భంగా డీఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని, బ్లాక్ మనీని తెల్లధనంగా మారుస్తామని చెప్పే మోసగాళ్ల మాటలను నమ్మి ప్రజలు నష్టపోవద్దని హెచ్చరించారు. సమాజంలో ఇటువంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా నకిలీ నోట్ల దందాలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు గానీ, పోలీసు డయల్ 100కు గానీ సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ?ఈ సమావేశంలో సీఐ నాగరాజు రెడ్డి, ఎస్ఐ యాయాతిరాజు, రెండవ ఎస్ఐ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ కమిషనరేట్ పరిధిలో సురక్ష కా తిరంగా సైబర్ క్రైమ్ అవగాహనా కార్యక్రమం




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు04(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ డీజీపీ, సూచనల మేరకు, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిఎస్‌బి) డైరెక్టర్ ఆదేశానుసారం, వరంగల్ పోలీస్ కమిషనర్, డీఎస్పీ, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, వరంగల్ ఆధ్వర్యంలో, 05-08-2026 నుండి నాలుగు వారాలపాటు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో "సురక్ష కా తిరంగా" సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి అన్నారు.ఈ కార్యక్రమాలలో భాగంగా క్రింది అంశాలపై విస్తృత అవగాహన కల్పించబడుతుంది అని తెలిపారు:సైబర్ ప్రతిజ్ఞ ప్రజా అవగాహన సమావేశాలుపోస్టర్ల విడుదల,డిజిటల్ క్రియేటివిటీ కార్యక్రమాలుఅవగాహన ర్యాలీలుమీడియా బ్రీఫింగ్‌సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారంకార్యక్రమాల వారాల వారీ ప్రణాళిక:మొదటి వారం: పాఠశాలలు, కళాశాలలు, యువతకు.రెండవ వారం: ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వ్యాపారులు, బ్యాంకింగ్ రంగ ఉద్యోగులు, వైద్యులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు.మూడవ వారం: పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు , మహిళా సంఘాలు, వయోవృద్ధులకు.నాల్గవ వారం: భారీ ప్రజా సమూహాలు (బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, మాల్స్) లక్ష్యంగా ర్యాలీలు, బైక్ ర్యాలీలు, ఫ్లాష్ మాబ్స్, షార్ట్ ఫిల్మ్ ప్రదర్శనలు నిర్వహించబడతాయి.మొదటి రోజు నిర్వహించనున్న కార్యక్రమాల వివరాలు:సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధి: కాళోజీ కళాక్షేత్రం, హనుమకొండ కలెక్టర్ కార్యాలయం.హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధి: ప్రభుత్వ జూనియర్ కళాశాల.మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధి: కాకతీయ మెడికల్ కళాశాల.కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధి: కాకతీయ యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల.మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధి: శంభునిపేట చౌరస్తా.ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధి: సీకేఎం కళాశాల.ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధి: మహాత్మా గాంధీ జ్యోతిబా ఫూలే స్కూల్ ఉ కళాశాల.జనగాం పోలీస్ స్టేషన్ పరిధి: జనగాం కలెక్టర్ కార్యాలయం.దేవరుప్పుల పోలీస్ స్టేషన్ పరిధి: దేవరుప్పుల చౌరస్తా.తరిగొప్పుల పోలీస్ స్టేషన్ పరిధి: జెడ్పీహెచ్ఎస్ (గ్రామ) పాఠశాల, తరిగొప్పుల.జఫర్‌గఢ్ పోలీస్ స్టేషన్ పరిధి: సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ స్కూల్. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న "సురక్ష కా తిరంగా" కార్యక్రమంలో భాగంగా, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికీ దశలవారీగా నాలుగు వారాలపాటు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించే కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడనున్నాయి. ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ విజ్ఞప్తి చేస్తోందని అన్నారు.

# నిక్షయ్ శివిర్ ఫేస్ -2 లో భాగంగా14 సంవత్సరం పై బడిన అందరికి చెస్ట్ ఎక్స్రే తీపించుకోవాల్సింది



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 0 5 (లోకల్ గైడ్ తెలంగాణ)ధూళికట్ట గ్రామం లో నిక్షయ్ శివిర్ ఫేస్ -2 లో భాగంగా 14 సంవత్సరం పై బడిన అందరికి చెస్ట్ ఎక్స్రే తీపించుకోవాల్సింది గా సూచించి గ్రామ పంచాయతీ ఆఫీస్ లో ఏర్పాటు చేయడం జరిగింది.ఎలిగేడ్ మండల వైద్యాధికారి డీర్. నిస్సి క్రిస్టినా ఆధ్వర్యంలో ధూళికట్ట గ్రామం లో 110 మెంబెర్స్ కి చెస్ట్ ఎక్స్రే పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మారం కొమురయ్య వార్డు సభ్యులు చెస్ట్ ఎక్స్రే తీపించుకోవడం జరిగింది. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలుఉపయోగించుకోవాలని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారం కొమురయ్య, వార్డ్ మెంబెర్స్, పంచాయతీ సెక్రటరీ సురేష్, జ్యోతి,గ్రామ పంచాయతీ సిబ్బంది , హెల్త్ స్టాఫ్ సూపెర్వైజర్ లక్ష్మణ్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఖాజా, పల్లె ధవాఖాన మ్మెలప్పొ డిర్. సింధూర, అనుమా లత, ఆశ వర్కర్ స్వప్న,శారద పాల్గొన్నారు.

# తన చిత్రలేఖన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటం చిత్రీకరణ.

**కేతపల్లి కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఖమ్మంపాటి శ్రీనివాస్ యాదవ్.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. కేతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ తన చిత్రలేఖన ప్రతిభతో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటాన్ని రూపొందించారు.ఈ చిత్రపటాన్ని మంగళవారం ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారు. చిత్రపటాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వేముల వీరేశం శ్రీనివాస్ యాదవ్ కళాత్మక నైపుణ్యాన్ని అభినందించారు. తనపై అభిమానాన్ని కళారూపంలో వ్యక్తపరచడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొని శ్రీనివాస్ యాదవ్ ని అభినందించారు.

# అభివృద్ధి పేరిట ఆయకట్టుకు ఉరి! రూ.5 కోట్లతో సుందరీకరణ-నీళ్లు లేక పసరు ఎండిపోతున్న పంటలు

**ప్రజాధనం వృథా, అధికారుల నిర్లక్ష్యంపై ఉగ్రరూపం దాల్చిన రైతాంగం**

**చెరువు కట్టను జేసీబీతో తొలగించి నీటిని మళ్లించిన ఆయకట్టు రైతులు**



లోకల్ గైడ్ : అశ్వారావుపేటఅధికారుల ప్రణాళికారాహిత్యం, నిర్లక్ష్య వైఖరి వెరసి అశ్వారావుపేటలోని దొంతికుంట చెరువు ఆయకట్టు రైతుల పాలిట శాపంగా మారింది. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతామంటూ రూ. 5 కోట్ల నిధులతో చేపట్టే సుందరీకరణ, అభివృద్ధి పనుల పేరుతో ఏకంగా అన్నదాత పొట్ట కొట్టే చర్యలకు దిగడంపై తీవ్ర ఆగ్రహజ్వాలలు వ్యక్తమవుతున్నాయి. సాగునీరు అందక పంటలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడటంతో, ప్రభుత్వ యంత్రాంగం వైఖరిని నిరసిస్తూ రైతాంగం తిరుగుబాటు బాట పట్టింది.అభివృద్ధా? రైతుల ఉపాధిపై దెబ్బ సాధింపా?వర్షాకాలం సీజన్ ప్రారంభమై పొలాల్లో సాగు పనులు వేగవంతమవుతున్న తరుణంలో నీరు అందక పంటలు ఎండు ముఖం పడుతుండటంతో ఆయకట్టు రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. చెరువు సుందరీకరణ పనుల నిమిత్తం అధికారులు చెరువు చుట్టూ మట్టికట్టలు వేసి, లోపలికి వచ్చే సహజ నీటి ప్రవాహాలను, కాలువలను పూర్తిగా బంద్ చేయడం బాధ్యతారాహిత్యానికి పరాకాష్టగా మారింది. ప్రజల ఆహ్లాదం కోసం రూ. 5 కోట్లు వెచ్చిస్తున్న అధికారులు, ఆ చెరువుపైనే ఆధారపడి జీవిస్తున్న రైతుల సాగునీటి అవసరాలను గాలికొదిలేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అధికారుల నిర్లక్ష్యం -- తిరగబడిన అన్నదాతలుఈ నీటి సమస్యపై అధికారుల చుట్టూ తిరిగి ఎన్నిసార్లు విన్నవించినా, నివేదికలు అందించినా ప్రభుత్వ యంత్రాంగంలో చలనం లేకపోవడంతో రైతులు ఐక్యంగా పోరాటానికి దిగారు. తమ పంటలను కాపాడుకోవడమే ప్రాథమిక ధ్యేయంగా భావించి, నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్న మట్టికట్టను జేసీబీ యంత్రం సహాయంతో స్వయంగా తొలగించి వర్షపు నీటిని చెరువులోకి మళ్లించుకున్నారు.మాకు అభివృద్ధి కంటే ముందే పంటలకు సాగునీరు ముఖ్యంఎన్నిసార్లు అధికారుల చుట్టూ తిరిగినా స్పందించకపోవడంతోనే మేమే స్వయంగా ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని బాధిత రైతులు తెలియజేస్తున్నారు.శాశ్వత పరిష్కారం చూపాలి?అభివృద్ధి పనులు చేపడుతున్నప్పుడు ప్రత్యామ్నాయ సాగునీటి మార్గాలను ఏర్పాటు చేయాలన్న కనీస జ్ఞానం కూడా అధికారులకు లేకపోవడం శోచనీయం. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం నిద్రమత్తు వీడి, సుందరీకరణ పనుల వల్ల రైతాంగానికి నష్టం వాటిల్లకుండా శాశ్వత ప్రత్యామ్నాయ పరిష్కారం చూపాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## మహనీయుల విగ్రహాల జోలికి రావద్దు. దళిత సంఘాల జేపీసీ. కెవిపిఎస్ ఆధ్వర్యంలో ధర్నా

దళిత సంఘాల నాయకులు పెరిక కరుణ్ జయరాజ్, బొజ్జ వెంకన్న ,పాలడుగు నాగార్జున.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.జై భీమ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ అభివృద్ధి కమిటీ మర్రిగూడెం అద్దంకి బైపాస్ లో మంగళవారం చీకటి రోజుగా భావిస్తున్నాం అన్నారు. రోడ్డు వెడల్పు కార్యక్రమంలో మహనీయుల విగ్రహాల దగ్గర వాళ్ల లాభాల కోసం ,కాంట్రాక్టు లాభాల కోసం రాజకీయ నాయకుల లబ్ధి కోసం, జాతీయ నాయకుల విగ్రహాలను తొలగించే కార్యక్రమంలో కమిటీ సభ్యులకు తెలియకుండా, అంబేద్కర్ బుద్ధవనం చుట్టూ ఉన్న ట్రాకును తొలగించే కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు 14వ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు బొజ్జ వెంకన్న పిలుపుమేరకు అడ్డు అడ్డుకున్నారు ఈ సందర్భంగా బొజ్జ వెంకన్న మాట్లాడుతూ మీ కాంట్రాక్టులు చేసుకుంటే వేరే కాడ చేసుకోండి, కానీ మహనీయుల జోలికి రాకూడదు .మీరు అక్కడ చెయ్యి వేసి పని చేసిరంటే యావత్ దళిత బిడ్డలపై చెయ్యి వేసినట్టు లెక్క, ప్రోత్సహిస్తున్నటువంటి నాయకులు మీద ఎస్సీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని దళిత సంఘాల డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జేపీసీ నాయకులు పెరికే కరన్ జయరాజ్ కుల వివక్షత పోరాట కమిటీ జిల్లా నాయకులు పాలడుగు నాగార్జున ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులు నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాదిగ జిల్లా బీసీ నాయకులు అయితగోని జనార్దన్ గౌడ్,సంఘం నాయకులు సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి బొజ్జ మహేష్ ఎంపిటిసి కదారి యాదయ్య మాజీ కౌన్సిలర్ గుండు రాధిక యుగేందర్ రెడ్డి కార్పొరేటర్ దొడ్డి రమేష్ 15వ వార్డ్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కత్తుల సహదేవ్ ప్రధాన కార్యదర్శి బొజ్జ నాగయ్య బిపంగి యాదయ్య మాజీ అధ్యక్షులు జేరిపోతుల అశోక్ గౌడ్ ఎమ్మార్పీఎస్ నాయకులు బొజ్జ దేవయ్య బొజ్జ ఖతర్నాక్

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడిగా ఎస్.కె. ఫకీరు ఎన్నిక



లోకల్ గైడ్ : ?అశ్వారావుపేటతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అశ్వారావుపేట మండల యూనిట్ కార్యవర్గ సమావేశం స్థానిక పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమానికి సంబంధించి పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ?ఈ సందర్భంగా మండల యూనిట్ గౌరవాధ్యక్షుడిగా ఎస్.కె. ఫకీరును మెజార్టీ సభ్యుల నిర్ణయం మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో ఆయన అశ్వారావుపేట మండల యూనిట్ ప్రెసిడెంట్‌గా, సెక్రటరీగా మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనిట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించి, సంఘ బలోపేతానికి విశేష సేవలందించారు. ?ఫకీరు గారు మండల కార్యదర్శిగా పనిచేసిన కాలంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుని, రిటైర్డ్ ఉద్యోగుల భవన నిర్మాణం కోసం గ్రామ పంచాయతీ ద్వారా 105 చదరపు గజాల స్థలాన్ని కేటాయింపు చేయించడంలో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం భవన నిర్మాణం వేగంగా జరుగుతుండటంతో, ఆయన అనుభవం మరియు సేవలు సంఘానికి ఎంతో అవసరమని భావించి గౌరవాధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ప్రతినిధులు తెలిపారు.?అలాగే, భవన నిర్మాణ నిధికి రూ.5.00 లక్షల ఆర్థిక సహాయం అందజేసేందుకు అంగీకరించిన అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ జారే ఆదినారాయణ గారికి సమావేశంలో ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షులు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట ఆగస్టు 4:ఆగస్టు 15 స్వతంత్ర వేడుకలకు ఘనంగా ఏర్పా ట్లు చేయాలని అధికారుల కు నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించా రు.జిల్లా అధికారులతో మంగళవారం సమీక్ష సమా వేశం నిర్వహించి, స్వాతం త్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై పలు కీలక ఆదే శాలు జారీ చేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గత సంవత్స రం నిర్వహించిన పరేడ్ గ్రౌండ్‌లోనే ఘనంగా నిర్వ హించాలని తెలిపారు. జెండా ఆవిష్కరణ, పరేడ్, వేదిక, వీఐపీ ఏర్పాట్లు, భద్రత, ట్రాఫిక్, పార్కింగ్ తదితర అంశాల్లో అన్ని శాఖలు పరస్పర సమన్వ యంతో పనిచేయాలని ఆదేశించారు.జిల్లా అధికా రులందరూ రెండు రోజుల్లో తమ శాఖల ముఖ్య విజ యాలు, ప్రత్యేక కార్యక్ర మాలు, అభివృద్ధి పనుల వివరాలను పంపించాలని, వాటి ఆధారంగా కలెక్టర్ ప్రసంగాన్ని సిద్ధం చేయను న్నట్లు తెలిపారు. కేవలం పాత నివేదికలను పంప కుండా తాజా సమాచారం, ముఖ్యాంశాలు చేర్చాలని సూచించారు.పోలీస్ శాఖ గార్డ్ ఆఫ్ ఆనర్, డ్రిల్, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని, డీపీఆర్ఓ శాఖ నాణ్యమైన సౌండ్ సిస్టమ్, మైక్ ఏర్పాట్లు చేసి ముందస్తుగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశిం చారు. అతిథుల ప్రోటో కాల్, సీటింగ్ ఏర్పాట్లను ఆర్డీవో, తహసీల్దార్లు పర్యవేక్షించాలని పేర్కొ న్నారు.ప్రతి శాఖ తమ శాఖ చేపట్టిన అభివృద్ధి కార్యక్ర మాలు, సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, సేవలను ప్రతిబింబించేలా ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా వ్యవసాయం, ఉద్యాన వనం, చేనేత, ఇందిరమ్మ ఇళ్లు, పశుసంవర్ధక, ఆరో గ్యం, విద్య, క్రీడలు, పరి శ్రమలు, పౌర సరఫరాలు తదితర శాఖలు ఆకర్షణీ యమైన స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రతి శాఖ నుంచి అత్యుత్త మంగా పనిచేసిన ముగ్గురు ఉద్యోగుల పేర్లను మాత్రమే పరిశీలించి, ఎలాంటి ఆరోప ణలు లేదా క్రమశిక్షణా చర్యలు లేని ఉద్యోగుల వివరాలను ఆగస్టు 7లోపు పంపించాలని తెలిపారు.మున్సిపల్ శాఖ పారిశు ధ్యం, తాగునీరు, వ్యర్థాల తొలగింపు, విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య శాఖ వైద్య శిబిరం, అంబులెన్స్, అత్యవసర వైద్య సేవలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ, క్రీడల శాఖ స్థానిక విద్యార్థులను పెద్ద సంఖ్యలో సమీకరిం చాలని సూచించారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేయా లని డీ ఈ ఓ కు సూచించా రు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు జిల్లా అధికారులం దరూ తప్పనిసరిగా హాజరు కావాలని, హాజరు నమోదు చేయబడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కాగా సమావేశ ప్రారంభంలో రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు (ఎన్‌రోల్‌మెంట్) కార్యక్ర మంలో జిల్లా పనితీరు ఆశించిన స్థాయిలో లేదని పేర్కొన్న కలెక్టర్, సమావేశం ముగిసిన వెంటనే అధికా రులు స్వయంగా నమోదు చేసుకోవడంతో పాటు తమ శాఖల సిబ్బంది, ప్రజ లను కూడా నమోదు చేయించాలని సూచించా రు. వచ్చే నాలుగు రోజుల్లో కనీసం 500 నమోదులు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ సమావే శంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఆర్వో రాజేశ్వరి, జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, డిఆర్డిఓ వెంకట్ రాములు, డీఎస్పీ నల్లపు లింగయ్య, ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రామ లింగేశ్వర్ గౌడ్, డీ ఈ ఓ గోవింద రాజులు, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, జిల్లా ఆస్పత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ సంపత్ కుమార్, జిల్లా సివిల్ సప్లై అధికారి బాల్ రాజ్, డీ ఎం సైదులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఆర్ అండ్ బీ ఈ ఈ వెంకట రమణయ్య, డీ ఐ ఈ వో సుదర్శన్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, జిల్లా మత్స్య శాఖ అధికారి రెహమాన్, డీ పీ ఆర్ వో రషీద్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని బాలా మణి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మెర్సీ వసంత, డీ వై ఈ వో వెంకటేష్ శెట్టి, జిల్లా ఆస్పత్రుల సమన్వయ కర్త డాక్టర్ మల్లికార్జున్, చేనేత జౌళి శాఖ ఏ డీ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలలో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది. శిశువు జన్మించిన గంటలోపు తల్లిపాలు కచ్చితంగా పట్టించాలి -కు







రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ): తల్లిపాలలో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని అందుకోసం పుట్టిన శిశువుకు గంటలోపు కచ్చితంగా తల్లిపాలు పట్టించాలని మైలార్దేవ్ పల్లి సెక్టార్ సూపర్వైజర్ పద్మజ తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మార్కండేయ నగర్ లోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో పౌష్టిక ఆహార ప్రదర్శనను ఏర్పాటు చేశారు. చిన్నారులతోపాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం ప్రాముఖ్యతను వివరించారు. ప్రధానంగా శిశువు పుట్టిన గంటలకు తల్లిపాలు తప్పక పట్టించాలని, తల్లిపాలులో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని వివరించారు. అదేవిధంగా ఆదర్శనగర్ లోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రత్న, మాధవి, అనిత, కనకవ్వ, సహాయకురాళ్లు, చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి జర్నలిస్టులు

ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



గండిపేట్, ఆగస్టు 4 (లోకల్ గైడ్): ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి గా ఉంటూ నిత్యం నూతన విషయాలను ప్రజలకు చేర్చేందుకు కీలకపాత్ర పోషించాలని స్థానిక ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. టి యు డబ్ల్యు జె, గండిపేట మండలా నూతన కార్యవర్గ సభ్యులు మంగళవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గండిపేట మండల పరిధిలో పెరుగుతున్న జనాభా కు అనుకూలంగా సమస్యలు పెరుగుతున్నాయని, ట్రాఫిక్ సమస్యలు విపరీతంగా ఉన్నాయని అన్నారు. వాటిని పరిష్కారానికి అధికారులు తమ శాయశక్తుల కృషి చేస్తున్నారన్నారు. త్రాగునీరు, రోడ్లు డ్రైనేజీ సమస్యలు పెరిగిపోతున్నాయని అన్నారు, వాటిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. అందుకు అనుకూలంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా వచ్చే ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇప్పించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నూతన అధ్యక్షుడు రాము యాదవ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి ఈ రాజేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు టి సత్యం గౌడ్, గోపాల్, ప్రవీణ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి పి నర్సింలు, సంయుక్త కార్యదర్శి ప్రభాకర్, శివకుమార్, కార్యనిర్వాహక కార్య దర్శులు విజయ్ కుమార్ రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు శ్యామ్ కుమార్ విజయ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కొందుర్గ్ మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరాహార దీక్ష...

షాద్ నగర్ జిల్లా సాధన సమితి షాద్‌నగర్ ఆధ్వర్యంలో...

లోకల్ గైడ్ న్యూస్ 04 కొందుర్గ్..ఉమ్మడి కొందుర్గ మండలములో నెలకొన్న అనేక ప్రజా సమస్యలను గురించి జిల్లా స్థాయిలో ఎన్ని సార్లు పిర్యాదు చేసిన ఏమాత్రమ చలించని అధికార. యంత్రాంగం వైకరైని కి నిరసంగా.ఒక రోజు నిరహార దీక్షకు పూనుకున్న ప్రజా మరియు జిల్లా శాలదన సమితి నాయకులుప్రస్తుత ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితి ఉ ఎదురవుతున్న ఇబ్బందులుజనాభా పెరిగినా మారని వసతులు: ఉమ్మడి కొందుర్గు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి నిత్యం వందలాది మంది రోగులు, వృద్ధులు, గర్భిణీలు వస్తుంటారు. అయితే గడిచిన 30 ఏళ్లుగా జనాభా పెరిగినా వైద్య సదుపాయాలు కానీ, డాక్టర్ల సంఖ్య కానీ పెరగలేదు.ల్యాబ్, అత్యవసర సేవల కొరత: ఆసుపత్రిలో కనీస ల్యాబ్ సౌకర్యాలు లేవు. ఆక్సిడెంట్లు, ఆత్మహత్యాయత్నాలు వంటి అత్యవసర సమయాల్లో ఇక్కడ వైద్యం అందడం లేదు.రాత్రి వేళల్లో తీవ్ర కొరత: రాత్రి పూట అత్యవసర పరిస్థితి వస్తే కనీసం ఒక్క డాక్టర్ కూడా అందుబాటులో ఉండటం లేదు.. ప్రయాణ ఇబ్బందులు ఉ రవాణా సమస్యలు దూర భారం: ఉమ్మడి కొందుర్గు మండలంలోని గాలిగూడ నుంచి అత్యవసర వైద్యం కోసం షాద్‌నగర్ వెళ్లాలంటే కనీసం 30 కిలోమీటర్లు ప్రయాణించాలి ఆ ప్రయాణంలోనే రోగుల ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయని ఇలాంటి అనేక సమస్యల ను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చూపాలని ఒకరోజు నిరహార దీక్షకు పూనుకున్నట్లు జిల్లా సాధన. సమితి నాయకులు అధ్యక్షులు-- ఎమ్మె సంతోష్ద దర్గా వెంకటయ్య మీడికేరి రాధాకృష్ణ కాశీ యాదయ్య --ఒక ప్రకటనలో తెలిపారు..

## ఆమనగల్ లయన్స్ క్లబ్‌కు యశోత్సవ్ అవార్డుల పండుగ

జిల్లా 320ఎ వార్షిక అవార్డు మహోత్సవంలో సేవా కార్యక్రమాలకు ఘన గుర్తింపు



లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 4: లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320ఎ ఆధ్వర్యంలో 2025--26 సంవత్సరానికి సంబంధించిన ప్రతిష్ఠాత్మక వార్షిక అవార్డు మహోత్సవం "యశోత్సవ్ అవార్డ్స్ నైట్" బుధవారం (ఆగస్టు 5) సాయంత్రం 4 గంటల నుంచి సికింద్రాబాద్‌లో ని లయన్స్ భవన్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా గవర్నర్ లయన్ డా. జి. మహేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు.గత ఏడాది వివిధ లయన్స్ క్లబ్బులు నిర్వహించిన సేవా కార్యక్రమాలు, సమాజాభివృద్ధికి చేసిన విశిష్ట కృషి, సభ్యత్వ నమోదు, క్లబ్ అభివృద్ధి, నాయకత్వ ప్రతిభ తదితర అంశాల ఆధారంగా ఉత్తమ క్లబ్బులు, పదాధికారులు, సభ్యులకు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులు ప్రదానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ అవార్డుల కార్యక్రమానికి మాజీ అంతర్జాతీయ డైరెక్టర్ లయన్ ఆర్. సునీల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, జిల్లా గవర్నర్ డా. జి. మహేంద్ర కుమార్ రెడ్డి అధ్యక్షత వహిస్తారు. జిల్లా క్యాబినెట్ సెక్రటరీ లయన్ తాళ్ల అంజయ్య, జిల్లా ట్రెజరర్ లయన్ బి.ఆర్. రామ్ రెడ్డి, ఇతర జిల్లా నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయనున్నారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సభ్యులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని, క్లబ్ తరపున అందించిన సేవలకు గుర్తింపుగా అవార్డులు అందుకోవడానికి సిద్ధమవుతున్నారు. అవనగల్లు క్లబ్ ప్రజాసేవలో ముందంజలో నిలుస్తూ ఆరోగ్య శిబిరాలు, రక్తదాన కార్యక్రమాలు, నేత్ర వైద్య శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందిందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులతో పాటు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు పీఆర్ఓ ఎం.ఏ. పాషా తదితరులు పాల్గొననున్నట్లు వెల్లడించారు. జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ "యశోత్సవ్" అవార్డు మహోత్సవం లయన్స్ సేవా కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహాన్ని అందించనుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆమనగల్ బీజేపీ కార్యాలయంలో నూతన మోర్చా అధ్యక్షులకు ఘన సన్మానం

పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేయాలి: తల్లోజు ఆచారి



లోకల్ గైడ్ఆమనగల్, ఆగస్టు 4: రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన వివిధ మోర్చాల అధ్యక్షులకు మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు బిజెపి జాతీయ నాయకులు తల్లోజు ఆచారి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,



భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం పోరాడుతూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. నూతన బాధ్యతలు చేపట్టిన మోర్చా అధ్యక్షులు పార్టీ ఆశయాలకు అనుగుణంగా సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షుడిగా గోరటి భరత్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా నేనావత్ రఘునాయక్, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా సునీత ప్రశాంత్ నాయక్, బీసీ మోర్చా అధ్యక్షుడిగా హరిబాబు, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా బన్నే నరసింహలను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మాజీ జెడ్పీటీసీ కంటి హరి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్ణటి విక్రమ్ రెడ్డి, కౌన్సిలర్లు సునీత ప్రశాంత్ నాయక్, మహేష్, వెంకటయ్య, మాజీ కౌన్సిలర్లు కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, శ్రీకాంత్ సింగ్, చెక్కల లక్ష్మణ్, కో-ఆప్షన్ సభ్యుడు అల్లాజీ గౌడ్, పార్లమెంట్ బీజేవైఎం కో-కన్వీనర్ రవి రాథోడ్, నాటు శివ, పద్మ ప్రశాంత్, శ్రీకాంత్ నాయక్, పాపయ్య, జంతుక రమేష్, రవి గౌడ్, శ్రీను, వెంకట్ నాయక్, నరసింహతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.

## అంబేద్కర్ బాబు జగజ్జీవన్ రావ్ విగ్రహాలకు ఏమాత్రం నష్టం జరిగినా తాము సహించబోమ్ .

వెంటనే తొలగించిన శిలాఫలకం తిరిగి ఏర్పాటు చేయాలి.

ధ్వంసం చేసిన బేస్మెంట్ యధావిధిగా నిర్మించాలి.

ధ్వంసం చేసిన కాంట్రాక్టర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి.

టిఆర్ఎస్ పార్టీ,దళిత సంఘాల జేపీసీ, కుల వివక్షత పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నా.






నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. కంచర్ల భూపాల్ రెడ్డి గారు శాసనసభ్యులుగా గత కేసిఆర్ ప్రభుత్వం.. నల్లగొండలోని ప్రధాన వీధులు... వెడల్పు చేసి అందమైన కూడళ్ళు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.. అందులో భాగంగా మర్రిగూడ బైపాస్ రోడ్డు వద్ద...అప్పటికే ఉన్న,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలతో పాటు... బుద్ధుని కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి.. బుద్ధ వనం ఏర్పాటు చేసారు అందులో..చుట్టూ అందమైన, బొమ్మలు,పూ తోటలు, ట్యాబ్ జలపాతం,విద్యుత్ లైట్లతో ఎంతో అందంగా, ఏర్పాటు చేసారు,సెలవు రోజుల్లో తల్లి తండ్రులు తమ పిల్లలతో..వచ్చి ఫోటోలు దిగి ఆనందించేవారు. కానీ నేడు. బైపాస్ రోడ్డు కోసమని, కాంట్రాక్టర్, గత ప్రభుత్వం అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని తీసి వేసి ఆ కూడలిని తొలగించే ప్రయత్నం చేయగా.. స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తో పాటు దళిత సంఘాల నాయకులు అడ్డుకొని ధర్నా నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,స్థానిక మంత్రి, తమ అనుయాయుల, భూముల కొరకు, రింగ్ రోడ్ అని చెప్పి నగరం నుండి, ఎంతోమంది, ప్లాట్లకు నష్టం కలిగించే విధంగా ఇక్కడి నుండి రోడ్డు నిర్మాణం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు, ఇక్కడ ఏర్పాటుచేసిన అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఏమాత్రం నష్టం జరిగిన తాము సహించబోమని... వెంటనే తొలగించిన శిలాఫలకం తిరిగి ఏర్పాటు చేయాలని, ధ్వంసం చేసిన బేస్మెంట్ యధావిధిగా నిర్మించాలని పట్టుబట్టడంతో...పాటు కాంట్రాక్టర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ధర్నాకు దిగడంతో...ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీనితో అధికారుల తో మాట్లాడిన పోలీసులు... కాంట్రాక్టర్ తో తొలగించిన శిలాఫలకాలాన్ని తిరిగి ఏర్పాటు చేశారు అప్పటికప్పుడే బేస్మెంటును తిరిగి కాంక్రీట్ తో నిర్మించారు. ఈ ఆందోళన లో స్థానిక కార్పొరేటర్ దొడ్డి రమేష్, మాజీ ఎంపీపీ బొజ్జ వెంకటయ్య, పెరిక కరణ్ జయరాజ్, సిపిఎం నాయకులు పాలడుగు నాగార్జున, ఎమ్మార్పీఎస్ నాయకులు, బకరం శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు అయితగోని జనార్ధన్, మాజీ కౌన్సిలర్ గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, బీపంగి యాదయ్య, కడారి యాదయ్య బొజ్జ దేవయ్య లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## యువకులకు,చిన్నారులకు,ప్రజలకు సురక్షిత ప్రయాణమే లక్ష్యం

మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

మక్తగూడ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దగుట్ట తాండలో ఐమాక్స్ లైట్స్ ప్రారంభించిన

మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

మండలంలోని పలు గ్రామాలకు సొంత నిధులతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తా



కొత్తూర్ ఆగస్టు 04 (లోకల్ గైడ్) యువకులకు,చిన్నారులకు,ప్రజలు,వాహనదారులకు సురక్షిత ప్రయాణమే లక్ష్యమని మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు.కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దగుట్ట తాండలో ఉప సర్పంచ్ రాములు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైట్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలు,వాహనదారులు రాత్రి సమయాల్లో సురక్షితంగా రాకపోకలు సాగించాలని ఉద్దేశంతోనే ఈ ఐమాక్స్ లైటింగ్ ను ఏర్పాటు చేసినట్లు మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.కొత్తూరు మండలంలోని పలు గ్రామాలకు సొంత నిధులతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బోకుల శ్రీరాములు,చిట్టెడి నరసింహారెడ్డి,మీనాక్షి దశరత్ నాయక్,మాజీ సర్పంచులు రాందాస్ నాయక్,కట్న రాజు,రవి నాయక్, సీనియర్ నాయకులు గోపాల్ నాయక్, రాజు గౌడ్,వార్డు సభ్యులు బోకుల రాజు,చందర్ నాయక్,రాందాస్ నాయక్,కాట్నా శ్రీను, శివలింగం,కృష్ణ,గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: ఖిలకపల్లి రంరెడ్డి


## అంకిత భావనతో గ్రామం అబివృద్ధి బాటలో..

కొందుర్గ్ గ్రామ పంచాయతీ లోనీ 8,9 వార్డులలో అండర్ డ్రైనేజ పనులు ప్రారంభం..

గ్రామాన్ని అందరి సహకారంతో అభివృద్ధి పథంలో నడిపిస్తాం..

కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్...





లోకల్ గైడ్ న్యూస్ 04 కొందుర్గ్..ఈరోజు కొందుర్గ్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ నిధులతో 8,9 వార్డులలో అండర్ డ్రైనేజ్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ప్రభాకర్ గారితో కలిసి పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ గారు.. ఈ సందర్భంగా రాజేష్ పటేల్ గారు మాట్లాడుతూ 8,9 వార్డులలో వానకాలం వస్తే ఇళ్లల్లోకి మురుగునీరు వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని వెంటనే గ్రామ పంచాయతీ నిధులతో అండర్ డ్రైనేజ్ పనుల ప్రారంభించడం శుభపరిమణం అని అన్నారు.. రాబోయే రోజుల్లో గ్రామంలో ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి గ్రామాన్ని అందరిని కలుపుకొని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించాలని గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని కోరారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్, చంద్రశేఖర్,మాజీ ఎంపీటీసీ ఆకుల మానయ్య, డైరెక్టర్ జగదీశ్వర్ గౌడ్, వార్డు సభ్యులు బొజ్జిగారి వాసురి,పోమాల సంజీవ, దుర్గని శ్రీను,శీలం లింగం, నవీన్,శ్రీకాంత్, వెంకటేష్, ముత్యాలు,నాయకులు, గుడిసె పద్మారావు,కరాటే రమేష్, దయ్యాల శ్రీశైలం,తాండ్ర ప్రేమ్, మచ్చేందర్ గౌడ్,కిశోర్,చెన్నయ్య, సచిన్,విష్ణు,నిరంజన్, గ్రామ పంచాయతీ సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## వనంపల్లి గ్రామంలో
## స్మశానవాటిక స్థలం 6 ఎకరాలు కబ్జా... కోరల్లో...

ప్రభుత్వ భూములు ఎవరికి మటుకు వారు ఆక్రమిస్తే భవిష్యత్లో.గ్రామ పరిస్థితి ఎలా

పలుమార్లు ప్రజా పిర్యాదులు అందిన రాజకీయ ఒత్తిళ్లకు లోనవుతున్న అధికార యంత్రాంగం

పూర్వీకుల భోందలు సమాధులు సైతం ఆక్రమణలు

రెవెన్యూ అధికారులు మౌనం వీడని వైనం. ఎలా..

ప్రజా పిర్యాదులను సైతం బేఖాతరు.. బొందల గడ్డకు విముక్తి ఎప్పుడూ..








లోకల్ గైడ్ న్యూస్ 04 కొందుర్గ్..జిల్లేడు చౌదరిగూడ మండలం,లోని వనంపల్లి గ్రామంలో దాదాపు ఏడు ఎకరాల ప్రభుత్వ భూమిని చుట్టు ప్రక్కల వారు ఆక్రమణలకు పడుతున్నారని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు గ్రామ సర్వే నంబర్ 5 కు చెందిన స్మశానవాటిక భూమిని కొందరు కబ్జా చేసిన సంఘటన ఏళ్లుగా గ్రామస్తులను తీవ్రంగా కలచివేస్తోంది. ఈ భూమి 7.27 గుంటలు ఉండగా, దాదాపు 6 ఎకరాల మేర అక్రమంగా ఆక్రమించుకున్నారు. అంతేకాకుండా ప్రజల అంత్యక్రియలం సమయంలో తీవ్ర ఉన్నందుకు గురిచేస్తున్నారు వారి పూర్వీకుల బొందలను మరియు సమాధులనుచదును సైతం తొలగిస్తూ బొందల భూమిని కబ్జా చేయడం మరి మరి సిగ్గుచేటు స్మశానవాటిక ప్రజల పవిత్ర స్థలం. అక్కడి సమాధులను ధ్వంసం చేయడం మానవత్వానికి, సంస్కృతికి విరుద్ధం.గ్రామస్తులు ఈ దారుణాన్ని చూసి ఆగ్రహం వ్యక్తం చేస్తూ అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ శాఖ, మండల, జిల్లా స్థాయి అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. కానీ అధికారుల వ్యవహారం పేపర్లో ఫిర్యాదులు అందుకోవడం వరకే పరిమితమైంది. ఆచరణలో మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి ప్రజలను గురిచేస్తోంది గ్రామస్తులు రెవెన్యూ ప్రభుత్వ అధికారులను పలుమారు కోరుతూ..కబ్జాలో ఉన్న వారిని వెంటనే తొలగించి, సమాధులను పునరుద్ధరించి, స్మశానవాటికను పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు త్వరగా చర్యలు తీసుకోకపోతే సమస్య మరింత జటిలమై మరింత గొడవలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు...

## పోలీస్ అక్క కార్యక్రమంలో భాగంగా
## షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.నల్గొండ పట్టణంలోని పద్మానగర్లో గల మిర్యాల కమలమ్మ -- వెంకటేశం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో "పోలీస్ అక్క" కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లా షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం హెడ్ కానిస్టేబుల్ నర్సింహ మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నతనం నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈవ్‌టీజింగ్, మహిళలపై వేధింపులు, అసభ్య ప్రవర్తన వంటి చర్యలు చట్టరీత్యా నేరాలని వివరించారు.ఆన్‌లైన్‌లో అపరిచితులతో స్నేహం చేయవద్దని, వ్యక్తిగత వివరాలు, ఫోటోలు, ఓటీపీలు లేదా ఇతర గోప్య సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పద పరిస్థితి ఎదురైతే వెంటనే పోలీసులను లేదా షీ టీంను సంప్రదించాలని తెలిపారు.మహిళలు, బాలికల రక్షణ కోసం షీ టీం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఎవరైనా బాలికలు లేదా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, వేధింపులకు పాల్పడినా నిర్భయంగా షీ టీంను సంప్రదించాలని సూచించారు.అనంతరం పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, బాలల రక్షణ, మహిళల భద్రత అంశాలపై ఆటలు, పాటలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. ఉష, షీ టీం కానిస్టేబుల్ రమేష్, పోలీస్ కళాబృందం సభ్యులు పురుషోత్తం, మురళి, కవిత, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, నరేష్, అనిల్, ఖలీమొద్దీన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత లైన్ ఇన్స్పెక్టర్ కుటుంబానికి కారుణ్య నియామకం




ఖమ్మం, ఆగస్టు 4,: లోకల్ గైడ్:సర్వీసులో ఉండగా మృతి చెందిన శ్రీ నంబూరి శ్రీనివాసరావు, ఎక్స్-లైన్ ఇన్స్పెక్టర్ గారి కుటుంబానికి శాఖ తరఫున మానవతా దృక్పథంతో సహాయాన్ని అందిస్తూ, వారి సతీమణి శ్రీమతి నంబూరి ఏబత్తినేని అరుణ కుమారి గారికి స్వీపర్‌గా నియామక ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.అనూహ్యంగా కుటుంబ పెద్దను కోల్పోయిన పరిస్థితుల్లో శ్రీమతి అరుణ కుమారి గారు మరియు వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న ఆర్థిక, మానసిక కష్టాలను దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నియామకాన్ని వేగవంతంగా పూర్తి చేయడం జరిగింది.ఈ మానవతా చర్యకు శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి టీజీఎన్‌పీడీసీఎల్ గౌరవ ఛైర్మన్ ఌ మేనేజింగ్ డైరెక్టర్ అనతి సకాలంలో కారుణ్య నియామకానికి అనుమతి ఇవ్వడం వల్లే ఇది సాధ్యమైంది. వారి మార్గదర్శకత్వం మరియు సానుభూతి దృక్పథానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.శ్రీమతి అరుణ కుమారి నియామక ఉత్తర్వులను శ్రీ ఇనుగుర్తి. శ్రీనివాసా చారి గారు, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్, ఖమ్మం సర్కిల్ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను అందజేయడం జరిగింది.

## శ్రీరాం కాలనీలో ఘనంగా అమ్మవారి తొట్టెల ఊరేగింపు.



జల్ పల్లి ఆగస్టు 4, (లోకల్ గైడ్ ): ఆషాడ మాసం బోనాల ఉత్సవాలు, తొట్టలే ఊరేగింపు జలపల్లి సర్కిల్లోని శ్రీరామ్ కాలనీలో ఎంతో ఘనంగా జరిగాయి. కాలనీలోని శ్రీ మైసమ్మ, పోచమ్మ తల్లులకు భక్తులు బోనాలను సమర్పించడంతోపాటు కోడిపుంజులను బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలోని పలు వీధుల నుంచి భక్తులు అంగరంగ వైభవంగా తొట్టెల ఊరేగింపును నిర్వహించారు. తోటల ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు భక్తులను ఎంతగానో ఆకర్షించాయి. ఇక యువకులు సైతం భాజ భజంత్రీల మధ్య నృత్యాలు చేస్తూ ఊరేగింపును కొనసాగించారు. మహిళలు సైతం తమ ఆటపాటలతో అలరించారు. ఆషాడం మాసం బోనాల ఉత్సవాలు శ్రీరామ్ కాలనీలో భక్తి భావాన్ని నింపాయి. అమ్మవారి ప్రతిష్టను తెలిపేదా భక్తి పాటలతో మారుమ్రోగాయి. ఈ ఉత్సవాలలో కాలనీ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సోమవారం రాత్రి ఊరేగింపు జరుగుతున్న సమయంలో భారీ ఎత్తున వర్షం పడిన భక్తులు తమ ఊరేగింపును కొనసాగించారు.

## తల్లిపాలు పసిబిడ్డలకు అమృతం సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్

కడియాల కుంట తండా అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు





( లోకల్ గైడ్ షాద్నగర్ ) ఫరూక్నగర్ మండలం కడియాల కుంట తండా గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాన్ని అంగన్వాడీ టీచర్ సుజాత,నిర్మల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడియాల కుంట తండా సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. తల్లిపాలు పసిబిడ్డలకు అమృతం లాంటిదని అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఆరు నెలల వరకు తల్లిపాలను మాత్రమే పట్టించాలని సర్పంచ్ రాజు నాయక్ చౌహన్ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శరత్ అంగన్వాడీ టీచర్లు సుజాత మరియు నిర్మల మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చింతగూడ లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు
## పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ విమల





( లోకల్ గైడ్ షాద్నగర్ ) ఫరూక్నగర్ మండలం చింతగూడలోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి టీచర్లు సువర్ణ మరియు సుధా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విమల పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. పసి పిల్లలకు తల్లిపాలు ఎంతో ముఖ్యమని అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఆరు నెలల వరకు తల్లిపాలను మాత్రమే పట్టించాలని తద్వారా పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ విమల అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విమల మరియు అంగన్వాడీ టీచర్లు సుధా మరియు సువర్ణ మరియు చిన్నపిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారంలో ఘనంగా వన మహోత్సవం
## మొక్కలు నాటిన సర్పంచ్ లావణ్య రామకృష్ణ





( లోకల్ గైడ్ షాద్నగర్ )ఫరూక్ నగర్ మండలం అన్నారం గ్రామంలో మంగళవారం రోజు సర్పంచ్ లావణ్య రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా వనమావోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల మొక్కలను గ్రామస్తులతో కలిసి సర్పంచ్ లావణ్య రామక్రిష్ణ నాటడం జరిగింది. అదేవిధంగా గ్రామస్తులకు మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య రామకృష్ణ తో పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ మరియు ఉప సర్పంచ్ ఒగ్గుల శివశంకర్, పరమేష్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ కాళికాదేవి దేవాలయంలో చోరీకి యత్నం

తాళం పగలగొట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

ఆలయ కమిటీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన విజయపురి టౌన్ ఎస్సై సతీష్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ .నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని డౌన్ పార్క్ వద్ద గల ముత్యాలమ్మ కాళికాదేవి ఆలయం కాలాలు పగలగొట్టిన గుర్తు తెలియని వ్యక్తులు, దొంగతనానికి యత్నం, ఆలయ కమిటీ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన విజయపురి టౌన్ ఎస్సై సతీష్, నల్లగొండ క్లూస్ టీంకు సమాచారం ఇవ్వడంతో క్లోస్ టీం ఏ ఎస్ ఐ ప్రభు తన సిబ్బంది సలీం తో కలిసి వచ్చి ఆధారాలు సేకరించారు, ఎస్సై సతీష్ మాట్లాడుతూ రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆలయ ద్వారానికి ఉన్న తాళం పగలగొట్టి దొంగతనానికి ప్రయత్నం చేశారని, ఆలయ కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని త్వరలోనే దొంగలను పట్టుకుంటామని అన్నారు.ఆలయ కమిటీ అధ్యక్షులు మంజుల జనార్ధన్, స్టీరింగ్ కమిటీ సభ్యులు రమేష్ జి, మాయకోటి శంకర్, ఉపాధ్యక్షులు అలుపూరి శ్రీనివాస్, కే వెంకటేశ్వర్లు గౌడ్, జాయింట్ సెక్రెటరీ గోలి పరమేష్, చెరుకుపల్లి వాసు, నాగరాజు యాదవ్, కాంపల్లి రామస్వామి, యోహాను, ఆలయ పూజారి నారాయణ తదితరులు ఉన్నారు.

## 29 వపార్కు నియమించండి.
## మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం,




జనగామ జిల్లా, ప్రతినిధి. లోకల్ గైడ్ ):-జనగామ పట్టణంలోని 29వ వార్డు గుడ్లగడ్డ ప్రాంతంలో గతంలో ఉన్న స్మశానవాటిక మూసివేయబడిన నేపథ్యంలో, ఆ స్థలాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా అందమైన పార్కుగా అభివృద్ధి చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం, చిన్నారులకు ఆట స్థలం, యువతకు వ్యాయామం, వృద్ధులకు విశ్రాంతి కల్పించేలా ఈ పార్కును అభివృద్ధి చేయాలని కోరాం. ఈ కార్యక్రమంలో 29వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి ముస్త్యాల మౌనిక దయాకర్ , మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీను గారు, 26వ వార్డు కౌన్సిలర్ శెవెల్లి మధు , వార్డు నాయకులు కావడి కిరణ్, సైద్ అస్లాం, ఎం.డి. మొయిన్, తుంగ సతీష్, సల్లా శివాతో పాటు వార్డు మహిళలు, యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు,

## కొత్తూరు నూతన సిఐని
## మర్యాదపూర్వకంగా కలిసిన సిద్ధాపూర్ సర్పంచ్




( లోకల్ గైడ్ షాద్నగర్ ) రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం లోని కొత్తూరు నూతన సీఐ నాగార్జున రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బాసు నాయక్ అనంతరం శాలువలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాసు నాయక్ తో పాటు ఉపసర్పంచ్ దొబ్బల యాదయ్య మరియు కొమరబండ మహిపాల్ తదితరులు

## మైనార్టీ విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మైనార్టీ సంక్షేమ అధికారి రషీద్



నారాయణపేట ఆగస్టు 4:తెలంగాణ ప్రభుత్వం మైనారిటీ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నదని జిల్లా మైనారిటీ అధికారి ఎంఎ రషీద్ తెలిపారు. మంగళవారం జిల్లా మైనారిటీ అధికారి నారాయణపేట లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ స్కూల్ బాయ్స్ సందర్శించి విద్యార్థులకు బెడ్ షీట్లు ప్లేట్లు , టవల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎ రషీద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మైనారిటీ విద్యార్థులకు అన్ని వసతులు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు. ఉచితంగా పాఠ్యపుస్తకాలు దుస్తులు కాస్మెటిక్స్ నాణ్యమైన భోజనం ఇతర వసతులు కల్పించి వారికి కృషి చేస్తున్నదని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకుని విద్యలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహబూబ్ ఖాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా గోరింటాకు పండుగ వేడుకలు

గోరింటాకు సోయగాలతో కళకళలాడిన కృష్ణవేణి ఉన్నత పాఠశాల

కృష్ణవేణి ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ సుల్తాన




( లోకల్ గైడ్ షాద్నగర్ )ఆషాఢ మాసం సందర్భంగా స్థానిక కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో సంప్రదాయాలకు ప్రతీకగా గోరింటాకు పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడగా, విద్యార్థినులు, వారి మాతృమూర్తులు, ఉపాధ్యాయినులు ఉత్సాహంగా ఈ వేడుకలో పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రఫత్ సుల్తాన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాతృమూర్తులు విద్యార్థినుల చేతులకు అందమైన గోరింటాకు డిజైన్లు వేసి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రఫత్ సుల్తాన మాట్లాడుతూ గోరింటాకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో విశిష్ట స్థానాన్ని కలిగి ఉందన్నారు. గౌరీదేవికి ప్రతీకగా భావించే గోరింటాకును ఆషాఢ మాసం, శ్రావణ మాసం, వివాహ వేడుకలు వంటి శుభ సందర్భాల్లో తప్పనిసరిగా వినియోగిస్తారని చెప్పారు. గోరింటాకును ముద్దగా నూరి చేతులు, పాదాలకు పెట్టుకోవడం వల్ల అందంతో పాటు చల్లదనాన్ని కూడా ఇస్తుందని వివరించారు. పెద్దలు "గోరింటాకు ఎర్రగా పండితే మంచి వరుడు లభిస్తాడు" అనే విశ్వాసాన్ని తరతరాలుగా కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.సంప్రదాయ విలువలను చిన్నారులకు పరిచయం చేయడం, భారతీయ సంస్కృతిపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని గోరింటాకు పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: ఆలకుంట్ల రాంరెడ్డి



# కుకుడ గ్రామంలో తాగునీటి సమస్యకు చెక్.

వాటర్ ట్యాంక్ ని శుభ్రపరిచిన గ్రామ సిబ్బంది -- ప్రజలు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలి: సర్పంచ్ తొర్రెం చిరంజీవి.



బెజ్జూర్, ఆగస్టు 04: బెజ్జూర్ మండలం కుకుడ గ్రామంలో గత కొద్ది రోజులుగా నెలకొన్న తాగునీటి సమస్యకు గ్రామ సర్పంచ్ తొర్రెం చిరంజీవి చొరవతో పరిష్కారం లభించింది. వర్షాకాలం నేపథ్యంలో కలుషిత నీటితో ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలోని వాటర్ ట్యాంక్‌ను శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యను గుర్తించిన సర్పంచ్ తొర్రెం చిరంజీవి వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బందితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో పంచాయతీ సిబ్బంది వాటర్ ట్యాంక్‌ను పూర్తిగా ఖాళీ చేసి, ట్యాంక్ లోపలి భాగాన్ని శుభ్రంగా కడిగి పరిశుభ్రం చేశారు. నీటి సరఫరా వ్యవస్థలో ఏర్పడిన లోపాలను కూడా పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టారు. వాటర్ ట్యాంక్ శుభ్రపరిచిన అనంతరం గ్రామంలోని వివిధ ప్రాంతాలకు తాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకున్నారు. దీంతో గత కొద్ది రోజులుగా తాగునీటి విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలకు కొంత ఊరట లభించింది. ఈ సందర్భంగా సర్పంచ్ తొర్రెం చిరంజీవి మాట్లాడుతూ.. వర్షాకాలంలో నీటి ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా తాగునీటిని వీలైనంత వరకు గోరువెచ్చగా చేసుకుని మాత్రమే తాగాలని ప్రజలకు సూచించారు. నీటిని పరిశుభ్రంగా వినియోగించడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. గ్రామంలో తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ తదితర సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు గ్రామ పంచాయతీ తరఫున చర్యలు కొనసాగుతాయని సర్పంచ్ తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. సమస్యను గుర్తించిన వెంటనే స్పందించి వాటర్ ట్యాంక్‌ను శుభ్రపరిపించి తాగునీటి సరఫరాను మెరుగుపరిచిన సర్పంచ్ తొర్రెం చిరంజీవికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విధంగా గ్రామంలోని ఇతర మౌలిక వసతుల సమస్యలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వారు కోరారు. వర్షాకాలంలో గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు పంచాయతీ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

# ఆదర్శ పాఠశాలలో ఆర్టీసీ బస్సుల పార్కింగ్.. ప్రయాణికులకు తిప్పలు!

## ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు బస్సుల నిలిపివేత

ఫ్రీ బస్సు పథకం ప్రభావమేనా?.. ప్రయాణికుల అనుమానాలు

తక్షణమే పూర్తి స్థాయిలో సర్వీసులు నడపాలని డిమాండ్



కరీంనగర్ జిల్లా ఆగస్టు 4 శంకరపట్నం మండలం కేశవపట్నం ఆదర్శ పాఠశాల ఆవరణలో ఆర్టీసీ బస్సులను ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిలిపివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే బస్సుల కొరతతో ఒకే బస్సులో సీట్ల సామర్థ్యానికి మించి వందలాది మంది నిల్చొని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొన్నప్పటికీ, కొన్ని బస్సులను గంటల తరబడి పక్కన నిలిపివేయడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం నేపథ్యంలో ఆర్టీసీ అధికారులు బస్సుల నిర్వహణలో మార్పులు చేస్తున్నారా? లేక ఇదే కారణంగా సర్వీసులు తగ్గిస్తున్నారా? అనే అనుమానాలను ప్రయాణికులు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు శుభకార్యాలకు బస్సులను అద్దెకు తీసుకెళ్లాల్సి వచ్చినప్పుడు వెయిటింగ్ ఛార్జీలు వసూలు చేసే అధికారులు, ప్రజా రవాణాకు అవసరమైన బస్సులను మాత్రం గంటల తరబడి నిలిపివేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. ప్రయాణికుల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో నిలిపివేసిన బస్సులను వెంటనే రోడ్లపైకి తీసుకువచ్చి పూర్తి స్థాయిలో సర్వీసులు నడిపేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు. అధికారులు స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# దొంతికుంట చెరువు అభివృద్ధి పనులపై రైతుల ఆగ్రహం - జేసీబీతో గండి కొట్టి నీటి మళ్లింపు



అశ్వరావుపేట ఆర్సి/ ): వర్షాకాలం సీజన్ ప్రారంభమై సాగు పనులు వేగవంతమవుతున్న సమయంలో నీళ్లు లేక పంటలు ఎండిపోతాయేమోనన్న ఆందోళనతో అశ్వారావుపేట దొంతికుంట చెరువు ఆయకట్టు రైతులు తీవ్ర నిరసనకు దిగారు. అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నీటి ప్రవాహాన్ని అడ్డుకునేందుకు నిర్మించిన మట్టికట్టను జేసీబీ సాయంతో తొలగించి చెరువులోకి నీటిని మళ్లించారు.



### రూ. 5 కోట్ల అభివృద్ధి పనులే శాపంగా మారాయా?

దొంతికుంట చెరువు సుందరీకరణ మరియు అభివృద్ధి పనుల నిమిత్తం ప్రభుత్వం 5 కోట్ల నిధులను మంజూరు చేసింది. పనుల్లో భాగంగా అధికారులు చెరువు చుట్టూ మట్టికట్టలు వేసి, చెరువులోకి వచ్చే సహజ నీటి ప్రవాహాన్ని మరియు కాలువలను పూర్తిగా బంద్ చేశారు. ప్రస్తుతం వానాకాలం సీజన్ కావడంతో పంటల సాగుకు నీరు అత్యంత అవసరంగా మారింది. చెరువులోకి నీరు రాకుండా బంద్ చేయడంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందారు. ఈ సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా, నివేదికలు అందించినా వారు స్పందించకపోవడంతో ఐక్యంగా పోరాడేందుకు రైతులు నిశ్చయించుకున్నారు.

### జేసీబీతో గండి కొట్టి నీటి మళ్లింపు

తమ పంటలను కాపాడుకోవడమే ధ్యేయంగా రైతులందరూ ఒక్కటయ్యారు. అధికారుల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దొంతికుంట చెరువు నీటి రాకను అడ్డుకుంటున్న కట్టను జేసీబీ యంత్రం ద్వారా స్వయంగా తొలగించారు. దీంతో వర్షం నీరు చెరువులోకి చేరుతుండటంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. "మాకు అభివృద్ధి కంటే ముందే పంటలకు సాగునీరు ముఖ్యం. ఎన్నిసార్లు అధికారుల చుట్టూ తిరిగినా స్పందించకపోవడంతోనే మేమే స్వయంగా ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది" అని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో సాగునీటి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని, ఇకనైనా అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ఊటూరు సహకార సంఘం అధ్యక్షునిగా ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి



మానకొండూర్ ఆగస్టు 4 ప్రతినిధి, మానకొండూరు మండలం ఊటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షునిగా ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు మొత్తం 13 మందిని ప్రేమలతనియమిస్తూ ఏ పి సి కే నరేంద్రమోహన్ ఈనెల 3న ఉత్తర్వులు ఇచ్చారు గోపు శ్రీనివాసరెడ్డి ఎడ్ల శ్రీధర్ కొమ్మ గళ్ళ స్వరూప మందలబక్కారెడ్డి కంకణాల భూమ్ రెడ్డి మదనయ్య కనుకుంట్ల స్వామి, చింతకాయల రాజేశ్వరి, ప్రేమలత, వేల్పుల రంగయ్య చింతకాయల రాజేశ్వరి తగరం మల్లేశం లను పాలకవర్గ సభ్యులుగా ఖరారు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు, సహకార సంఘానికి ఎన్నికలు జరిగేంతవరకు లేదా ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వెల్లడించే వరకు వీరి నియామకం అమలులో ఉంటుందని తెలిపారు బుధవారం లక్ష్మీపూర్ గ్రామ సహకార సంఘంలో వీరి ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధ్యావ శ్రీనివాసరెడ్డి తెలిపారు

# ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయాలి - ఆదివాసి సంక్షేమ పరిషత్ పిలుపు







అశ్వరావుపేట ఆర్సి/ ఆగస్టు04(:ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ పిలుపునిచ్చింది. స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి మాట్లాడుతూ ప్రతి గూడెంలో ఆదివాసి జెండా ఎగరవేయాలని, జాతి ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. తమ జాతి హక్కులను, చట్టాలను రక్షించడానికి బలమైన ఉద్యమం నిర్మించే దిశగా యువత అడుగులు వేయాలని సూచించారు. ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున ప్రతి ఒక్క ఆదివాసి జిల్లా ప్రధాన కేంద్రమైన కొత్తగూడెంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే భారీ సాంస్కృతిక ర్యాలీకి హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు తెల్లం రామారావు, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు గడ్డం వెంకటేశ్వరావు, ఆదివాసి యువ నాయకులు కాకా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలపై సిఐటియు ఆగ్రహం - 10న జైలు భరో విజయవంతం చేయాలి

అశ్వరావుపేట ఆర్సి/ ఆగస్టు04( కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలోని శ్రమజీవులపై దాడిని



తీవ్రతరం చేసిందని, ప్రజలకు అందుతున్న కొద్దిపాటి సబ్సిడీలు కూడా పూర్తిగా రద్దు చేస్తుందని, స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే పనిచేస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ ఆరోపించారు. ఈ నెల 10న జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దమ్మపేట పట్వారిగూడెం ఆరోగ్య కేంద్రాల్లో మంగళవారం ఆశ కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ కార్మిక చట్టాలను సవరించి లేబర్ కోడ్లు తీసుకురావడం వల్ల ఒకవైపు కంపెనీల లాభాలు పెరుగుతుంటే, మరోవైపు కార్మికుడు తన కుటుంబాన్ని పోషించడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడని అన్నారు. స్కీం కార్మికులను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం 42 వేల రూపాయలు ఇవ్వాలని, 8 గంటల పని దినం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక, రైతు వ్యతిరేక, దేశ ప్రయోజనాలకు విరుద్ధమైన ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 10న జరిగే ప్రభుత్వ కార్యాలయాల దిగ్బంధనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, రామకృష్ణ, సునీత, శ్రీలత, సరోజిని, రాధ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు రోడ్డును జాతీయ రహదారితో అనుసంధానం చేయాలి - సిపిఎం డిమాండ్



సత్తుపల్లి ఆర్సి/ ఆగస్టు0:సత్తుపల్లి పట్టణంలోని కొత్తూరు రోడ్డును జాతీయ రహదారితో అనుసంధానం చేయడంతో పాటు, రోడ్డుకు అడ్డుగా నిర్మించిన గోడను వెంటనే తొలగించి రహదారిని విస్తరించాలని సిపిఎం సత్తుపల్లి పట్టణ, మండల కమిటీలు డిమాండ్ చేశాయి. అలాగే నిత్యం ప్రజలు, విద్యార్థులు, రైతులు, కార్మికులు ఉపయోగించే ఈ రోడ్డుకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని కోరాయి. ఈ సందర్భంగా సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, కొత్తూరు రోడ్డు సత్తుపల్లి పరిసర గ్రామాల ప్రజలకు అత్యంత కీలకమైన రహదారి అని అన్నారు. ప్రతిరోజూ విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కార్మికులు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుండగా, జాతీయ రహదారితో నేరుగా అనుసంధానం లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లే రైతులు, స్థానిక ప్రజలు రాకపోకలు సాగించే మార్గానికి అడ్డుగా నిర్మించిన గోడ కారణంగా రహదారి ఇరుకుగా మారిందని, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం పెరిగిందని పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి అడ్డుగా నిర్మించిన సైడ్ గోడను తొలగించి, కొత్తూరు రోడ్డును జాతీయ రహదారితో అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. దెబ్బతిన్న రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలని కోరారు. కొత్తూరు రోడ్డును జాతీయ రహదారితో అనుసంధానం చేయడం వల్ల ప్రజలు అదనపు దూరం ప్రయాణించాల్సిన అవసరం ఉండదని, సమయం, ఇంధనం ఆదా కావడంతో పాటు పరిసర ప్రాంతాల అభివృద్ధికి కూడాదోహదపడుతుందని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్థల పరిశీలన నిర్వహించి, అవసరమైన చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ప్రజలను సమీకరించి సిపిఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సత్తుపల్లి పట్టణ రూరల్ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, జాజిరి జ్యోతి, రైతు సంఘం డివిజన్ కార్యదర్శి రావుల రాజబాబు, చావ రమేష్, బండి వేలాద్రి, దాట్ల రాంబాబు, వెంకటేశ్వర రెడ్డి మరియు స్థానిక రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# కల్లూరులో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



సత్తుపల్లి ఆర్సి/ కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల సెక్టార్ నందు ఓబుల్ రావు బంజారా, పాయపూర్ గ్రామ పంచాయతీలలోని ముచ్చవర రెండు, బాలాజీనగర్, పాయపూర్ అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను, ఓబుల్ రావు బంజారా సర్పంచ్ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత, పరిశుభ్రత గురించి వివరించారు. బిడ్డకు తల్లిపాలు చాలా ముఖ్యమని, వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సూచించారు. తల్లిపాల వల్ల బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని, తల్లి బిడ్డల మధ్య అనుబంధం బలపడుతుందని తెలిపారు. పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, బిడ్డ ఎదుగుదలకు అవి అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు కోలేటి శ్రీను, మలోతు అనురాధ, నరసింహ రావు, సూపర్ వైసర్ సుజాత, సెక్రటరీ అనూష, శ్రావణి, టీచర్లు వరలక్ష్మి, వెంకటలక్ష్మి, స్వరాజ్య లక్ష్మి, ఆశా కార్యకర్తలు, తల్లులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బ్లాక్ మనీ పేరుతో 13 లక్షల మోసం - నిందితుడు అరెస్ట్







అశ్వరావుపేట ఆర్సి/ బ్లాక్ మనీ పేరుతో 13 లక్షల రూపాయలు మోసం చేసిన వ్యక్తిని అశ్వారావుపేట పోలీసులు అరెస్ట్ చేశారు. బ్లాక్ పేపర్లను రసాయన ద్రావణంలో ముంచితే 500 రూపాయల నోట్లుగా మారుతాయని చెప్పి పత్తిపాటి ప్రేమ్ చంద్ అనే వ్యక్తి మోసానికి పాల్పడ్డాడు. పదిహేను లక్షల ఒరిజినల్ నగదు ఇస్తే కోటి రూపాయల డబ్బులు తయారు చేసి ఇస్తానని డెమో చేసి చూపించి మధుబాబు అనే వ్యక్తితో డీల్ కుదుర్చుకుని 13 లక్షలు తీసుకున్నాడు. రోజులు గడుస్తున్నా కోటి రూపాయలు ఇవ్వకపోవడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని అతడి వద్ద నుంచి 20 వేల బ్లాక్ పేపర్లు, రెండు రసాయన ద్రావణాల సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రేమ్ చంద్ గతంలో కూడా నకిలీ కరెన్సీ, వాహన చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇలాంటి బ్లాక్ మనీ, నకిలీ నోట్ల మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించాలని డిఎస్పి సతీష్ కుమార్ సూచించారు.



# అబ్దుల్ మజీద్ 63వ జయంతి. - విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్ల పంపిణీ.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి :-సామాజిక సేవకుడు అబ్దుల్ మజీద్ 63వ జయంతిని పురస్కరించుకుని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. కాంగ్రెస్ మైనార్టీ టౌన్ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ లాడెన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 35 మంది విద్యార్థులకు వాటర్ బాటిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ అఫ్జల్ లాడెన్ మాట్లాడుతూ అబ్దుల్ మజీద్ విద్యా, సామాజిక రంగాల్లో అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తవక్కల్ స్కూల్ వ్యవస్థాపకుడిగా పేద విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తుచేసుకున్నారు. విద్యతో పాటు నైతిక విలువలను బోధిస్తూ ఎంతోమంది భవిష్యత్తుకు ఆయన బలమైన పునాది వేశారని తెలిపారు. సమాజంలోని నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన అబ్దుల్ మజీద్ సేవా స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనలో భాగంగానే విద్యార్థులకు ఉపయోగపడేలా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ సంధ్యారాణి, రాజా రమేష్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1 ధర్నాను విజయవంతం చేయాలి: పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్



పెద్దపల్లి, ఆగస్టు 04 ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ధర్నా కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ టీఎస్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పాలకుర్తి మండలంలోని పలు పాఠశాలల్లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆయన పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రధానంగా సహకార పింఛన్ విధానం (సీపీఎస్) రద్దు, వేతన సవరణ సంఘం (పీఆర్‌సీ) సిఫార్సుల అమలు వంటి కీలక డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో జరిగే ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలియజేయాలని కోరారు. అలాగే జిల్లాలో ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర శాఖ, శాసన మండలి సభ్యుల సహకారంతో పెద్దపల్లి జిల్లా శాఖ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు దొమ్మటి రాజేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీరాముల రాజయ్య, రాష్ట్ర సహాయ అధ్యక్షుడు ముదుతనపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను పరిశీలించిన కోరుట్ల శాసన సభ్యులు






ఇబ్రహీంపట్నం ఆగస్టు 04జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో వివరాలు ఇలా ఉన్నాయి మండలం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో గౌరవ కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్కూల్ ఇన్స్పెక్షన్ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది విద్యార్థుల హాజరు బోధన విధానం భోజనములో నాణ్యత పరిణామాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే నాదృష్టికి తీసుకురావాలని చెప్పి అధ్యాపకులకు సూచించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో ఎంపీడీవో సిహెచ్ గణేష్ తహసిల్దార్ వరప్రసాద్ సర్పంచి బద్దం గోపి తదితరులు పాల్గొన్నారు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## మోత్కూలగూడలో వైభవంగా మైసమ్మ--పోచమ్మ తల్లి బోనాల వేడుకలు

గ్రామంలో ఆధ్యాత్మిక శోభ.. బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు జెట్ట రాజు



( లోకల్ గైడ్ షాద్నగర్ )షాద్‌నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలం మోత్కూలగూడ గ్రామంలో మైసమ్మ, పోచమ్మ తల్లి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్ట రాజు అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు చప్పుళ్ళ, సంప్రదాయ బోనాల ఊరేగింపులతో గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గ్రామానికి సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్ట మహేందర్, సీనియర్ నాయకులు కుమార్,గ్రామ 04 కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు జెట్ట నరేష్,మండలం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ హరీష్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామస్వామి, కోశాధికారి మహేష్ , రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కావడిగుండ్ల గ్రామపంచాయతీ ఆదర్శ ప్రస్థానం అభివృద్ధియే లక్ష్యంగా సర్పంచ్ బాడిశ లక్ష్మణ్ రావు ముందడుగు




లోకల్ గైడ్ : అశ్వారావుపేట గ్రామీణ ప్రాంతాల స్వరూపాన్ని మారుస్తూ, మౌలిక వసతుల కల్పనలో కావడిగుండ్ల గ్రామపంచాయతీ ఆదర్శంగా నిలుస్తోంది. సర్పంచ్ బాడిశ లక్ష్మణ్ రావు నాయకత్వంలో పాలకవర్గం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి.?సోమవారం రోజున సర్పంచ్ బాడిశ లక్ష్మణ్ రావు అధ్యక్షతన కావడిగుండ్ల గ్రామపంచాయతీలో గ్రామసభను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సుదీర్ఘ చర్చలు సాగాయి. ప్రతి నివాసానికి మౌలిక వసతులు కల్పించి, గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచడమే తమ ప్రాధాన్యత అని సర్పంచ్ స్పష్టం చేశారు.కార్యాచరణకు శ్రీకారం చుట్టిన ప్రధాన అంశాలు?నీటి సంరక్షణకు భూగర్భ జలాల పెంపునకు ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతల ఏర్పాటును ప్రోత్సహించడం, రాత్రి వేళల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నూతన వీధిలైట్ల ఏర్పాటు, అన్ని కాలాల్లోనూ మంచినీటి కొరత తలెత్తకుండా శాశ్వత పరిష్కార మార్గాలు. గ్రామ రోడ్లను మెరుగుపరుస్తూ శాశ్వత ప్రాతిపదికన సీసీ రోడ్ల నిర్మాణం చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని తీర్మానించారు. ఈ గ్రామసభలో పాలకవర్గ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆలోచనలను, సమస్యలను పంచుకున్నారు. గ్రామాన్ని సమగ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం, సహకారం నిరంతరం ఉండాలని సర్పంచ్ బాడిశ లక్ష్మణరావు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## జిల్లా అథ్లెటిక్స్‌లో షాద్ నగర్ ఇండో స్కూల్ విద్యార్థుల ప్రతిభ.. రాష్ట్రస్థాయికి ఇద్దరి ఎంపిక

అథ్లెటిక్స్ పోటీల్లో ఇండో స్కూల్ విద్యార్థుల సత్తా

పరుగుల పందెంలో మెరిసిన ఇండో స్కూల్ చిన్నారులు

షాద్ నగర్ ఇండో స్కూల్. చైర్మన్ సాగర్ అభినందన



( లోకల్ గైడ్ షాద్నగర్ )రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 1న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో షాద్ నగర్ ఇండో స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు.అండర్-6 బాలుర విభాగంలో అశ్విత్ చారి 150 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, 60 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించాడు. అండర్-6 బాలికల విభాగంలో అశికా రెడ్డి 150 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, 60 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం దక్కించుకుంది. అండర్-10 బాలికల విభాగంలో అలోఖ్య జట్టి 300 మీటర్ల పరుగు పందెంలో మూడో స్థానం సాధించగా, అండర్-8 బాలికల విభాగంలో అస్రా తభస్సుమ్ 200 మీటర్ల పరుగు పందెంలో మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది.ఈ నెల 7న వరంగల్--హనుమకొండలో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అండర్-6 విభాగంలో అశ్విత్ చారి, అశికా రెడ్డి ఎంపిక కావడం పాఠశాలకు మరో గౌరవంగా నిలిచింది.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను షాద్ నగర్ ఇండో స్కూల్. చైర్మన్ సాగర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బాంబినో రాజు మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర వికాసానికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయాలతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.

## తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను అద్దం పట్టేలా ఘటాల ఊరేగింపు.



రాజేంద్రనగర్ ఆగస్టు 4, (లోకల్ గైడ్ ):తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను అద్దం పట్టేలా ఆషాడ మాసం బోనాల పండుగ కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ల పరిధిలో ఎంతో ఘనంగా జరిగాయి. వివిధ కాలనీలలో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ, ఘటాల ఊరేగింపు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి వివిధ కాలనీల దేవాలయాలను సందర్శించి అమ్మవార్లను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం భక్తులతో కలిసి అమ్మవారి ఘటాల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ..."తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, భక్తిభావానికి బోనాల పండుగ నిదర్శనమన్నారు. అమ్మవారి కటాక్షాలతో రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. కాలనీల్లో ప్రజలు ఈ పండుగను శాంతియుత వాతావరణంలో సోదరభావంతో జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఊరు, ప్రతి కాలనీ అభివృద్ధి చెందడమే మన అందరి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్, కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ ముదిరాజ్ , రాము యాదవ్ , రాఘవేందర్ యాదవ్ , రాజేష్ యాదవ్ , కార్మిక శాఖ విభాగ్ అధ్యక్షులు ఉప్పల్ శ్రీను , ప్రవీణ్ , మైసి రెడ్డి , వెంకటరమణ , సునీల్ , మహేష్ , సమ్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ,అఖిల్ , నిఖిల్ , నితిన్ , చిరు , పవన్ , అనిల్ , చిన్న , కొన్ని , సోను , దీపు , గాంధీ , పవన్ , చింటూ తదితరులు పాల్గొన్నారు..

# వైద్య ఆరోగ్య-శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని సెక్రటేరియట్ లోని ఆయన చాంబర్లో

కలిసి మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధిపై చర్చించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించి ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి హామీ ఇచ్చిన మంత్రి దామోదర రాజనర్సింహ . వారం రోజుల్లో మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి సంబంధించి న నివేదిక ఇవ్వాలి.

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఉన్నత అధికారులను ఆదేశించిన మంత్రి దామోదర రాజనర్సింహ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా సబ్ సెంటర్లు పీహెచ్సీలు సిహెచ్సిలు ఏరియా ఆసుపత్రులను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి అవసరమయ్యే మౌలిక సదుపాయాలు, సిబ్బంది, సాంకేతిక పరికరాలు, కావలసిన నిధులకు సంబంధించిన వివరాలతో పాటు చేయాల్సిన అభివృద్ధి పై మంగళవారం హైదరాబాదులోని సెక్రటేరియట్లో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో మునుగోడు శాసనసభ్యులు శ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సమావేశమయ్యారు.ఈ సమావేశంలో మునుగోడు, నాంపల్లి, పిహెచ్సిల ఆధునీకరణతోపాటు 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడం, మర్రిగూడ సిహెచ్సి ని 30 పడకల నుండి 50 పడకలకు పెంచడం సిబ్బంది నియామకం సాంకేతిక పరికరాల కల్పన పోస్టుమార్టం ఎగ్జామిన్ రూమ్,, చండూరు రెవిన్యూ కేంద్రంలో వంద పడకలతో ఏరియా ఆసుపత్రి మంజూరు నిర్మాణం, గట్టుపల్ పిహెచ్సికి సిబ్బంది నియామకం సాంకేతిక పరికరాల కల్పన,,జాతీయ రహదారి 65 పై ప్రమాదాలు జరిగినప్పుడు గోల్డెన్ హవర్లో హైదరాబాదు తీసుకెళ్లలేకపోతున్నారని ఈలోపే చాలామంది మరణిస్తున్నారని.. చౌటుప్పల్ ప్రాంతంలో అత్యవసర చికిత్స కోసం ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు,, ట్రామా కేర్ సెంటర్ తో పాటు చౌటుప్పల్లో వంద పడకల ఏరియా ఆసుపత్రి



ఆధునీకరణ సాంకేతిక పరికరాల కల్పన తో అభివృద్ధి చేయాలని కోరారు.ప్రస్తుతం గ్రామాలలో నిర్మించే ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాల బడ్జెట్ మారుతున్న పరిస్థితులు, పెరుగుతున్న ధరలు, అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సరిపోవడం లేదని సబ్ సెంటర్లతో పాటు పిహెచ్సిలు సిహెచ్సీ లు, ఏరియా ఆసుపత్రుల బడ్జెట్ పెంపు విషయం పై కూడా చర్చించారు.ఎమ్మెల్యే ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి చేయాలనీ చెప్పిన విషయాలన్నింటిని మంత్రి దామోదర రాజనర్సింహ గారు నోట్ చేసుకొని మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధికి హామీ ఇచ్చారు.వెంటనే వారం రోజుల్లో మునుగోడు నియోజకవర్గ ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి సంబంధించిన నివేదిక తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.చౌటుప్పల్ ఏరియా హాస్పిటల్ నిర్మాణ పనులను ఈ నెల చివరికల్లా పూర్తి చేయాలని, సెప్టెంబర్లో హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు...మునుగోడు నియోజకవర్గంలోని ప్రభుత్వ హాస్పిటళ్ల అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్షించారు.చౌటుప్పల్‌లో మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్,,ట్రామా కేర్ సెంటర్లను అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. నియోజకవర్గంలోని హాస్పిటళ్లు అన్నింటినీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తో పాటు ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డాక్టర్ క్రిస్టినా, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ వాణి, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ రవిందర్ నాయక్, నల్గొండ జిల్లా డీఎంహెచ్, డాక్టర్ రాహుల్,డి సి హెచ్ మాత్రు నాయక్, యాదాద్రి భువనగిరి జిల్లా డి ఎం హెచ్ ఓ మనోహర్, డి సి హెచ్ సూర్య శ్రీ లు పాల్గొన్నారు....

## విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి: సీఐ సీతయ్య.




రాజేంద్రనగర్ ఆగస్టు 4 (లోకల్ గైడ్ ):విద్యార్థి దశ నుంచే ప్రతి విద్యార్థి సైబర్ నేరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అత్తాపూర్ సీఐ ఏ.సీతయ్య అన్నారు. మంగళవారం చింతల్ మెట్ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న గౌతమ్ మోడల్ స్కూల్లో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ




కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఇన్స్పెక్టర్ సీతయ్య మాట్లాడుతూ విద్యార్థులకు సైబర్ నేరాలపై పలు సూచనలు చేస్తూ... మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు అవగాహన కలిగి ఉండడం ద్వారా కుటుంబ సభ్యులను కూడా సైబర్ మోసాలకు గురి కాకుండా అప్రమత్తం చేయొచ్చునన్నారు. ఓటిపి, ఉద్యోగాలు, లోన్ యాప్ లు, ఏపీకె ఫైల్స్, పెట్టుబడి, క్రెడిట్ కార్డ్, డిజిటల్ అరెస్ట్, ఆధార్, పాన్ కార్డ్ లాంటి అంశాలపై సాంకేతికతను ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అప్రమత్తతతో మనం తీసుకునే జాగ్రత్తలే మనకుశ్రీరామ రక్ష అని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ అధికారులు, సిబ్బంది ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బాసర సీటు సాధించిన విద్యార్థి ఆదిత్యకు 25 వేలు ఆర్థిక సాయం అందజేత..



తల్లాడ, ఆగస్టు 4 , లోకల్ గైడ్: వైరా మండలం సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి ట్రిపుల్ ఐటీ బాసరలో సీటు సంపాదించిన కంభంపాటి ఆదిత్య నిరుపేద కుటుంబం కావడంతో తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990-1991 బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్పందించి ఆదిత్యకు 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ నగదును మంగళవారం సదరు విద్యార్థికి పూర్వ విద్యార్థులు అప్పలరాజు సరికొండ అప్పలరాజు, పఠాన్ రహీం, చింతల క్రిషయ్య చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి చదువులో రాణించిన ఆదిత్య కు ఆర్థికంగా ఆదుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆ విద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి పలువురికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు,మద్యం సేవించి వాహనం నడిపితే జైలు తప్పదు: ట్రాఫిక్ సీఐ ముత్యం రాజు

ఇద్దరు లారీ డ్రైవర్లకు 5 రోజుల జైలు, రూ.10 వేల జరిమానా




సిద్ధిపేట, ఆగస్టు 4(లోకల్ గైడ్): సిద్ధిపేటలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. ట్రాఫిక్ సీఐ చెట్టుక్రింది ముత్యం రాజు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి లారీలు నడుపుతున్న ఇద్దరు డ్రైవర్లు పట్టుబడ్డారు.మంగళవారం వారిని సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు ఎదుట హాజరుపరచగా, విచారణ అనంతరం ఇద్దరికీ చెరో రూ.10,000 జరిమానాతో పాటు ఐదు రోజుల జైలు శిక్ష విధించారు.శిక్షపడిన వారిలో కాసార్ల మల్లేశం (తోగుట గ్రామం, సిద్ధిపేట జిల్లా), చుక్కల రవి (పశ్చిమ గోదావరి జిల్లా) ఉన్నారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ చెట్టుక్రింది ముత్యం రాజు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల డ్రైవర్ ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా తీవ్ర ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే రూ.10,000 జరిమానా, జైలు శిక్ష, అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ.5,000 జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం. ప్రతి తల్లి తప్పకుండా మన బిడ్డకు తన పాలనే పట్టించాలి.

గర్భిణీ స్త్రీలు బాలింతలు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పరిస్థితికారాన్ని తప్పకుండా తీసుకోవాలి.

కట్టంగూర్ గ్రామ సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని కట్టంగూర్ మండలం కేంద్ర పరిధిలో ని అంబేద్కర్ నగర్ కాలనీ లో గల అంగన్వాడీ కేంద్రం లో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల ర్యాలీ, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమం లో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్. ముక్కముల శ్యామల శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేష్టకరం తప్పకుండా ప్రతి తల్లి తన బిడ్డకు తన పాలనే పట్టించాలని గర్భిణీ స్త్రీలు , బాలింతలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని తప్పకుండా తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ శారదా వార్డు సభ్యులు మైనం ఉమా, ఏనుగు సైదులు శ్రీరామ్ సంధ్య వీరేష్ ,కళ్లెం నాగేశ్వరావు, అంగన్వాడీ టీచర్స్ , ఆయా లు, గ్రామ పంచాయతీ సిబ్బంది బాలింతలు గర్భిణీ స్త్రీలు చిన్నారులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకమల్ల రాంరెడ్డి



## నల్లగొండ కార్పొరేషన్ 6 7 డివిజన్లలో 10 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన వీధిలైట్లు ప్రారంభం

నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 6 & 7 డివిజన్ పరిధిలోని ముషంపల్లి రోడ్ లో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన వీధి లైట్ లను నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మంగళవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ వంశీకృష్ణ , డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్ , మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి , 6 &7 డివిజన్ కార్పొరేటర్ లు మారగొని భవాని గణేష్ , దీపిక ,మాజీ కౌన్సిలర్ కర్నాటి కరుణాకర్ రెడ్డి , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ , వజ్జ రమేష్ యాదవ్ గారు, పిల్లి రమేష్ యాదవ్ ,ఖలీల్ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం పెంచాలి...

రాష్ట్ర కార్మిక మంత్రి గడ్డం వివేకానంద.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలలో వేగం పెంచి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందేలా సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.మంగళవారం మందమర్రి మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,మండల తహసిల్దార్ సతీష్ కుమార్,మందమర్రి,క్యాతనపల్లి మున్సిపాలిటీల కమిషనర్లు రాజలింగు,మురళీకృష్ణ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు జిల్లాలో సిఎస్ఆర్,డి ఎం ఎఫ్ టి నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.అమృత్ 2.0పథకంలో భాగంగా చెన్నూరు నియోజకవర్గ పరిధిలో సుమారు100 కోట్ల రూపాయల వ్యయంతో నీటి ట్యాంకులు,పైప్‌లైన్‌ల నిర్మాణ పనులు చేపడుతున్నామని,ప్రతి ఇంటికీ సురక్షితమైన త్రాగునీటిని అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మందమర్రి ప్రాంతంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి దాదాపు 95శాతం చెల్లింపులు చేసామని,మిగిలిన పనులను కూడా వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ప్రజల సౌకర్యార్థం సెంట్రల్ లైటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామని,ఇందులో భాగంగా సోలార్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రజలకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.అర్హులైన లబ్ధిదారులకు 2పడక గదుల ఇళ్లను కేటాయించనున్నట్లు తెలిపారు.ప్రతి నియోజకవర్గానికి 3వేల 500ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసామని,అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజల సౌకర్యార్థం చేపట్టిన వైకుంఠధామాల నిర్మాణ పనులు సుమారు 50శాతం పూర్తయ్యాయని,మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,కబరస్థాన్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని ఎంఎన్ఆర్ గార్డెన్ నుండి శ్రీనివాస గార్డెన్ వరకు సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టినట్లు తెలిపారు.ప్రజలకు రాత్రి వేళలలో మెరుగైన రవాణా,భద్రతా సౌకర్యాలు కల్పించే విధంగా లైటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.నగర అభివృద్ధి నిధులతో మున్సిపల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామని,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిసి రోడ్లు,మురుగు కాలువల వ్యవస్థ,నీటి ట్యాంకులు,విద్యుత్ స్తంభాలు తదితర మౌలిక వసతుల పనులను చేపడుతున్నామని తెలిపారు.మున్సిపల్,రెవెన్యూ,నీటిపారుదల,పంచాయతీరాజ్,విద్యుత్,మిషన్ భగీరథ,గ్రామీణ నీటి సరఫరా,గృహ నిర్మాణ శాఖల అధికారులతో ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని,అభివృద్ధి పనులలో జాప్యం లేకుండా నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గుత్తేదారులకు కేటాయించిన పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని,పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం వివిధ సమస్యల పరిష్కారం కోరుతు అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను స్వీకరించి,ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు సిఫారసు చేస్తు,సమస్యలను నిబంధనల మేరకు పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అందుబాటులో ఉండాలని,ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి సకాలంలో పరిష్కారం చూపేలా కృషి చేయాలని తెలిపారు.

## ప్రజల్లో రెవెన్యూ శాఖపై నమ్మకం పెరిగేలా సేవలందించాలి: జిల్లా కలెక్టర్ కె. హైమావతి

పెండింగ్ రెవెన్యూ సమస్యల భూ సేకరణ, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి



సిద్దిపేట, ఆగస్టు 4(లోకల్ గైడ్): ప్రజల్లో రెవెన్యూ శాఖపై గౌరవం, నమ్మకం మరింత పెరిగేలా అధికారులు పారదర్శకంగా సేవలందించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ తో కలిసి ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుగా రెవెన్యూ శాఖనే ఆశ్రయిస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టేలా సేవలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో రెవెన్యూ అధికారుల కీలక పాత్ర పోషించాలని సూచించారు.జిల్లాలో టీజీఐఐసీ, దేవాదుల ప్రాజెక్టు, గౌరవెల్లి ప్రాజెక్టు, నేషనల్ హైవే, రీజనల్ రింగ్ రోడ్‌కు సంబంధించిన భూ సేకరణ పనులను అత్యంత ప్రాధాన్యంతో పూర్తి చేయాలని సంబంధిత ఆర్డీవోలను ఆదేశించారు. సర్వేలు నిర్వహించి అవార్డులు జారీ చేసి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్న కలెక్టర్, రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను, సాదా బైనామా పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే సీఎం ప్రజావాణి, జిల్లా ప్రజావాణిలో వచ్చే రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని సూచించారు.ప్రభుత్వ భూముల రక్షణకు మండలాల వారీగా సర్వేలు నిర్వహించి ఆక్రమణలను నివారించాలని, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించి పూర్తయిన ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు అందించాలని ఆదేశించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న తహసీల్దార్ కార్యాలయాలకు ప్రభుత్వ భూములు గుర్తించి శాశ్వత భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సూచించారు.మీ సేవ, తహసీల్దార్ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఆదాయ, కుల, నివాస, మరణ ధ్రువపత్రాల దరఖాస్తులను సకాలంలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డీఆర్వో నాగరాజమ్మ, ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, రామ్మూర్తి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, ఎస్‌డీసీ వరలక్ష్మి తదితర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## నూతన సదరం శిబిరం

## డి ఐ డి భవనాన్ని ప్రారంభించిన మంత్రి ధనసరి అనసూయ



ములుగు జిల్లా లోకల్ గైడ్:ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన సదరం శిబిరం,యు డి ఐ డి భవనాన్ని, ఆర్థో, గైనిక్, జనరల్ సర్జరీ, ఈ ఎన్ టి విభాగాలకు సంబంధించిన నాలుగు ఆపరేషన్ థియేటర్లను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, [illegible] తో కలిసి ప్రారంభించారు.అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్మన్ [illegible], జిల్లా ఆస్పత్రి వైద్యాధికారి చంద్ర శేఖర్, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య బృందం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కనుచూపు మేర కనిపించని కాంగ్రెస్ పార్టీ.

## - తాండూర్‌లో సర్ ప్రక్రియలో ఇప్పటికే 71 శాతం డిజిటలైజేషన్ పూర్తి.

- బీఆర్ఎస్ తాండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పంజుగుల శ్రీశైల్ రెడ్డి



లోకల్ గైడ్/తాండూర్: దేశవ్యాప్తంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతున్నప్పటికీ, తాండూర్ నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కడా కనిపించడం లేదని బీఆర్ఎస్ తాండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పంజుగుల శ్రీశైల్ రెడ్డి విమర్శించారు.మంగళవారం తాండూర్‌లోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో నరుకుల నరేందర్ గౌడ్ అధ్యక్షతన సర్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీశైల్ రెడ్డి మాట్లాడుతూ...తాండూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఏలు, నాయకులు, కార్యకర్తలు సర్ ప్రక్రియలో చురుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు.ఆర్డీఓ కార్యాలయం గణాంకాల ప్రకారం నియోజకవర్గంలో ఇప్పటికే సుమారు 71 శాతం డిజిటలైజేషన్ పూర్తి అయిందని, మిగిలిన ప్రక్రియను కూడా నిర్ణీత గడువులో పూర్తి చేయడానికి పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాయని చెప్పారు.తాండూర్ పట్టణంలో బోగస్ ఓట్లు, డబుల్ ఓట్లు, మృతుల పేర్లపై ఉన్న ఓట్లు, ఇతర ప్రాంతాలకు మారిన వారి ఓట్ల పరిశీలన ఎక్కువగా ఉండటంతో ప్రక్రియ కొంత ఆలస్యమవుతోందని పేర్కొన్నారు.సీఎం స్వయంగా తాండూర్ ఎమ్మెల్యేకు భూముల వ్యవహారాల కంటే సర్ ప్రక్రియపై దృష్టి పెట్టాలని సూచించాల్సిన పరిస్థితి రావడం కాంగ్రెస్ పార్టీ పనితీరుకు నిదర్శనమని ఆయన విమర్శించారు. ప్రజలు దీనిని గమనించాలని కోరారు.మిగిలిన ఆరు రోజుల గడువును సద్వినియోగం చేసుకుని ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి ఇవ్వని వారు వెంటనే అందజేయాలని ప్రజలను కోరారు. ఇతర ప్రాంతాల్లో ఓటు ఉన్న వారు అక్కడి ఓటును తొలగించుకుని తాండూర్‌లోనే ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కాటేదాన్ పరిధిలో హెచ్-ఫాస్ట్ అధికారులు అత్యంత ప్రమాదకరమైన రీతిలో నకిలీ, కల్తీ మసాలా దినుసులను తయారు చేస్తున్న కంపెనీలపై దాడులు చేశారు.

రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): కల్తీ పదార్థాలను తయారుచేసి వివిధ ప్రాంతాలకు విక్రయిస్తున్న ముఠా గుట్టును రట్టు చేసి పట్టుకున్నారు. హెచ్ ఫాస్ట్ అధికారులు భారీ ఆపరేషన్ నిర్వహించారు. ఈ దాడుల్లో అధికారులు 25 టన్నుల నకిలీ మసాలా దినుసులతో పాటు తయారీకి సిద్ధంగా ఉంచిన మరో 89 టన్నుల కల్తీ నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిత్యం మనం వాడే జీలకర్ర, లవంగాలు, షాజీరా, ఆవాలు, మెంతులు, సోంపు, ధనియాలు ఈ ముఠా రసాయనాలతో కల్తీ చేస్తోంది. ముఖ్యంగా బట్టలకు రంగులు అద్దేందుకు వాడే అత్యంత ప్రమాదకరమైన ఫ్యాబ్రిక్ డై లను ఈ మసాలాల తయారీకి ఉపయోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. లవంగాల నుంచి నూనె తీసేసిన తర్వాత మిగిలే నాసిరకం చెత్తను సేకరించి దానికి హానికర కెమికల్స్ కలిపి ప్రాసెస్ చేస్తున్నారు. అనంతరం వాటిపై ప్రముఖ బ్రాండెడ్ ముద్రలు వేసి మార్కెట్లో విక్రయిస్తున్నారు. ఈ కల్తీ ప్రాసెసింగ్ కోసం ఇండోర్ నుంచి ప్రత్యేకమైన యంత్రాలు, పరికరాలను తెప్పించి మరీ వ్యాపారం సాగిస్తున్నట్లు తేలింది. తక్కువ ధరలకే లభిస్తున్నాయనే ఆశతో స్థానిక మార్కెట్ల ద్వారా వీటిని విక్రయిస్తూ ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న ఈ ముఠాపై అధికారులు తీవ్ర స్థాయిలో చర్యలకు ఉపక్రమించారు. ఈ దాడుల వివరాలను హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడిస్తూ ప్రజలు నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు వంటి నిత్యం వాడే మసాలాలకు రంగు మెరుపు తీసుకురావడానికి ఇండస్ట్రియల్ ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ కలర్స్, టాల్కమ్ పౌడర్, బ్రౌన్ ఆయిల్, కొన్ని చోట్ల ఏకంగా హెయిర్ కలర్ కూడా ఉపయోగిస్తున్నారని సీపీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇటువంటి కెమికల్ కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల ప్రజలకు కలేయం, మూత్రపిండాల సమస్యలతో పాటు క్యాన్సర్, జీర్ణకోశ వ్యాధులు, తీవ్రమైన అలర్జీలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. స్వాధీనం చేసుకున్న నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపామని, ఆహార భద్రతా చట్టం కింద కల్తీదారులపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ స్పష్టం చేశారు. హెచ్-ఫాస్ట్ రూపుదిద్దుకున్న 140 రోజుల్లోనే ఇప్పటివరకు 659 ప్రాంతాల్లో దాడులు జరిపి, 202 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని, మొత్తం 246 టన్నుల కల్తీ ఆహారాన్ని స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ప్రజలు ఎక్కడైనా అనుమానాస్పద ఆహార పదార్థాలు లేదా కల్తీ తయారీ కేంద్రాలను గమనిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా సీపీ కోరారు.




### పెండింగ్ రెవెన్యూ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 4జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ (ఎఫ్-ఆర్) సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు రెవెన్యూ సేవలను పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజల దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని ఆదేశించారు.సమావేశంలో భూ భారతి, రెవెన్యూ సదస్సులు, సదా బైనామా దరఖాస్తులు, ఆర్ఓ.ఎఫ్.ఆర్, వారసత్వ కేసుల పరిష్కారం, రీ-సర్వే పనుల పురోగతి, భూసేకరణ ప్రక్రియ, రుణ అర్హత ధ్రువీకరణ పత్రాలు, పంట సాగు ధ్రువీకరణ పత్రాల జారీ, చనాకా-కొరాటా ప్రాజెక్టు, అమృత్ పథకం, బైపాస్ కేసుల స్థితిగతులు తదితర అంశాలపై కలెక్టర్ శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి అంశాన్ని వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ (ఎఫ్-ఆర్) ద్వారా ఒకే కుటుంబానికి చెందిన సభ్యుల వివరాలను అధికారికంగా ధ్రువీకరించుకునే అవకాశం కల్పించబడిందని కలెక్టర్ తెలిపారు. ఈ సేవ ద్వారా వివిధ ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల అమలులో ప్రజలకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు.ప్రజలు తమ సమీప మీసేవ కేంద్రాల ద్వారా సులభంగా ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సేవను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు.ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ దరఖాస్తుకు ప్రభుత్వం రూ.40 మాత్రమే రుసుము నిర్ణయించిందని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనికంటే ఎక్కువ మొత్తాన్ని వసూలు చేసే మీసేవ కేంద్రాల నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, వారి సెంటర్ ఐడీని తక్షణమే రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు నిర్ణీత రుసుము కంటే అధికంగా చెల్లించవద్దని, అలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరంద్, డిప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ, ఆర్డీవో జగదీశ్వర్ రావు, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి.

## - గ్రామ సర్పంచ్ డివై చిన్న నరసింహులు.

## - పెద్దేముల్ ప్రాథమిక పాఠశాల సందర్శన.



లోకల్ గైడ్/తాండూర్: విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై చిన్న నరసింహులు ఉపాధ్యాయులను కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ క్రమంలో పాఠశాల పరిసరాలను పరిశీలించి, మధ్యాహ్న భోజనానికి సంబంధించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వాయించొద్దని సూచించారు. విద్యార్థులకు కావలసిన అన్ని వసతులు కల్పించాలని కోరారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి.

## - బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఇర్షాద్, నవీన్...

## - మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేత.



లోకల్ గైడ్/ తాండూర్: తాండూర్ పట్టణం సర్వేనం 135లోని ప్రభుత్వ భూమిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారులు తక్షణమే రక్షణ చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తాండూర్ పట్టణం సర్వేనం 135 ప్రభుత్వ భూమి ఉన్న విషయం విదితమే. ఆ సర్వేనం నంబర్ లో చట్ట బద్దమైన లీజు దారులు,ఇతర హక్కుదారులు కూడా ఉన్నారు. అయితే ఆ సర్వేనం నంబర్ లో ప్రభుత్వ భూమిలో కొంత భాగంలో ఎలాంటి చట్ట బద్ధమైన అను మతులు లేకుండా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆరోపణలు. ప్రజలు నుండి వస్తున్నాయి.ఫలితంగా గతంలో సర్వే నెం, 111 వివాదాస్పద నిర్మాణాలు అక్రమాలు లతో, సంబంధం ఉన్న వ్యక్తులే ఇప్పుడు సర్వే నెంబర్ 135లోని ప్రభుత్వ-భూమిలో కూడ నిర్మాణాలు చేపడుతున్నారు అనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. ఈ విషయం పై సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలు నిర్ధారించి ప్రభుత్వ భూమిలో విక్రమైన అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు తేలితే వాటిని వెంటనే నిలిపివేసి బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

### పెండింగ్ రెవెన్యూ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

అదనపు రుసుములు వసూలు చేస్తే

మీసేవ కేంద్రాలపై కఠిన చర్యలుజిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 4జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ (ఎఫ్-ఆర్) సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు రెవెన్యూ సేవలను పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజల దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని ఆదేశించారు.సమావేశంలో భూ భారతి, రెవెన్యూ సదస్సులు, సదా బైనామా దరఖాస్తులు, ఆర్ఓ.ఎఫ్.ఆర్, వారసత్వ కేసుల పరిష్కారం, రీ-సర్వే పనుల పురోగతి, భూసేకరణ ప్రక్రియ, రుణ అర్హత ధ్రువీకరణ పత్రాలు, పంట సాగు ధ్రువీకరణ పత్రాల జారీ, చనాకా-కొరాటా ప్రాజెక్టు, అమృత్ పథకం, బైపాస్ కేసుల స్థితిగతులు తదితర అంశాలపై కలెక్టర్ శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి అంశాన్ని వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ (ఎఫ్-ఆర్) ద్వారా ఒకే కుటుంబానికి చెందిన సభ్యుల వివరాలను అధికారికంగా ధ్రువీకరించుకునే అవకాశం కల్పించబడిందని కలెక్టర్ తెలిపారు. ఈ సేవ ద్వారా వివిధ ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల అమలులో ప్రజలకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు.ప్రజలు తమ సమీప మీసేవ కేంద్రాల ద్వారా సులభంగా ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సేవను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు.ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ దరఖాస్తుకు ప్రభుత్వం రూ.40 మాత్రమే రుసుము నిర్ణయించిందని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనికంటే ఎక్కువ మొత్తాన్ని వసూలు చేసే మీసేవ కేంద్రాల నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, వారి సెంటర్ ఐడీని తక్షణమే రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు నిర్ణీత రుసుము కంటే అధికంగా చెల్లించవద్దని, అలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరంద్, డిప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ, ఆర్డీవో జగదీశ్వర్ రావు, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\